అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 07-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 338 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



టియర్ గ్యాస్..రబ్బర్ బుల్లెట్లు
రైతులపై ఉక్కుపాదం

శంభు సరిహద్దులో ముండ్లకంచెలతో అడ్డగింత

అన్నదాతల్ని నియంత్రించటానికి హర్యానా ఖాకీల వీరంగం

యూపీలో మళ్లీ 200 మంది రైతుల అరెస్ట్

బీజేపీ పాలిత రాష్ట్రాల అణచివేతపై రైతు సంఘాల ఆగ్రహం

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుల్ని నోరు తెరవనివ్వకుండా ప్రభుత్వాలు ఖాకీలతో ఉక్కుపాదం మోపుతున్నాయి. కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)తో పాటు పలు సమస్యలపై రైతులు పోరాట బాట పడితే.. తమ గళాన్ని వినిపించటానికి ఢిల్లీ వస్తుంటే.. అడుగడుగునా ప్రతిబంధకాలతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. అటు యూపీలోని యోగి సర్కార్ అన్నదాతల్ని జైళ్లకు పంపుతుంటే.. హర్యానా సర్కార్ ఢిల్లీకి వెళ్లకుండా రైతులపై గన్నులు ఎక్కుపెట్టింది. ముళ్లకంచెలు, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించింది. అయినా వెన్నుచూపని రైతులు నేడు మరోసారి పోరుబాట పడుతామని స్పష్టం చేశారు.



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్ మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా రైతుల పోరాటం కొనసాగుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఆధ్వర్యంలో వరుసగా రెండో రోజు జరిగిన ఆందోళనలో రైతులను అరెస్టు చేశారు. శుక్రవారం మరోసారి దాదాపు 200 మంది రైతులను అరెస్టు చేశారు. ఈ ఆందోళనలో ప్రముఖంగా నిలిచిన మహిళల్ని జైలుకు తరలించారు. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద ...13లో



యువతరానికి సైబర్ క్రైమ్ గుర్తింపు, నియంత్రణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. మాదకద్రవ్యాల నియంత్రణ కోసం 'టీజీ న్యాబ్'కు డీజీపీ స్థాయి అధికారిని నియమించాం. తద్వారా రాష్ట్రంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి గంజాయి, డ్రగ్స్‌ను అరికడుతున్నాం. భవిష్యత్‌ను అంధకారం చేసే డ్రగ్స్ విష వలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిక్షణ పొందిన వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పించాలి. పిల్లల భవిష్యత్ బాధ్యతను పాఠశాలల యాజమాన్యాలు కూడా స్వీకరించాలి.ఆ మేరకు విద్యా సంస్థల యాజమాన్యాలతో పోలీసు కమిషనర్లు సదస్సులు నిర్వహించాలి. -సీఎం రేవంత్‌రెడ్డి

ఆరు నెలల్లో శిక్షలు

డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు.. హోంగార్డుల వేతనాలు పెంపు

తీవ్రవాదుల దాడిలో ఐపీఎస్‌లు మరణిస్తే రూ.2 కోట్లు పరిహారం

ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం

వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయింపు :

హోంశాఖ ప్రజాపాలన విజయోత్సవాల్లో ముఖ్యమంత్రి

ఎస్‌డీఆర్ఎఫ్ నూతన లోగో ఆవిష్కరణ

ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డ్రగ్స్ కేసుల్ని వేగంగా విచారించి, నేరస్తులకు శిక్షలు పడేలా ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంవైపు మాదకద్రవ్యాల స్మగ్లర్లు తిరిగి చూడాలన్నా భయపడేలా, కేవలం ఆరు నెలల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయనీ, డ్రగ్స్ రూపంలో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడిక్కడి హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ (ఎస్‌డీఆర్ఎఫ్) నేతృత్వంలో అత్యవసర సమయంలో స్పందించేందుకు వీలైన నూతన వాహనాలు, విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను ఆయన ప్రారంభించారు. అదే సమయంలో ఎస్‌డీఆర్ఎఫ్ కొత్త లోగోను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో 14వేల మంది హోంగార్డులు ...5లో

రైతులకు రుణ పరిమితి పెంపు

- రుణ గ్రహీతలకు మళ్లీ నిరాశే
- తగ్గనున్న జీడీపీ
- పెరగనున్న ద్రవ్యోల్బణం
- మ్యూల్ అకౌంట్స్‌పై దృష్టి :

ఆర్బీఐ ఎంపీసీ నిర్ణయాలు వెల్లడి

వివరాలు 13లో



గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు

30 వేల మంది అభ్యర్థుల అంశం

పిటిషనర్లు ఎవరూ మెయిన్స్‌కు క్వాలిఫై కాలేదు

అందువల్ల ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం

సుప్రీంకోర్టు ధర్మాసనం 5లో..



ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

భారీ సంఖ్యలో ఓటర్ల తొలగింపుపై కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ ఓటర్ల జాబితా నుంచి భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల ఓట్లను తొలగించి, ఓటు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకునే వారి ప్రాథమిక హక్కుని ...13లో



విద్యతో అన్ని సమస్యలకూ పరిష్కారం

అంబేద్కర్ మార్గంలో నడుస్తున్న ప్రభుత్వం

జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్య ద్వారానే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జేఎన్టీయూహెచ్‌లో శుక్రవారం నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రేపటి భవిష్యత్‌కు మీరే పునాదులన్నారు. జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో చదవడం అదృష్టమని చెప్పారు. లక్ష్యాలను సాధించడానికి ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోకుండా ముందుకు సాగాలని సూచించారు. దేశానికి అత్యంత ప్రేరణనిచ్చిన మహానుభావుడు అంబేద్కర్‌ను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. అంబేద్కర్ జీవితం ఎప్పుడూ పాజిటివ్ దిశగా సాగిందనీ, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను అందించడంలో ఆయన కృషి స్ఫూర్తిదాయకమని చెప్పారు. అంబేద్కర్ కన్న కలలు సాకారం చేయాలన్నారు. మన రాజ్యాంగాన్ని ప్రతి నెలా ఒక్కసారి అయినా చదవాలని సూచించారు. అది మన హక్కులను, బాధ్యతలను గుర్తు చేస్తుందని తెలిపారు. దళితులకు మాత్రమే కాదు, సమస్త వర్గాల కోసం అంబేద్కర్ ఆలోచనలు అమోఘమనీ, కానీ కొంతమంది అంబేద్కర్ ఆలోచనలను అణగారిన వర్గాలకు మాత్రమే పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరి హక్కుల కోసం పోరాడారనీ, ప్రతి వర్గానికీ సమానమైన అవకాశాలను కల్పించారని గుర్తు చేశారు. అలాగే అన్ని వర్గాల మహిళల సంక్షేమం గురించి ఆలోచించారని చెప్పారు. మహిళల హక్కులు, లేబర్ లాస్ (8 గంటల పని సమయం) వంటి చట్టాల అమలుకు ఆయన నాంది పలికారన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక సూచనలు

"విద్య ద్వారానే వ్యక్తిత్వ పరిపూర్ణత ...13లో

ఎమ్మెల్యే హరీశ్‌రావు గృహనిర్బంధం

అరెస్టులపై ఖండన



నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్ నేతల అరెస్టును నిరసిస్తూ ట్యాంక్‌బండ్ పైనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలకు ఆ పార్టీ శుక్రవారం పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలోని హరీశ్‌రావు నివాసంలో ఉదయం ఆయన్ను పోలీసులు నిర్బంధించారు. ఆయన నివాసానికి ఎవరూ రాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లోకి వచ్చే ...13లో

మోడీ-అదానీ భాయ్ భాయ్

బ్లాక్ మాస్క్‌లతో ప్రతిపక్షాల మార్చ్

నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంట్

ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు

రాజ్యసభలో కరెన్సీ కట్టల కలకలం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'మోడీ-అదానీ భాయ్ బాయ్' అంటూ ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)తో విచారణ జరిపించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు మార్చ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఉభయ సభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు 'మోడీ-అదానీ భాయ్ భాయ్ ' అంటూ ఇంగ్లీష్‌లో రాసి ఉన్న బ్లాక్ మాస్క్‌లు ధరించి నిరసన తెలిపారు. చేతిలో ఎరుపు రంగులోని రాజ్యాంగ ప్రతిని పట్టుకొని పార్లమెంట్ పాత భవనం నుంచి పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐఎంఎల్, ఆర్జేడీ, జేఎంఎం, డీఎంకే, ఎన్సీపీ, ఆప్, ఐయూఎంఎల్, వీసీకే, కేరళ కాంగ్రెస్ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ, అదానీకి వ్యతిరేకంగా ఎంపీలు నినాదాలతో హోరెత్తించారు. 'మోడీ - అదానీ ఏక్ హై, మోడీ-అదానీ భాయ్ భాయ్' అంటూ నినదించారు. ఈ మార్చ్ ముగింపులో భాగంగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ అదానీ వ్యవహారంపై జేపీసీతో దర్యాప్తు చేయాలని డిమాండ్ ...13లో

మనుధర్మం మహిళా హక్కులకు వ్యతిరేకం

రోజురోజుకూ పెరుగుతున్న హింస

చట్టాలున్నా..అమలు కాని వైనం :

ఐద్వా జాతీయ నాయకురాలు సుధా సుందరరామన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఇంటికే పరిమితమై ఉండాల్సిన మహిళలు.. ఇంటికే పరిమితం కావాలి..వారికి హక్కులేంటని అడిగేదే మనుధర్మం' అని ఐద్వా జాతీయ నాయకురాలు సుధా సుందరరామన్ అన్నారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని వీరనారి ఐలమ్మ భవన్‌లో 'స్త్రీలపై హింస-సామాజిక రుగ్మతలు' అనే అంశంపై అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి అధ్యక్షతన శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా సుందరరామన్ మాట్లాడుతూ.. రోజురోజుకూ మహిళల, బాలికలపై హింస ...13లో

పేదల కన్నీళ్లు తుడవడమే లక్ష్యం

పోడు పట్టాల కోసం నిరంతరం పోరాటాలు

హామీల అమలుకు ఉద్యమించాలి

లగచర్ల ప్రజలకు అండగా నిలిచిన సీపీఐ(ఎం)

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఏటూరునాగారంలో ప్రారంభమైన సీపీఐ(ఎం) ములుగు జిల్లా మహాసభలు

భారీ ర్యాలీ, అలరించిన గిరిజన నృత్యాలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడి వారి కన్నీళ్లు తుడవడమే సీపీఐ(ఎం) లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పోడు చేస్తున్న గిరిజనులు, ఆదివాసీల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) ములుగు జిల్లా 2వ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి మహాసభ వేదిక వరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై.. తమ సంప్రదాయ నృత్యాలైన కొమ్ముతో పూసలతో తయారుచేసిన తల పాగాలను ధరించి పొడవైన బూరలను ఊదుతూ డప్పులు వాయిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడారు. బూర్జువా పార్టీల చేతకాని పాలన వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతోందని విమర్శించారు. ప్రపంచాన్ని గడగడలాడించే శక్తి కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందని, అందుకే ప్రస్తుతం ఎర్రజెండాలే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో.. మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ పథకమూ పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. రైతులకు పెట్టుబడి కింద రూ.15వేలు, మహిళలకు ఇంటి ఖర్చుల కింద రూ.2500 ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ అంటూ కొంతమందికే ఇచ్చి చేతులు దులుపుకుందని చెప్పారు. చరిత్రలో నిలిచిపోయే సంఘటన లగచర్ల గ్రామంలో జరిగిందని, ప్రభుత్వం ఆ గ్రామంలో 3000 ఎకరాల భూమిని కంపెనీ పేరుతో లాక్కునే ఆలోచన చేసిందని అన్నారు. రైతులను మభ్యపెట్టి వారికి ఎలాంటి పరిహారమూ ఇవ్వకుండానే భూముల్లోకి వెళ్లి సర్వే చేయడంతో ప్రజలు ఎదురు తిరిగారని, పోలీసుల లాఠీ దెబ్బలకు ఆ గ్రామ ప్రజలు, మహిళలు భయాందోళనలకు గురయ్యారని తెలిపారు. దీంతో వారికి పార్టీ అండగా నిలిచి ధైర్యం చెప్పి, సీఎంను కలిసి వారి సమస్యలను వివరించామని తెలిపారు. సీఎం అక్కడ ఫ్యాక్టరీని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారని, అది సీపీఐ(ఎం) విజయం అని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రభుత్వాలు సంవత్సరాలపాటు కాలయాపన చేస్తున్నాయన్నారు. అశ్వారావుపేట నుంచి భద్రాచలం వరకు ఉన్న గిరిజన ప్రాంతాల్లోని పోడు భూములకు పట్టాలివ్వాలని ఉద్యమాలు చేయగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం దిగివచ్చి పట్టాలు ఇచ్చిందన్నారు. ప్రజలు మేల్కొని రోడ్లపైకి వచ్చి హామీల అమలుపై నిలదీయాలని ...3లో



తెలంగాణ తల్లి ఇలా..

9న ఆవిష్కరించనున్న సీఎం రేవంత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించబోయే తెలంగాణ తల్లి విగ్రహ నమూనా బహిర్గతమైంది. సగటు తెలంగాణ మహిళను దృష్టిలో ఉంచుకుని ఆ విగ్రహాన్ని రూపొందించారు. బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపు రంగు జాకెట్, నుదుట తిలకంతో తెలంగాణ తల్లిని రూపొందించినట్టు అధికారులు తెలిపారు. విగ్రహం చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులున్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు. ఇప్పటికే సచివాలయ ప్రాంగణానికి తరలించిన ఈ విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు.

నో డేటా

రేషన్‌కార్డుల తొలగింపుపై సమాచారం లేదు

చేర్చటం, మినహాయించటం రాష్ట్రాల బాధ్యత

లోక్‌సభలో కేంద్రం వెల్లడి 3లో..

ఐదేండ్లలో రూ.12,632 కోట్లు

3లో..

31 రాష్ట్రాలు, యూటీలలో ట్రాఫిక్ ఫైన్లు వసూలు

రూ.2495 కోట్లతో యూపీ టాప్..లోక్‌సభలో కేంద్రం

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలి

లేకుంటే డిసెంబర్ 19 నుంచి నిరవధిక సమ్మె.

- అధికారులకు తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ సమ్మె నోటీసు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డీ ఏఎన్ఎంలు, ఆర్సిహెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. లేకుంటే ఈ నెల 19 నుంచి "నిరవధిక సమ్మె" చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు శుక్రవారం కమిటీ నాయకులు రాష్ట్రంలోని ఉన్నతాధికారులను కలిసి సమ్మె నోటీసులిచ్చారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రాష్ట్ర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖలో గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు జరిగాయని తెలిపారు. ఆ సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్ 2న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందనీ, ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఆ రిపోర్ట్ రాకుండానే డిసెంబర్ 29న పరీక్ష తేదీనీ ప్రకటించడం అన్యాయమన్నారు. దీంతో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారనీ, ప్రభుత్వం వెంటనే ఈ రాత పరీక్షను వాయిదా వేసి, త్రిసభ్య కమిటీ ఏఎన్ఎంలతో సమావేశమై న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న 6,000 మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెలో పాల్గొనాలని తీర్మానించినట్టు తెలిపారు. ఇదే విషయాన్ని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు, టిశాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌కు, ఇతర అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. 'కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి. కాంట్రాక్ట్ సర్వీస్ వెయిటేజీ 50 మార్కులు ఇవ్వాలి. వయోపరిమితిని ఎత్తివేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఎక్స్‌గ్రేషియా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్‌లను పెంచాలి' అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి పోరాట కమిటీతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు కె.యాద నాయక్, కె.సాయి రెడ్డి, జి రాజశేఖర్, ఈ.కిరణ్ రెడ్డి, మహేల, మధురిమ, మమత, ఏ.కవిత, కిరణ్మయి, ప్రియాంక, మంజుల, విజయ, సుగుణ, జ్యోతి, పద్మ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.




సమ సమాజ నిర్మాణ దార్శనికులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందనీ, అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఆయనకు నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా ఆయన దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. అంబేద్కర్ విశేష కృషిని, ఆయన అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి "డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్" అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేసిందన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ఆ పథకం సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

ట్రస్టులకు ఎల్ఐసీ ఫౌండేషన్ సాయం



నవ తెలంగాణ - హైదరాబాద్

మహవీర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన భగ్వాన్ మహవీర్ మెమోరియల్ ట్రస్ట్‌కు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పలు మెడికల్ పరికరాలను అందించింది. నగరంలోని ఆ హాస్పిటల్ పరిసరాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ హాజరై ఆ ట్రస్ట్ చైర్మెన్ మహేంద్ర కుమార్ రంకాకు అందజేశారు. అదే విధంగా బంజారాహిల్స్‌లో హరే క్రిష్ణా మూవ్‌మెంట్‌కు వంట పదార్థాలను రవాణ చేయడానికి వీలుగా ఆ సంస్థకు ఓ వాహనాన్ని పునీత్ కుమారు అందించారు. దీన్ని హెచ్‌కేఎం హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ మహావిష్ణు దాసకు స్వాధీనం చేశారు. 2009 నుంచి ఈ సంస్థ బలహీనవర్గాలకు భోజనం సమకూర్చుతోంది.

పేదల కన్నీళ్లు తుడవడమే లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు.

హైడ్రా పేరుతో సీఎం డ్రామా

ఎదురు తిరుగుతున్న ప్రజలను భయపెట్టాలన్న ఉద్దేశంతో కొత్తగా హైడ్రా చట్టాన్ని ప్రవేశపెట్టి ఉన్న ఇండ్లను కూల్చివేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉందని తమ్మినేని అన్నారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో సుమారు 15000 ఇండ్లను నేలమట్టం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను గత ప్రభుత్వం లాగేసుకుందని, తాను ఏడవ గ్యారంటీగా వాటిని చేర్చుతున్నట్టు ప్రకటించిన రేవంత్.. వాటిని మరిచి గత బీఆర్ఎస్ తప్పిదాలనే చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం, వేధించడం తప్ప వేరే ఏమీ కనిపించలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్యనేతలు.. ఒకరిపై ఒకరు ద్వేషించుకోవడం, దుర్భాషలాడటం తప్ప ప్రజల కోసం పాటుపడిందేమీ లేదని తెలిపారు. అదానీ, అంబానీలకు మోడీ ప్రభుత్వం కోట్ల రూపాయల విలువ చేసే కాంట్రాక్టులను కట్టబెట్టి వారిని కోటీశ్వరులను చేసిందని అన్నారు. ఈ సభలో మాజీ ఎంపీ మీడియం బాబురావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, జ్ఞానం వాసు, కొప్పుల రఘుపతి పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, మండల కార్యదర్శి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలాఖరులోగా నూతన టూరిజం పాలసీ

- సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదేండ్లుగా రాష్ట్రానికి ప్రత్యేక టూరిజం పాలసీ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ క్రమంలో ఈ నెలాఖరులోగా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాన్సెప్ట్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం పర్యాటక శాఖపై సీఎం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.. దుబాయ్, సింగపూర్, చైనా దేశాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దుబాయ్, సింగపూర్ తరహా షాపింగ్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుందనీ, దానికనుగుణంగా టూరిజాన్నీ అభివృద్ధి చేయాలని చెప్పారు. తమిళనాడు తరహా ఆటోమొబైల్ పరిశ్రమ హైదరాబాద్‌లో అభివృద్ధి అయ్యేలా చూడాలన్నారు. టైగర్ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులు పెరిగేలా చూడాలనీ, టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లను దేవాలయాలతో కనెక్ట్ చేయాలని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల టెంపుల్ టూరిజం పెరిగిందన్నారు. ఫ్యూచర్ సిటీలో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుపైన అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్థలాల లీజుల గురించి అధికారులను సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. లీజు ముగిసినా ఖాళీ చేయని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులను సీరియస్‌గా తీసుకుని స్టేలు ఎత్తివేసేలా చూడాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రిని ఖాళీ చేయించి మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అసెంబ్లీలో నూతన టూరిజం పాలసీని ప్రవేశ పెట్టి సమగ్రంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.. సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం శాఖ ఎండీ ప్రకాష్ రెడ్డి, సీఎంఓ ఓస్డీ వేముల శ్రీనివాసులు,సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి



అట్టడుగు వర్గాల ఐక్యతే
అంబేద్కర్‌కు నివాళి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నాయని విమర్శించారు. మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మాత్రం అందరు సమానులేనని పేర్కొన్నదని గుర్తు చేశారు. ఆయన్ను ప్రపంచమంతా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో మాత్రం ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయన్ను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమానత్వం, అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. బీజేపీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తోందనీ, రిజర్వేషన్లకు సమాధి కడుతోందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజుల్లో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్ అనగంటి వెంకటేష్,కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం దశరథ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర నాయకులు ఆర్ వెంకటేష్, కేవీపీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి జి కిరణ్, జీ రాములు, సీఐటీయూ నాయకులు తూటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్య క్రమానికి కేవీపీఎస్ నగర కార్యదర్శి బి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఆర్టీసీ పికప్ వ్యాన్‌లు షురూ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లో దూర ప్రాంత ప్రయాణీకుల కోసం ఆర్టీసీ పికప్ వ్యాన్‌ల సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. తొలి విడతలో శుక్రవారం నుంచి ఈసీఐఎల్-ఎల్బీనగర్ మధ్య ఉన్న ప్రాంతాల నుంచి ఈ పికప్ వ్యాన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఓ ప్రకటనలో తెలిపింది. విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, కందుకూరు వెళ్లేవారి కోసం ఈ పికప్ వ్యాన్‌లు ఏర్పాటు చేశారు. కాప్రా మున్సిపల్ కాంప్లెక్, మౌలాలీ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, హెచ్ఎంటీ నగర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ మెట్రోస్టేషన్, నాగోల్, సుప్రజ ఆస్పత్రి, ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ నుంచి పికప్ వ్యాన్‌లు అందు బాటులో ఉంటాయి. మరిన్ని వివరాలకు 040-69440000, 040-23450033 నంబర్లలో సంప్రదించాలని ఆర్టీసీ ప్రజాసంబంధాల అధికారి తెలిపారు.

రేపు బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభ సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎర్రవెల్లిలోగల ఫామ్‌హౌస్‌లో ఈ భేటీ జరగనుంది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరూ ఈ సమావేశానికి హాజరు కావాలంటూ ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

పదేండ్లలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

- క్రమశిక్షణతో ఏడాదిలో గాడిలో పెట్టాం
- త్వరలో నూతన ఎనర్జీ పాలసీ
- విద్యుత్ విచారణ కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందు పెడతాం
- ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకే సమగ్ర కుటుంబ సర్వే : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అస్తవ్యస్థంగా మారిన ఆర్థిక పరిస్థితిని ఏడాది కాలంలో తమ ప్రజా ప్రభుత్వంలో గాడిన పెట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. కేసీఆర్ పాలనలో చేసిన అప్పులు చెల్లించేందుకు తిరిగి అప్పులు చెల్లించాల్సిన దుస్థితిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇదే విషయాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు వివరించామని తెలిపారు. ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి మాజీ ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ పాలనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకులు (కేటీఆర్) అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రూ.52,118 కోట్లు అప్పు తెస్తే, బీఆర్ఎస్ పదేండ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందనీ, వారు చేసిన అప్పుకు ఈ ఏడాది నుంచి అసలు, వడ్డీ కలుపుకుని రూ.64,516 వేల కోట్లు చెల్లించినట్టు చెప్పారు. రూ.24 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామనీ, వివిధ సంక్షేమ పథకాలకు రూ.61 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. ప్రతి పైసాకు జవాబుదారీతనంతో వ్యవహరిస్తున్నామని అన్నారు.. జాబ్ క్యాలెండర్‌తో క్రమపద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్టు తెలిపారు.

రుణాలు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై వేసిన విచారణ కమిటీ నివేదిక సమర్పించిందనీ, దాన్ని ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదనడానికి సూచనగా విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోందనీ, ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్ అవస రాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రణాళి కాబద్ధంగా ముందుకెళ్తున్నట్టు చెప్పారు. త్వరలోనే కొత్త ఎనర్జీ పాలసీని తీసుకువ స్తున్నామనీ, అందులో సంప్రదాయ, సంప్ర దాయేతర ఇంధన వనరుల వినియో గానికి సంబంధించి స్పష్టత వస్తుందని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కూడా విధ్వంసం చేసిందనీ, భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వినియోగంతో సమయానికి అనుమతులు రాక ప్రాజెక్టు వ్యయం రూ.7,290 కోట్ల నుంచి రూ.10,515 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. ప్రతి ఏటా రూ.175 కోట్లు నష్టం భరించాల్సి వస్తోందనీ, దీని మొత్తం ప్రాజెక్టు వ్యయంగా మారి వినియోగదారులపై భారంగా మారుతుందని వివరించారు. ఇలాంటి ప్రాజెక్టునే జార్ఖండ్ రాష్ట్రంలో ఎన్టీపీసీ అతి తక్కువ పెట్టుబడితో నిర్మించిందని చెప్పారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు సంబంధించి గ్రామసభ విషయంలో కోర్టు చెప్పిన సూచనలను బీఆర్ఎస్ అమలు చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తి చేసినట్టు తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లకు, 200 యూనిట్లలోపు గృహ వినియోగదారులకు, అన్ని విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికీ గృహ వినియోగదారులకు సంబంధించి 3,64,57,380 జీరో బిల్లులు జారీ చేసినట్టు చెప్పారు. విద్యుత్ ఎమర్జెన్సీ టీంలను ఏర్పాటు చేసి మొదటి దశలో హైదరాబాద్‌లో మొబైల్ వాహనాలను ప్రవేశపెట్టినట్టు భట్టి ఈ సందర్భంగా చెప్పారు.



రాష్ట్ర ప్రణాళిక శాఖ 2047 వరకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నదని తెలిపారు. అధికారంలో రాగానే నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 1.2 కోట్ల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వారానికి రెండు రోజులు నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తులను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా డిజిటలైజ్ చేయిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 1.1 కోట్ల కుటుంబాల సర్వే పూర్తయిందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం సంపూర్ణమైన స్వేచ్ఛనిస్తూ భావ వ్యక్తీకరణను గౌరవిస్తూ, ప్రతిపక్షాలను కలుపుకుంటూ పాలన చేస్తున్నదన్నారు. శని, ఆది, సోమవారాల్లో నిర్వహించే ప్రజాపాలన ఉత్సవాలు (కార్నివాల్)లో అందరూ పాల్గొనాలని పిలుపుని చ్చారు. బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు సమ క్రమంగా విడుదలవుతున్నాయని చెప్పారు. సాంకేతిక కారణాలతో ఆగిన వారికి కూడా రుణమాఫీ చేసినట్టు తెలిపారు. సంకల్పబలం ఉంటే ఏదైనా చేయొచ్చని వ్యాఖ్యానించారు. తమ వైఫల్యాల నుంచి ఆనందం పొందాలని ఆశించే వారికి ఆ అవకాశం ఇవ్వబోమనీ, విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. శంకర్ పల్లిలో భూమిని అన్యాక్రాంతం కానివ్వబోమనీ, అక్కడ పవర్ ప్రాజెక్టు వస్తుందని వెల్లడించారు.

దావోస్ ఒప్పందం ఫైనల్ కాదు

దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు ఫైనల్ కాదనీ, అవి పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు కనబరిచిన ఆసక్తి సంబంధించినవేనని మల్లు భట్టివిక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మళ్లీ ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తామని వెల్లడించారు.

నో డేటా

- రేషన్‌కార్డుల తొలగింపుపై సమాచారం లేదు
- చేర్చటం, మినహాయించటం రాష్ట్రాల బాధ్యత
- లోక్‌సభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో తప్పనిసరి ఈ-కేవైసీ ప్రక్రియ ద్వారా మినహాయించబడిన రేషన్ కార్డులకు సంబంధించి తమ వద్ద డేటా అందుబాటులో లేదని కేంద్రం పార్లమెంటులో తెలిపింది. ఈ-కేవైసీ అమలుతో రేషన్‌కార్డుదారులు, ప్రత్యేకించి వలసదారుల మినహాయింపునకు దారి తీస్తుందా అన్న విషయంలో ఎలాంటి సమాచారమూ తమకు అందలేదని వివరించింది. లబ్దిదారుల చేర్చటం, మినహాయించటమనేది రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేసింది.

ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభనియా లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఈ కేవైసీ ప్రక్రియను రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత(యూటీ) ప్రభుత్వాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. ఈ-కేవైసీ అమలుతో తొలగించిన రేషన్‌కార్డులకు సంబంధించిన సమాచారం ఆహార, ప్రజా పంపిణీ విభాగం వద్ద లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ అడిగిన ప్రశ్నకు స్పందనగా కేంద్ర మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా 5.8 కోట్ల రేషన్‌కార్డులు తొలగించబడ్డాయని గతనెల 20న కేంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నది. 64 శాతం మంది లబ్దిదారుల ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందనీ, అది కొనసాగుతున్నదని వివరించింది.

ఐదేండ్లలో రూ.12,632 కోట్లు

న్యూఢిల్లీ : దేశంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారి నుంచి భారీ ఎత్తున ఫైన్లు వసూలు అవుతున్నాయి. దీంతో జరిమానాల రూపంలో ఆయా రాష్ట్రాలకు ఆదాయం గణనీయంగానే లభిస్తున్నది. 2019-24 మధ్య 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యూటీలు) మొత్తం రూ.12,632 కోట్లను జరిమానాల రూపంలో వసూలు చేశాయి. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖ లోక్‌సభలో తెలిపింది. 'ట్రాఫిక్ ఉల్లంఘనలకు' సంబంధించి ఐదేండ్లలో 18.2 కోట్ల ఈ-చలాన్లు జారీ చేసినట్టు వివరించింది. ఇక జరిమానాల వసూళ్ల విషయంలో రాష్ట్రాలవారీగా యూపీ రూ.2,495 కోట్లతో అగ్రస్థానంలో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో హర్యానా(రూ.1465 కోట్లు), బీహార్ (రూ.1404 కోట్లు)లు ఉన్నాయి. యూటీలవారీగా చూసుకుంటే.. రూ.571 కోట్లను ఫైన్ల రూపంలో వసూలు చేసి ఢిల్లీ మొదటి స్థానంలో నిలిచింది. మోటార్ వెహికిల్ యాక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత 2019లో ట్రాఫిక్ రూల్ ఉల్లంఘనలకు సంబంధించిన ఫైన్లు, పెనాల్టీలు గణనీయంగా పెరిగాయి.

తమిళనాడులో ఈ-చలాన్లు అధికం

అత్యధిక ఈ-చలాన్లను తమిళనాడు (5.6 కోట్లు) విడుదల చేసింది. రూ.755 కోట్లను వసూలు చేసింది. యూపీ మాత్రం 4.4 కోట్ల ఈ-చలాన్లనే జారీ చేసినా.. అత్యధిక ఫైన్లను వసూలు చేయటం గమనార్హం. పెద్ద రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఏపీ మాత్రం ఈ-చలాన్ల ద్వారా రూ.77.5 లక్షలను మాత్రమే ఫైన్ల రూపంలో వసూలు చేసింది. ఇది మిజోరం (రూ.1.4 కోట్లు) కంటే తక్కువ. గతనెల వరకు దేశంలో దాదాపు 38.5 కోట్ల వాహనాలు రిజిస్టరయ్యాయి. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సులు 18.2 కోట్లు, లెర్నర్ లైసెన్సులు 95.8 లక్షలుగా ఉన్నాయి. దాదాపు 17.5 కోట్ల వాహనాలకు ఇన్సూరెన్స్ ఉన్నదని ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఐఐబీ) సమాచారాన్ని కేంద్రం ఉటంకించింది.

20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తాం




తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ విమర్శించారు. ఈ నెల 20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తామని ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది. అందులో జేఏసీ ముఖ్య నాయకులు పాలడుగు భాస్కర్ (సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎం.ఎన్. అరుణ్ కుమార్ (టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి), జటంకి వెంకన్న (ఐఎఫ్‌టీయూ), బింగి గణేష్ (కారోబార్, బిల్ కలెక్టర్ల సంఘం) మాట్లాడారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించకుంటే 20 తర్వాత రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 7న ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాన్ని అందించాలనీ, 13న చలో హైదరాబాద్ (ఇందిరా పార్కు వద్ద) మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ నాయకులు చాగంటి వెంకటయ్య, గ్యార పాండు, పైళ్ళ గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ (సీఐటీయూ), టి. నర్సింహారెడ్డి, మల్లయ్య (ఏఐటీయూసీ), వెంకట్, వెంకట్రాములు (టీయూసీఐ) తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మోడీ పర్యటించాలి

ఇండియా బ్లాక్ పార్టీల డిమాండ్
జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అనుమతి నిరాకరణ



న్యూఢిల్లీ : మణిపూర్‌లో శాంతి పునరుద్దరణ కోసం ఆ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటించాలని ఇండియా బ్లాక్‌కు చెందిన పార్టీలు శుక్రవారం డిమాండ్ చేశాయి. మణిపూర్ ప్రజలతో మోడీ ప్రత్యక్ష ప్రమేయం, చురుకైన క్రియాశీలతే ఆ రాష్ట్రాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురాగలదని పేర్కొన్నాయి. మణిపూర్‌లో ఇండియా బ్లాక్‌కు చెందిన 10 పార్టీల నాయకులు శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించాయి. జంతర్ మంతర్ వద్ద నిరసన చేయడానికి తమకు కేంద్రం అనుమతి నిరాకరించిందని తెలిపారు. 'మేం జంతర్ మంతర్ వద్ద నిరసన నిర్వహించాల్సి ఉంది. కానీ, అధికారులు మా అనుమతి అభ్యర్థనను తిరస్కరించారు. నిరసన తెలిపే మా హక్కును నిరాకరించడం దురదృష్టకరం. అయితే ఈ ఎదురుదెబ్బ మమల్ని నిరుత్సాహ పర్చదు. మా నిరసన వివిధ రూపాల్లో కొనసాగుతుంది' అని మణిపూర్ పీసీసీ చీఫ్ కె మేఘచంద్ర వెల్లడించారు. మా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రధానికి అందచేశామన్నారు. 'మణిపూర్ కూడా భారత్‌లో భాగమే, అయినా గత 18 నెలలుగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. వందల మంది మరణించారు. 60 వేల మందికి పైగా ప్రజలు సహాయక శిబిరాల్లో ఉన్నారు. మేం ఇంకా ఎంతకాలం బాధపడాలి' అని మేఘచంద్ర తెలిపారు.

మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం నేరుగా నియంత్రిస్తోందని, మణిపూర్ ముఖ్యమంత్రి కాగితపు పులిలా మాత్రమే ఉన్నారని, ఇది అప్రకటిత రాష్ట్రపతి పాలనలా ఉందని విమర్శించారు. 'మణిపూర్ ప్రస్తుత సంక్షోభంపై మోడీ మాట్లాడం లేదు. రాష్ట్రంలో పర్యటించలేదు. కనీసం చర్చలకు ప్రతినిధులను ఆహ్వానించలేదు. ఇది మణిపూర్‌పై ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ' అని పేర్కొన్నారు. ఈ ఏడాదిలోనే మణిపూర్‌లో మోడీ పర్యటించాలని 10 పార్టీల నాయకులు కోరారు. మణిపూర్‌లో శాంతి, సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి ఇది గొప్ప బలాన్ని ఇస్తుందని తెలిపారు. మణిపూర్‌కు చెందిన 10 రాజకీయ పార్టీల కన్వీనర్ క్షేత్రిమయుం శంతా మాట్లాడుతూ 'మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని కోరడానికి 3 వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చామని, కానీ నిరసన నిర్వహించడానికి మాకు అనుమతి నిరాకరించారు' అని తెలిపారు. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల కారణంగానే మేం ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నామని విమర్శించారు.

జాతీయ విపత్తుగా ఫెంగల్ నష్టం

తమిళనాడుకు యుద్ధ ప్రాతిపదికన సహాయం : ఏఐకేఎస్ డిమాండ్




న్యూఢిల్లీ : ఇటీవల ఫెంగల్ తుపాను కారణంగా తమిళనాడు నాడులో జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ఆ రాష్ట్రానికి యుద్ధ ప్రాతిపదికన సహాయం ప్రకటించాలని కేంద్రాన్ని ఏఐకేఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఫెంగల్ కారణంగా తమిళనాడులో సంభవించిన నష్టంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటి వరకూ 24 మంది మరణించారని, ఎనిమిది జిల్లాల్లో 3 లక్షలకు పైగా ఎకరాల్లో వరి, లక్ష ఎకరాల్లో మినుము, లక్ష ఎకరాల్లో ఉద్యానవ పంటలు, వేరుశెనగ, మొక్కజొన్న, అరటి, చెరకు వంటి పంటలు దెబ్బతిన్నాయని తెలిపింది. మొత్తంగా ఆరు లక్షలకు పైగా ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వేల కోట్ల రూపాయిల నష్టం వాటిల్లిందని తెలిపింది. కేవలం విల్లుపురం జిల్లాలోనే ఒక్క రోజులో 64 సెంటీమీటర్ల వర్షం బీభత్సం సృష్టించిందని పేర్కొంది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు కూడా తుపాను కారణంగా భారీ నష్టం జరిగిందని తెలిపింది. దాదాపు ఆరు వేల పాఠశాలలు, 2400 ప్రభుత్వ భవనాలు, 9,567 కిలోమీటర్ల రోడ్లు, 1,847 చిన్న వంతెనలు దెబ్బతిన్నాయని తెలిపింది. విద్యుత్ సరఫరా వ్యవస్థ కూడా తీవ్రంగా నాశనమయిందని తెలిపారు. అలాగే లక్షకు పైగా నివాస గృహాలు పాక్షికంగానూ, 6 వేలకు పైగా ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపింది. దాదాపు 65 వేల కుటుంబాలు (సుమారు కోటిన్నర మంది ప్రజలు) తుపాను విపత్తు బారీన పడ్డారని తెలిపింది. అనేక మంది జీవనోపాధి దెబ్బతిన్నదని తెలిపింది. ఈ నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఉదారంగా విరాళాలు ఇవ్వండి

తుపాను బాధిత గ్రామాల్లో ప్రజలకు ఏఐకేఎస్ వలంటీర్లు సహాయం చేస్తున్నారని ఏఐకేఎస్ ఈ ప్రకటనలో తెలిపింది. ఈ సంక్షోభ సమయంలో తమిళనాడు ప్రజలకు మద్దతుగా ఉంటామని స్పష్టం చేసింది. అలాగే ఈ సహాయక చర్యలకు నేతృత్వం వహిస్తున్న ఏఐకేఎస్ తమిళనాడు రాష్ట్ర కమిటీకి ఉదారంగా విరాళాలు అందించాలని ప్రజలకు ఏఐకేఎస్ విజ్ఞప్తి చేసింది. అకౌంట్ నంబరు : 414267909, అకౌంట్ పేరు: తమిళనాడు వివసైగల్ సంగం, ఎఫ్ఎస్ కోడ్ : ఐడీఐబీ000టీ092, బ్యాంక్ పేరు, చిరునామా: ఇండియన్ బ్యాంక్, వెస్ట్ తాంబరం బ్రాంచ్.. అనే అకౌంట్ వివరాలకు విరాళాలు పంపాలని కోరింది.

సంపాదకీయం

ధృతరాష్ట్ర 'మహా' కౌగిలి!



మహాయుతి కూటమి నాయకుడిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలంటూ మహారాష్ట్ర గవర్నర్ ఆహ్వానించడంతో పది రోజుల అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. కీలకమైన ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై సస్పెన్స్ వీడిపోయింది. నవంబర్ 23న ప్రకటించిన ఫలితాల్లో మహాయుతికి ఊహించనంత భారీ మెజార్టీ-288లో 230 సీట్లు లభించినా- ముఖ్యమంత్రి ఎవరన్నది పీటముడి పడటంతో ఆ కూటమికి ఘన విజయం పొందిన సంతోషం ఆవిరైనంత పనయ్యింది. అనిశ్చితి, గందరగోళంతోపాటు ముంబయి రాజకీయాల్ని పరిష్కరించడానికి ఢిల్లీ వంక చూడాల్సిన దుస్థితి మహాయుతి నేతలకు దాపురించింది. పదవుల పంపకాల్లో పేచీ బీజేపీ అధిష్టానానికి కూడా తల బొప్పికట్టిందని కథనాలు వెలువడ్డాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వున్న ఏక్‌నాథ్ షిండే ఆ పీఠాన్ని వదలబోనని మొరాయించడం ఒకవైపు, అత్యధిక స్థానాలు పొందిన బీజేపీకే ముఖ్యమంత్రి పదవి అంటూ కమలనాథులు పట్టుబట్టడం ఓ ప్రహసనంగా మారింది. తామేమీ తక్కువ కాదంటూ ఎన్‌సిపి నేత అజిత్ పవార్ తన వాటా కోసం ఉభయ పక్షాలతోనూ బేరసారాలు సాగించారని వార్తలొచ్చాయి. మొత్తంగా మహాయుతి కూటమిలోని నేతలు పైకి నవ్వుతూ స్టేట్‌మెంట్లు ఇచ్చినా.. లోనమాత్రం కుతకుత లాడిపోయారు.

ఒక దశలో సీఎం కాకుండా డిప్యూటీ ఇస్తే తమకే హోంశాఖను ఇవ్వాలని శివసేన పట్టుబట్టింది. మరోవైపు షిండే తనయుడ్ని డిప్యూటీ అని తెరమీదకు తెచ్చాక ఆ ప్రతిపాదనకు సానుకూలత రాకపోవడంతో తూచ్.. అన్నారనీ మీడియా కథనాలు వచ్చాయి. ఇలాంటి తతంగాలన్నీ నడిచాక ఏక్‌నాథ్ షిండేతో బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. బుధవారంనాడు తొలుత బీజేపీ శాసనసభాపక్షం, ఆ తరువాత మహాయుతి శాసనసభ్యుల సమావేశం.. ఇలా కథ ఒక కొలిక్కి వచ్చింది. ఎట్టకేలకు ఐదోతేదీన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగినా గాని తర్వాత మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపుల్లో ఎన్ని పేచీలు వస్తాయో, ఏ విధంగా తలెత్తి ఎలాంటి మలుపులు తిరుగుతాయో ఎవరూ చెప్పలేరు. మహాయుతి కూటమికి సంఖ్యా బలం భారీగా వున్నప్పటికీ పదవుల పంపకాల్లో విభేదాలవల్ల అది బలహీనంగానే కొనసాగుతుందని ప్రాథమిక పరిణామాలు విదితం చేస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధానిగా చెప్పబడే ముంబయి నగరం, ఆ రాష్ట్రంలో ఇటువంటి అనిశ్చిత పరిస్థితి శ్రేయస్కరం కాదు.

శివసేన పార్టీ నేడున్న పరిస్థితి చూసి పలువురు జాలి పడుతున్నారు. ఎన్నికల్లో 57 స్థానాల్లో గెలుపొందినా ఆ ఎమ్మెల్యేలను కమలనాథులు ఆ పార్టీలో కొనసాగనిస్తారా అన్నది అనేకమంది సందేహం. బీహార్‌లో జెడియుని ముక్కలు చేయడం, రామ్‌విలాస్ పాశ్వాన్ పార్టీలో చాలామందిని మింగేయడం పలువురికి గుర్తుండే వుంటుంది. స్నేహం చేసిన పార్టీలను నిర్వీర్యం చేయడమూ బీజేపీ మరో ఎత్తుగడ. ఆ విధంగానే అకాలీదళ్ క్రమంగా బలహీనపడింది. హర్యానాలో చిన్న చిన్న ముక్కలుగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీలను కొందరికి పదవులిచ్చి, ఇంకొందరిని బెదిరించీ తమ పార్టీలోకి లాక్కున్న బీజేపీ చరిత్ర జగమెరిగిందే! బీజేపీ ఏ పార్టీతో చెలిమి చేసినా దాని పని అయిపోయినట్టే! ఆ విషయం జెడియు, అకాలీదళ్, ఇప్పుడు శివసేన (షిండే గ్రూపు)ను చూస్తే తేటతెల్లమవుతుంది. అలాగే దాంతో పరోక్ష స్నేహం చేసిన పార్టీలు కూడా వైసీపీ, బీఆర్ఎస్, బీజేడీ మాదిరిగా శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయం. అది ముమ్మాటికీ ఓ సుడిగుండం. చిక్కితే అంతే సంగతులు!

తెలుగురాష్ట్రాల్లో కూడా షిండేలున్నారని, భవిష్యత్తులో ఇక్కడా అలాంటి పరిణామాలు పునరావృతమవుతాయనీ ఇంతకుమునుపు ఊహాగానాలు వినిపించాయి. అలాంటివి భవిష్యత్తులో జరిగినా ఆశ్చర్యపడనక్కరలేదు. అధికారం, పదవీ వ్యామోహం వారిని ఆ విధంగా లాక్కుపోతాయి. అయితే షిండేలుగా అవుతారనుకున్న వారు మాత్రం మహారాష్ట్ర షిండే అనుభవాన్ని గుర్తెరగడం ఎంతో అవసరం. అలాగే చెలిమి చేసిన, చేస్తున్నవారూ యోచించడమూ అంతే అవసరం. అది ధృతరాష్ట్ర కౌగిలి సుమా! తస్మాత్ జాగ్రత్త!!

స్నేహం చేసిన పార్టీలను నిర్వీర్యం చేయడమూ బీజేపీ మరో ఎత్తుగడ. ఆ విధంగానే అకాలీదళ్ క్రమంగా బలహీనపడింది. హర్యానాలో చిన్న చిన్న ముక్కలుగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీలను కొందరికి పదవులిచ్చి, ఇంకొందరిని బెదిరించీ తమ పార్టీలోకి లాక్కున్న బీజేపీ చరిత్ర జగమెరిగిందే! బీజేపీ ఏ పార్టీతో చెలిమి చేసినా దాని పని అయిపోయినట్టే! ఆ విషయం జెడియు, అకాలీదళ్, ఇప్పుడు శివసేన (షిండే గ్రూపు)ను చూస్తే తేటతెల్లమవుతుంది.



ముట్టడిలో 75 ఏండ్ల మన రాజ్యాంగం


బృందాకరత్

రాజ్యాంగం పైన ప్రమాణ స్వీకారం చేస్తున్న వారే దాని సూత్రాల్ని బలహీన పరుస్తున్నారు. డెబ్బై ఐదవ యేటా భారత రాజ్యాంగం చర్చనీయాంశగా మారింది. పార్లమెంటరీ చర్చల్లో, ఎన్నికల్లో ఒక అంశంగా, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల ఉపన్యాసాల్లో ఇది కేంద్ర బిందువుగా మారుతోంది. రాజ్యాంగాన్ని రచించిన వ్యవస్థాపక సభ్యులకు ఇది నివాళి. ఇది పరీక్షా సమయంలో నిలబడడమే కాక, దాని ముఖ్యమైన విలువల్ని నిలబెట్టడం అనేది తప్పనిసరిగా దేశభక్తియుతమైన కర్తవ్యంలో భాగంగా మారింది. అంటే దీని అర్థం, భారతదేశ ప్రజలంతా సమానంగా రాజ్యాంగం నుండి ప్రయోజనం పొందుతున్నారని కాదు. దానిలో పొందుపరచ బడిన హక్కుల అమలుతీరు లోపభూయిష్టంగానూ, అసమానంగానూ ఉంది. ఇది పాక్షికంగా రాజ్యాంగంలో అహేతుకంగాను, ఏకపక్షంగాను, న్యాయసంబంధమైన,

ప్రస్తుత తరుణంలో పాలకవర్గాలు, ప్రస్తుత పాలన తీరుపై విధేయతను చూపుతున్నట్లు ప్రకటిస్తున్నాయి. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి.కాబట్టి ధనవంతులు, శక్తివంతులు వారి వారి విధేయతలను మార్చుకునే ఏర్పాట్లలో ఉండటం అసాధారణమైన విషయమేమీ కాదు. అయితే ప్రముఖ పారిశ్రామికవేత్తలు నాగపూర్ ప్రధాన కార్యాలయానికి తలవంచడం అనేది నాజీ పాలన ముందు వినమ్రపూర్వకంగా అభివాదం చేసిన బడా వ్యాపార సంస్థలను గుర్తుచేసే ఒక కొత్త లక్షణం. భారతదేశ కార్పొరేట్లు, ప్రస్తుత పాలకులు చెట్టాపట్టాలేసుకుని నడుస్తున్నారు.

న్యాయసంబంధం కాని భాగాలుగా విభజించారు. సామాజిక, ఆర్థిక న్యాయానికి సంబంధించిన ముఖ్య నిబంధనలను ఆదేశిక సూత్రాలలో న్యాయ సంబంధం కాని విభాగాలకు తరలించారు. కాబట్టి పౌరులందరికీ సమాన హక్కుల హామీ విషయంలో ఒక నమూనాగా పరిగణించబడే రాజ్యాంగాన్ని కలిగి ఉన్న భారతదేశం నేటికీ కూడా రాజ్యాంగ నిర్మాణంలో అత్యంత అసమానమైన సమాజాల్లో ఒకటిగా అభివృద్ధి చెందిం ది. కొందరు రాజ్యాంగ పరిషత్ సభ్యుల ఆందోళనల్ని స్వయం ప్రకటిత సోషలిస్ట్ అయిన కె.టి.షా తన మాటల్లో ఇలా వ్యక్తీకరించారు. 'అలాంటి ఒక విభజన సంబంధిత బ్యాంకు తన సౌకర్యార్థం చెల్లించే చెక్కువలె ఉంటుందనేది నిజమని తేలింది. రాజ్యాంగ పరిరక్షణలో ఆర్థిక సమానత్వం,ఆర్థిక న్యాయానికి సంబంధించిన ఆదేశికసూత్రాల స్ఫూర్తిని తప్పకుండా అమలు జరపాలి'.

26 నవంబర్ 1949న రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్,'రాజ్యాంగ పరిషత్‌చే తీర్మానించబడిన రాజ్యాంగాన్ని ఆమోదించండి' అనే తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు, దానిని ఏకగ్రీవంగా ఆమోదించిన తరుణంలో 'సుదీర్ఘమైన హర్షధ్వానాలు' సభ రికార్డుల్లో నమోదయ్యాయి. రాజ్యాంగ పరిషత్ వెలుపల ఆరెస్సెస్,ఈ రాజ్యాంగం మనుస్మృతి లాంటి మత గ్రంథాల ఆధారంగా ఉన్న 'భారతీయ' సాంప్రదాయాల కనుగుణంగా లేదని, ఆమోదించబడిన భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించింది.

జాతీయత, పౌరసత్వ హక్కులు మెజారిటీ మత గుర్తింపుతో ముడిపడి ఉంటాయనీ, హిందూ విశ్వాసాలను ఆమోదించి, ఆచ రించే వారికి,'ఇతరులు' లొంగి ఉండకపోతే, వీరికి సమాన పౌరులుగా గుర్తించబడే హక్కు ఉండదని ఆరెస్సెస్ వాదించింది. రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా భారతదేశం ఈ విభజన సిద్ధాంతాలను నిరాకరించింది. మత ఆధారిత జాతీయతకు అనుగుణమైన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అంగీకరించి, పాకిస్థాన్ కూడా ఆ సిద్ధాంతానికి అనుగుణంగానే తన పాలనా విధానాన్ని, రాజ్యాంగాన్ని రూపొందించుకుంది. సమస్య ఏమిటంటే, డెబ్బైఐదు సంవత్సరాల తరువాత, హిందూ రాజ్యస్థాపన ఎజెండాను, ఆ విశ్వాసాలను ఆరెస్సెస్ కొనసాగిస్తూ ఉంది. ఇంకా పెద్ద సమస్య ఏమిటంటే, నేడు భారత దేశాన్ని పారిపాలిస్తున్న వారు, ఎన్నికల్లో విజయం సాధించేందుకు కూడా ఆరెస్సెస్ సంస్థాగతమైన నెట్ వర్క్ పై ఆధారపడుతున్నారు.

పదేండ్ల కాలంగా బీజేపీ ప్రభుత్వం, ఆరెస్సెస్ ఎజెండా పట్ల తన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అది, దుర్మార్గమైన మైనారిటీ వ్యతిరేక విధానాల్లో, ముస్లిం వ్యతిరేక చట్టాల్ని రూపొందించడంలో, ప్రతిపక్షాలపైన, ప్రశ్నించిన వారికి వ్యతిరేకంగా అనాగరిక చట్టాల్ని ప్రయోగించడంలో ప్రతిబింబిస్తుంది. రాష్ట్రాలకున్న రాజ్యాంగ పరమైన హక్కులకు వ్యతిరేకంగా కేంద్రీకృత ప్రభుత్వ రూపాలను ముందుకు తీసుకొని పోవడంలో, చరిత్ర మరియు సంస్కృతులను వక్రీకరించడంలో, మనువాద హిందూత్వను ప్రోత్సాహించడంలో, కుల వ్యవస్థను పటిష్ఠపరచడంలో, తమ సిద్ధాంతానికనుగుణంగా ఉన్న వారిని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలలో నియామకాలలో ఆరెస్సెస్ హిందూత్వ ఎజెండా ప్రతిబింబిస్తుంది. రాజ్యాంగం పేరుతో అధికారాన్ని చేపట్టిన వారు లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థ అనే మూల స్తంభాల పై ఆధారపడిన రాజ్యాంగ ప్రాథమిక మైన నిర్మాణాన్ని క్రమక్రమంగా బలహీనపరిచే విధానాలను అనుసరిస్తున్న పరిస్థితిని నేడు భారతదేశం ఎదుర్కొంటుంది.

దీన్ని ఒక ప్రత్యేకమైన నాయకుని వ్యక్తిత్వంలో ఉన్న పిచ్చి ఆత్మస్తుతిగా చూడటం పూర్తిగా తప్పు అవుతుంది. ఒక వ్యక్తి రాజ్యాం గానికి విరుద్ధమైన రాజకీయాలకు ప్రభావవంతమైన ప్రతినిధిగా ఉండి ఉండవచ్చు. కానీ అది వ్యక్తికి అతీతమైన రాజకీయం. అది సామాజిక,ఉన్నత వర్గాలలో లోతైన మూలాలను కలిగి ఉంటుంది. గతంలో ఎమర్జెన్సీ రూపంలో రాజ్యాంగంపై జరిగిన దాడి, ఇక్కడ ఉపయోగపడుతుంది. ఆ సమయంలో పౌరస్వేచ్ఛలు, ప్రాథమిక ప్రజాస్వామిక హక్కుల నిర్మూలనకు శక్తివంతులైన పెట్టుబడిదారులు మద్దతు పలికారు. చారిత్రాత్మక రైల్వే సమ్మెను అనుసరించి, దేశవ్యాప్తంగా వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యమించే కార్మిక వర్గాలను మచ్చిక చేసుకునేందుకు హక్కుల నిర్మూలన అవసరమని పెట్టుబడి దారీ వర్గాలు విశ్వసించాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త, జే.ఆర్.డీ.టాటా 'ద న్యూయార్క్ టైమ్స్'కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇలా స్పష్టంగా చెప్పాడు: "విషయాలు చాలా దూరం పోయాయి.మేము ఇక్కడ ఏమి చేశామో మీరు ఊహించలేరు - సమ్మెలు, బహిష్కరణలు, ప్రదర్శనలు. పార్లమెంటరీ వ్యవస్థ మా అవసరాలకు తగినట్లుగా లేదు." ఇందిరాగాంధీ తన సొంత ప్రయోజనాల కోసమో, లేక తన పార్టీ ప్రయోజనాల కోసమో రాజ్యాంగం పైన దాడి చేయలేదు, కానీ భారతదేశ పెట్టుబడిదారీ వర్గాల డిమాండ్లను సంతృప్తిపరిచే ఒక విస్తృతమైన లక్ష్యం ఉంది.


ప్రస్తుత తరుణంలో పాలకవర్గాలు, ప్రస్తుత పాలన తీరుపై విధేయతను చూపుతున్నట్లు ప్రకటిస్తున్నాయి. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి.కాబట్టి ధనవంతులు, శక్తివంతులు వారి వారి విధేయతలను మార్చుకునే ఏర్పాట్లలో ఉండటం అసాధారణమైన విషయమేమీ కాదు. అయితే ప్రముఖ పారిశ్రామికవేత్తలు నాగపూర్ ప్రధాన కార్యాలయానికి తలవంచడం అనేది నాజీ పాలన ముందు వినమ్రపూర్వకంగా అభివాదం చేసిన బడా వ్యాపార సంస్థలను గుర్తుచేసే ఒక కొత్త లక్షణం. భారతదేశ కార్పోరేట్లు, ప్రస్తుత పాలకులు చెట్టాపట్టాలేసుకుని నడుస్తున్నారు.

అయితే ఈ పాలనలో అత్యంత అనుకూలమైన వ్యక్తులు ఉన్నారు. కానీ కార్పోరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం సేవలు అందిస్తూ, ఆ ప్రయోజనాలను కాపాడుతుంది. నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులపై దాడులు చేయడం, రైతులను అణచివేయడం, పెద్ద మైనింగ్ కంపెనీలు లేదా ఇతర ప్రయివేటు రంగ ప్రాజెక్టుల ప్రయోజనాలను నెరవేర్చేందుకు ఆదివాసీల భూములను బలవంతంగా లాక్కోవడం ద్వారా ఆదివాసీలపై అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించడం ఈ ప్రభుత్వం యొక్క కర్తవ్యం.

రాజ్యాంగాన్ని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ పాలన రెండు ఫిరంగులు-అధిక సంఖ్యాక ఆధిపత్యవాదం (మెజారిటేరియనిజం), కార్పోరేట్ ప్రయోజనాలు. ఈ రెండూ ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా జరుపుకునే 75వ వార్షికోత్సవంలో ప్రతిఘటనతో పాటు పరిరక్షణ అనే ఈ రెండు అంశాలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి.

(పీపుల్స్ డెమొక్రసీ సౌజన్యంతో)
అనువాదం: బోడపట్ల రవీందర్,
9848412451

ప్రజలు కోరుకున్న పాలన ఇదేనా?


ఎస్.వీరయ్య

ప్రజాపాలన వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సహజంగానే అనుకూల, ప్రతికూల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడెక్కడా? అని ఎవరైనా చూస్తారు. కేసీఆర్ "ఉంటే ప్రగతిభవన్ లేకపోతే ఫామ్‌హౌస్" అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మధ్య అపహాస్యం చేశారు. దాన్ని కేసీఆర్ నిజం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ నాయకులు చార్జిషీట్ పేరుతో దాడి చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం మూసీ, హైడ్రా, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ పేరుతో హైదరాబాద్ చుట్టూ రాజకీయం తిప్పుతున్నది. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కూడా దాని చుట్టే ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల సమస్యల స్థానంలో జీహెచ్ఎంసీ ఎన్నికలు ముందుకొస్తున్నాయి. మరి తెలంగాణ ప్రజలు ఏం కోరుకుంటున్నారు? రేవంత్ పాలనను 'ప్రజాపాలన' అనవచ్చా?

ప్రజలు కాంగ్రెస్ ప్రకటించిన అభయహస్తం వైపు చూస్తున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, తొంభై వాగ్దానాల అమలు ఎంతవరకు వచ్చిందన్నదే ప్రశ్న. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మిగిలిన ఆరు గ్యారెంటీల్లో ఏదీ సంతృప్తికరంగా అమలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని ప్రకటించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. ఈ విషయం ఎన్నికలకు ముందు తెలియందికాదు. తెలిసి చేసిన వాగ్దానాల అమలుకు డబ్బులేదన్న సాకు చూపడం అభ్యంతరకరం. ప్రభుత్వానికి పైసా ఖర్చులేని సమస్యలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వలేదు. గుడిసెవాసుల పోరాటం, ఆర్టీసీ ఉద్యమం సందర్భంగా పెట్టిన కేసులు రద్దు చేయలేదు. కోటి మంది కార్మికుల కనీసవేతనాలు సవరించలేదు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయలేదు. వీటికి ప్రభుత్వం మీద ఒక్క రూపాయి భారం పడదు.

ప్రగతి భవన్ ముందు బారికేడ్స్ పోలీసులు ధ్వంసం చేశారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రగతిభవన్ పేరు ప్రజాభవన్‌గా మార్చారు. కానీ ఐదు జిల్లాల్లో వేలాది గుడిసెలను పోలీసులు ధ్వంసం చేశారు. మహిళలను చిత్రహింసలు పెట్టారు. గుడిసెవాసులను, నాయకులను నెల రోజులపాటు జైలుపాలు చేశారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్ల రైతులనుంచి బలవంతంగా భూములు గుంజుకునే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించిన రైతులపైన ఉక్కుపాదం మోపారు. జీవో నంబర్ 29 పేరుతో గ్రూప్-1 పరీక్షలు రాసే అభ్యర్థుల్లో గందరగోళం సృష్టించారు. రాత్రంతా రోడ్డుమీద బైఠాయించిన వారిని అరెస్టు చేశారు. మూసీ పునరుద్ధరణ పేరుతో పన్నెండు వేల ఇండ్లు కూల్చివేతకు ప్రయత్నిస్తున్నారు. హైడ్రా పేరుతో అమీన్‌పూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల ఇండ్లు ధ్వంసం చేశారు. స్కీమ్ వర్కర్స్ చలో హైదరాబాద్‌కు అనుమతులిస్తూనే వేలాది మందిని హైదరాబాద్ చేరకుండా నిర్బంధించారు. హైదరాబాద్ మహానగరంలో బహిరంగసభలు, ధర్నాలు, ప్రదర్శనలు, ప్లకార్డుల ప్రదర్శనలు తదితర నిరసన రూపాలను నిషేధించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లిన జిల్లాల్లో ప్రతిపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ఇదేనా? ఏమైనా ప్రజల ప్రతిఘటన ఫలితంగా ఫార్మాసిటీని, నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును ప్రభుత్వం ఉపసంహరించుకోవాల్సి వచ్చింది.

దేశవ్యాప్తంగా బీజేపీతో రాజకీయంగా తలపడుతున్న పార్టీ కాంగ్రెస్. కానీ ఆర్థిక విధానాల్లో మాత్రం ఈ రెండు పార్టీలకు తేడాలేదు. మోడీ ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో విద్యను కార్పొరేట్‌పరం చేస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దానినే అమలు జరుపుతున్నది. కార్పొరేట్ సంస్థల సహాయంతో స్కిల్ యూనివర్సిటీ ప్రారం భిస్తున్నది. ఇప్పటికే ఉన్న యూనివర్సిటీలకు తగిన నిధులు కేటాయించి, మౌలికవసతులు కల్పిస్తే ఇవన్నీ స్కిల్ యూని వర్సిటీలుగా మారుతాయి. ప్రభుత్వ విద్యాలయాలలో తగిన నిధులు కేటాయిస్తే విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతారు. ఈ విషయం పట్టించుకోకుండా మండల కేంద్రంలో అంతర్జాతీయ పాఠశాలలు ప్రారంభిస్తామంటున్నది. సింగరేణిలో బొగ్గుబ్లాకుల అమ్మకానికి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తున్నది.

జీఎస్టీ పేరుతో వనరులన్నీ కేంద్రం గుప్పెట్లో పెట్టుకున్నది. నిధుల కేటాయింపునకు జనాభా ప్రాతిపదికతో రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నది. ప్రభుత్వ విధానానికి అనుగుణంగా కుటుంబ నియంత్రణను



దేశవ్యాప్తంగా బీజేపీతో రాజకీయంగా తలపడుతున్న పార్టీ కాంగ్రెస్. కానీ ఆర్థిక విధానాల్లో మాత్రం ఈ రెండు పార్టీలకు తేడాలేదు. మోడీ ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో విద్యను కార్పొరేట్‌పరం చేస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దానినే అమలు జరుపుతున్నది. కార్పొరేట్ సంస్థల సహాయంతో స్కిల్ యూనివర్సిటీ ప్రారం భిస్తున్నది. ఇప్పటికే ఉన్న యూనివర్సిటీలకు తగిన నిధులు కేటాయించి, మౌలికవసతులు కల్పిస్తే ఇవన్నీ స్కిల్ యూని వర్సిటీలుగా మారుతాయి. ప్రభుత్వ విద్యాలయాలలో తగిన నిధులు కేటాయిస్తే విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతారు. ఈ విషయం పట్టించుకోకుండా మండల కేంద్రంలో అంతర్జాతీయ పాఠశాలలు ప్రారంభిస్తామంటున్నది. సింగరేణిలో బొగ్గుబ్లాకుల అమ్మకానికి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తున్నది.

అమలు జరిపిన రాష్ట్రానికి నిధులు కోత పెడుతున్నది.అంతేకాదు, తమను రాజకీయంగా వ్యతిరేకించే రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నది. చట్ట ప్రకారం రావాల్సిన నిధులు కూడా సకాలంలో ఇవ్వకుండా వేధిస్తున్నది. విభజన హామీలు అట్లనే ఉన్నాయి. రాష్ట్ర ప్రజలను సమీకరించి కేంద్రం మీద ఒత్తిడి చేయకుండా న్యాయం జరగదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధపడట్లేదు. మోడీ ప్రభుత్వం ఈడీ అధికారులతో దాడులు చేయిస్తుందన్న భయంతోనే కేంద్రంతో ఘర్షణకు సిద్ధపడడం లేదన్న అనుమానాలకు అవకాశమిసున్నది. ప్రజల్లో మతపరమైన విద్వేశాలు రెచ్చగొడుతున్న బీజేపీతో రాజ కీయంగా తలపడేందుకు కూడా కాంగ్రెస్ సిద్ధపడటంలేదు. ఏడాదిలో అనేక సందర్భాల్లో బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాయి. మైనారిటీల మీద దాడులు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని శాంతిభద్రతల సమస్యగా మాత్రమే చూసింది. కానీ లౌకిక విలువల పరిరక్షణ రాజకీయ సమస్య. లౌకిక పార్టీగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బీజేపీ చర్యలను ఖండించలేదు. రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేయలేదు. స్థూలంగా ఏడాది పాలన కాలంలో ప్రజలకు మాటలు, బడా బాబులకు మూటలు దక్కాయి. కనీస వేతనాలు సరిగా సవరించనందువల్ల యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు, బడా వ్యాపారులు బాగా లాభ పడు తున్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో ప్రారంభిస్తున్న రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు, ఫార్మాసిటీ, పారిశ్రామిక కారిడార్, ఫ్యూచర్ సిటీ గాని పారిశ్రామికవేత్తలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేవే. హైడ్రా పేరుతో అధికార పార్టీ నాయకులు, అధికారులు, కబ్జాదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

రాష్ట్రంలో పేద ప్రజల సమస్యలు వామపక్షాలు తప్ప, మరెవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రజలకు అందుబాటులో లేకుండా ఫాంహౌస్‌కు పరిమితమయ్యే నాయకులు శాసనసభ్యులుగా, ప్రతిపక్ష నాయకులుగా ఉండి ఉపయోగం ఏమిటి? భవిష్యత్తు ప్రాంతీయ పార్టీలదే అంటున్నారు కేటీఆర్. కేంద్రంతో కొట్లాడని ఏ ప్రాంతీయ పార్టీకి దేశంలో తగు స్థానం దక్కలేదు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ విధానాల పట్ల గాని, రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే బీజేపీ ఎత్తుగడల పట్ల గాని బీఆర్ఎస్ స్పందించడంలేదు. కవితను జైలుకు పంపడం వల్ల బీఆర్ఎస్ నాయకత్వం భయపడుతున్నదన్న అభిప్రాయం బలపడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం మీద మాత్రం మూడో కాలుమీద లేస్తున్నది. ఏ ప్రభుత్వానికి అధికారం శాశ్వతం కాదని గుర్తించాలని కేటీఆర్‌కు అధికారం కోల్పోయిన ఏడాది తర్వాత అర్థమైంది. కేసీఆర్‌కు అదికూడా అర్థమైనట్టులేదు.

రాష్ట్ర ప్రభుత్వం మీద చార్జిషీట్ విడుదల చేసిన బీజేపీ నాయకత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనన్న విషయం మరచిపోతున్నది. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు, ధరల తగ్గింపు లాంటి వాగ్దానాలన్నీ విస్మరిస్తున్నది. కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద-కౌలు రైతులు, వృత్తిదారులు, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యలు ఈ పట్టవు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ పేరుతో నడిపిన రియల్ ఎస్టేట్ దందా లాంటిదే మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు కూడా. దీనికి మాత్రం బీజేపీ సమాధానం చెప్పదు. క్లీన్ గంగా పేరుతో గంగానది ప్రక్షాళనకు రు.40వేల కోట్లు ఇచ్చిన కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఎందుకివ్వదో జవాబు చెప్పదు. అయితే ప్రజల మధ్య మతచిచ్చు పెట్టడం లేకుంటే ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చటం పనిగా పెట్టుకున్నారు ఆ పార్టీ నాయకులు. గత ఏడాది కాలంలోనే బక్రీద్ పండుగ సందర్భంగా ఐదు జిల్లాల్లో మైనార్టీల మీద దాడులు చేశారు. జైనూర్‌లో విధ్వంసం సృష్టించారు. ఉట్నూర్‌లో వ్యక్తిగత ఘర్షణను మత ఘర్షణగా మార్చారు. సమక్క, సారక్క జాతరలో కూడా విద్వేశ విషబీజాలు ప్రచారంలో పెట్టారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, పాతనగరం భూలక్ష్మీ గుడి సంఘటనల సదర్భంగానూ చిచ్చుపెట్టేందుకే ప్రయత్నించారు. మరోవైపు రాష్ట్ర బీజేపీ నేతలకు ప్రధాని మోడీ మహారాష్ట్రను ఆదర్శంగా తీసుకోవాలని ఉపదేశించారు. ప్రధాని నుంచి ఉత్సాహం పొందిన బీజేపీ నాయకులు బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులే కూల్చివేస్తారన్నారు. అంటే కాంగ్రెస్ నాయకులతో మంతనాలకు ప్రయత్నిస్తున్నారన్నమాట.

స్థూలంగా గతేడాది కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజా సమస్యలు విస్మరించారు. స్వప్రయోజనాలకు, స్వార్థ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చారు. ప్రజల్లో మాత్రం క్రమంగా అసంతృప్తి పెరుగుతున్నది. వామపక్షాల కదలికపైననే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉన్నది.

అంబేద్కర్ 'నమో'స్మరణ-ఆంతర్యమేంటి?


నాదెండ్ల శ్రీనివాస్
9676407140

అంబేద్కర్ చనిపోయి ఆరవై ఎనిమిదేండ్లయింది. భౌతికంగా మనకు దూరమైనా రాజ్యాంగం రూపంలో, రిజర్వేషన్ల కల్పనలో బతికేవున్నాడు. అయితే మన దేశంలో రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి అమలు చేయాలని కలలు గంటున్న ఆరెస్సెస్-బీజేపీ కొత్తగా అంబేద్కర్ నామస్మరణ చేస్తున్నది. ఎందుకు? స్వయాన ప్రధాని మోడీ(నమో) రాజ్యాంగం పీఠిక కండ్లకు అద్దుకుని మరీ అతన్ని పొగిడే పనిలోపడ్డారు.ఆయనే కాదు, సంఘ్ పరివారమంతా కూడా నేడు అంబేద్కర్‌ను భుజాన వేసుకుని మోస్తున్నది. ఆయన పేరుతో కమిటీలు వేస్తున్నది. జయంతి, వర్ధంతులను కూడా నిర్వహిస్తున్నది. బీజేపీ నిజంగా అంబేద్కర్‌ను అభిమానిస్తుందా? లేకా ఇది ఆరెస్సెస్ వ్యూహమా? ఆలోచించాల్సిన సమయమిది.

చరిత్రను ఓసారి పరిశీలిస్తే హిందూ మతం హింసతో జంతుబలులు చేస్తూ,యజ్ఞయాగాదులు జరుపుతూ వున్నా రోజుల్లోనే బౌద్ధం పుట్టింది. అహింసావాదాన్ని ప్రచారం చేసింది.సంఘంలో ఉన్న హెచ్చుతగ్గులు పోవాలని,స్త్రీ పురుషులు సమానమనీ, మానవులంతా ఒకటేనన్నది. అందుకే ప్రజలు బౌద్ధాన్ని ఆరాధించారు.ఆదరించారు. అనుసరించారు. అప్పుడేం జరిగింది? హిందూ మతం పునరుద్ధరణ పేరిట,రాజుల సహాయంతో శంకరాచార్యులు మొదలైనవారు అడుగుపెట్టి బౌద్ధాన్ని తిరస్కరించారు.బౌద్ధ భిక్షువులను తరిమికొట్టారు. బౌద్ధ ఆరామాలను కొన్నిచోట్ల దేవాలయాలుగా మార్చారు. అయినా బౌద్ధం పూర్తిగా నాశనం కాకపోయేసరికి, బుద్ధుడిని పొగడటం ప్రారంభిం చారు.(నేడు అంబేద్కర్‌ను పొగిడినట్టే) తెలివిగా బుద్ధుడు కూడా దశావతారాల్లో ఒక్కడన్నారు. దేవుడు అనే భావనను దూరంపెట్టిన బుద్ధుడినే దేవుడిగా మార్చి కొలిచారే గానీ బుద్ధుడి భావాలు అమలు పరచలేదు. సమానత్వం అనే మూలభావాన్ని ఆచరించలేదు. మనదేశంలో బౌద్ధం నాశనమవ్వడం పునర్వికాసానికి,హేతువాదానికి, మానవ వాదానికి ప్రమాదంగా పరిణమించింది. కులాల హెచ్చుతగ్గులు మళ్లీ విజృంభించాయి. బౌద్ధులకు, హిందువులకు జరిగిన పోరాటంలో అంటరానితనం పుట్టింది.సంస్కరణవాదులు ప్రయత్నించినా హిందూ సమాజంలోని దోషాల్ని తొలగించలేకపోయారు.ఈ దోషాలకు మూలాధారంగా పవిత్ర మత గ్రంథాలు, శాస్త్రాలు నిలిచాయి.వాటి జోలికి పోకుండా తలపెట్టిన సంస్కరణలు హిందూ మతాన్ని,వాటిలో దోషాల్ని తొలగించలేకపోయాయి. ఇరవయ్యవ శతాబ్దంలో అంటరానితనాన్ని పాటించే హిందూ సమాజం ప్రపంచం దృష్టిలో తలవంపులకు గురైంది.అలాంటి స్థితిలో అంబేద్కర్ వచ్చి కులంకషంగా హిందూ సమాజంలోని లోపాల్ని ఎత్తిచూపి వాటిపై పోరాడారు.

అంబేద్కర్ కేవలం ద్వేషంతో,పగతో హిందువుల్లో అగ్రవర్గాల వారిని,ముఖ్యంగా బ్రాహ్మణ ఛాందసులను తిట్టలేదు.సుదీర్ఘంగా పరిశోధించి,ప్రమాణాలతో విషయ పరిశీలన చేసి చూపారు. పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తి



ప్రస్తావించారు.మనువు తన ధర్మశాస్త్రంలో పేర్కొన్న అమానుష,క్రూర,ఘోర నియమాలు,నిషిద్ధాలు, అక్రమశిక్షలు, నిచ్చెనమెట్ల సమాజాన్ని బిగించిన తీరు వివరించారు. అంటరానితనాన్ని శాస్త్రోక్తంగా సమర్థిస్తున్న ధర్మాలను తెలియపరిచారు. అంటరాని కులాలు,శూద్రులు దేశంలో గణనీయంగా వున్నారు.వారి ఓట్లు లేనిదే ఏ పార్టీ గెలవదు గనుక కొత్త ఎత్తుగడలతో,తాత్కాలికంగా ఓటర్లను మభ్యపెట్టే వ్యూహాలతో అంబేద్కర్‌ను పొగిడే పనిలో పడ్డారు బీజేపీ నాయకులు. అంబేద్కర్ సిద్ధాంతీకరించిన వాటిని ఆమోదించి ఆచరిస్తామంటే అభ్యంతర మేమిటనే ప్రశ్న వారినుంచి రావచ్చు.కానీ పొగుడుతూ, గోతులు తవ్వి అంబేద్కర్‌ను పూర్తిగా చంపేయాలనే ఎత్తుగడ అయితే జాగ్రత్తపడాల్సిందే! ఆ విషయం శ్రద్ధగా,లోతుగా పరిశీలించాలి.అంబేద్కర్ పేరిట ఇప్పటికే కొందరు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ కమిటీలు వేయమనీ,విగ్రహాలు ప్రతిష్ఠించమనీ, ఉత్సవాలు జరపమనీ కోరుతున్నారు. ఇలాంటి అంబేద్కర్‌వాదులను సంతృప్తి పరచడానికి ప్రభుత్వాలు ఎప్పుడూ సిద్ధమే.అది కూడా అంబేద్కర్ వాదాన్ని ఉరితీసే వ్యూహమే?అయితే, ఈ విషయం గ్రహించడానికి అంబేద్కర్ వాదులకు కొంతకాలం పట్టొచ్చు. అంబేద్కర్‌కు ప్రస్తుతం దేశంలో కొత్త అభిమానులు ఏర్పడ్డారు. బీజేపీ తమ ఎత్తుగడలో అంబేద్కర్‌ని కూడా చేర్చడం గమనార్హం. కానీ ఈ ఎత్తుగడ విఫలంగాక తప్పదు. అంబేద్కర్‌లో బీజేపీ ఆమోదించే అంశమేదీ కనిపించడం లేదు.కేవలం ఓట్ల కోసమే అంబేద్కర్‌ను శ్లాఘిస్తున్నాఅది మరీ కృత్రిమంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తూనే వుంది. అంబేద్కర్ ఆశయాలు అమలు చేయాలంటే కొన్ని శాస్త్రాల్ని, గీతను, వేదాలను, రామాయణ, మహాభారతంలోని అంశాలను,ధర్మశాస్త్రాల్ని పక్కన బెట్టాలి.పాఠ్య గ్రంథాలలో ఈ అంశాలు రాకుండా చూడాలి.అంటరానితనాన్ని పాటించే ఆశ్రమాధిపతుల్ని దూరంపెట్టాలి. ఇవి చేయడానికి బీజేపీ సిద్ధపడుతుందా? అందుకే అంబేద్కర్‌లో బీజేపీవారు అంగీకరిస్తున్నదేమిటో, నిరాకరిస్తున్నదేమిటో జనానికి తెలియాలి.ఫలానా విషయం తృణీకరిస్తున్నామంటే,ఎందుకో కారణాలు కూడా బీజేపీ చెప్పాలి.ఇదేమీ చేయకుండానే బీజేపీ హఠాత్తుగా అంబేద్కర్ వర్ధంతులు,జయంతులు జరుపుతూ ఊరేగింపులు చేస్తామంటే సమాజం ఊరుకోదు, ప్రశ్నిస్తుంది.

విద్యతోనే మార్పు సాధ్యం

కార్పొరేట్ చదువులకు దీటుగా ప్రభుత్వ బడులు

- సీఎం పాలనలో పాలమూరుకు మహర్దశ
- కొడంగల్ బంగారు భవిష్యత్తుకు సీఎం ప్రత్యేక చొరవ : రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు
- కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-కొడంగల్

విద్యతోనే మార్పు సాధ్యమని, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో మంత్రులు పర్యటించి రూ. 76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.24.11 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో.. బొంరాస్‌పేట్ మండలంలో రూ.267.50 లక్షలు, దౌల్తాబాద్ మండలం రూ.413.10 లక్షలు, దుద్యాల్ మండలం రూ.13.54 లక్షలు, కొడంగల్ మండలం రూ.376 లక్షలు కేటాయించారు. అలాగే, హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అల్పాహార వంటశాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. అనంతరం ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు సత్య గౌరచంద్ర దాస అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు మాట్లాడారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర మాట్లాడుతూ.. మంచి లక్ష్యం ఏర్పరుచుకొని అంకిత భావంతో పని చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు.

సీఎంకి విద్యా వైద్యం పట్ల స్పష్టమైన అవగాహన ఉందని, ఆ దిశగానే ఉన్నత ప్రమాణాలతో, అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలైన కొడంగల్, బొంరాస్‌పేట్, దూద్యాల్, దౌల్తాబాద్, నారాయణపేట జిల్లాలోని గుండుమల్, కోస్గి, కొత్తపల్లి, మద్దూరు మండలాల్లోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 28 వేల మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం మంచి పరిణామం అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విద్యా విధానంలో ఎన్నో మార్పులు తీసుకొస్తూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వెనుకబడి ఉన్న పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎన్నో ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతమైన పాలమూరుకు మహర్దశ ప్రారంభమైందన్నారు. సీఎం పక్కా ప్రణాళికతో సాగునీటి ప్రాజెక్టులతో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గుర్నాథ్‌రెడ్డి. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, వయత్రీస్ హెడ్ మిచెల్ డొమినికా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు పదవులు అవసరం లేదు

సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-కల్చరల్

సమాజ సేవ చేసేందుకు పదవులు, అధికారం అవసరం లేదని, చేయాలన్న తపన, మనస్సు ఉంటే తమ పరిధిలో పలువురికి సహాయ సహకారాలు అందించొచ్చని సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదికపై శుక్రవారం హెవెన్ హోమ్స్ సొసైటీ ద్విదశాబ్ది వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సేవా, కళ, విద్యా రంగాల్లో కృషి చేస్తున్న వారితో పాటు టెలివిజన్ ఛానెల్‌లో పని చేస్తున్న మహిళా జర్నలిస్టులకు సేవా భారతి పురస్కారాలు బహుకరించారు. వరలక్ష్మి హెవెన్ హోమ్స్ సొసైటీ స్థాపించి పలు రంగాల్లో చేస్తున్న కృషి అభినందనీయం అని మంత్రి అన్నారు. పురస్కారాలు సుదీర్ఘ కాలం ఆయా రంగాల్లో వారు చేసిన కార్యక్రమాలకు గుర్తింపు అని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పని చేసేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. అంతకుముందు సంస్థ స్థాపకులు వరలక్ష్మి స్వాగతం పలుకుతూ.. రెండు దశాబ్దాలుగా మహిళా సాధికారత లక్ష్యంగా హెచ్‌హెచ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థను స్థాపించి పిల్లల రక్షణ, మహిళలకు స్వయం ఉపాధి కోర్సులు, ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విశ్రాంత న్యాయవాది మాల్యాద్రి, సీబీఐ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



ఉపాధి హామీ పరిరక్షణకు ఉద్యమం

- పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ జరగాలి
- తెలుగు రాష్ట్రాల ఎంపీలు కేంద్రాన్ని నిలదీయాలి : మార్చ్ టూ పార్లమెంట్ కార్యక్రమంలో ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలనీ, కూలీ వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నరెగ సంఘర్షణ మోర్చా ఆధ్వర్యంలో 'మార్చ్ టు పార్లమెంటు' కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్ మాట్లాడుతూ ఉపాధి వేతనాలు పెంచమంటే కులం, మతం పేరుతో దాడులు చేస్తున్నారని విమర్శించారు. మోడీ పేదరికాన్ని నిర్మూలిస్తామనీ, ప్రపంచంలోని పేదలకు ఆహారం అందిస్తామని దేశాలు తిరుగుతున్నారు, కానీ ఈ దేశంలో పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధి చట్టంలోని కూలీలకు వేతనాలు పెంచకుండా, పనులు చూపించ కుండా బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా దారుణంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు నాలుగు శాతం నిధులు కేటాయిస్తే బీజేపీ ప్రభుత్వం 1.37 శాతానికి తగ్గించి ఉపాధి కూలీల పొట్టకొడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూ. 50లక్షల బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి కేవలం రూ.6 లక్షల కోట్లు కేటాయిస్తే, ప్రతి కూలీకి వంద పని దినాలు కల్పించ వచ్చని చెప్పారు. కానీ ఆ పని కల్పించకుండానే దేశ వ్యాప్తంగా పది కోట్ల మంది కూలీల పేర్లను జాబ్ కార్డుల నుంచి తొలగించారన్నారు. వారికి ఏడాదికి కేవలం 40 రోజుల పని దినాలు మాత్రమే కల్పించారన్నారు. పేదలకు ఆహారం పెట్టటం చాతకాదు కానీ.. ప్రపంచానికి అన్నం పెడతా నని ఊరెగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం తర్వాత ఆయా ప్రాంతాల ఎంపీల ఇండ్లను ముట్టడించాలని పిలుపునిచ్చారు. పేదల బాధల గురించి పార్లమెంట్‌లో గళమెత్తాలనీ, వారు మాట్లాడే వరకు వారి ఇండ్ల దగ్గర వంటావార్పుతోపాటు అక్కడే నిద్రపోయి ఎంపీల నిద్ర మత్తును వదిలించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు పాల్గొని మద్దతు ప్రకటించారు.

పోలీస్ కస్టడీకి పట్నం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పట్నం నరేందర్‌రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో ఏ1గా ఉన్న నరేందర్‌రెడ్డి.. ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్నారు. అయితే అతన్ని తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కొడంగల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం నరేందర్‌రెడ్డిని రెండ్రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. న్యాయవాది సమక్షంలో పట్నం నరేందర్‌రెడ్డిని విచారించాలని కోర్టు ఆదేశించింది. కొడంగల్ కోర్టు ఆదేశాలతో ఈ నెల 7 నుంచి 9వ తేదీ ఉదయం 10 గంటల వరకు నరేందర్‌రెడ్డిని పోలీసులు విచారించే అవ కాశం ఉంది. పోలీసులు నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్ తరలించనున్నారు.

10న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనం

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. చేనేత కార్మికుల అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను, చేనేత సహకార సంఘాల మనుగడ లేకుండా కార్పొరేటీకరణ పేరుతో నిర్వీర్యం చేశాయన్నారు. నేడు నేతన్నలు పనిలేక, ప్రభుత్వం ఆదుకోకపోవడంతో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటూ ఆకలిచావులకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం కోసం అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని, దానికి రూ.1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి చేనేత కార్మికునికీ రూ.5లక్షల పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలని కోరారు. 'చేనేత పడుగు పేకల' ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయడా నికి రాష్ట్రవ్యాప్తంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి ముషం నరహరి సారథ్యంలో చేనేత కార్మికుల అధ్యయన యాత్ర కొనసాగుతోందన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు గర్దాసు నర్సింహ, పారుపల్లి నర్సింహ, నాయకులు దొంత శంకరయ్య, రాపోలు ఆంజనేయులు, బోడ ఈశ్వర్, ఆటిపాముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట్ మెట్రో స్టేషన్ వద్ద అగ్ని ప్రమాదం

- ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధం

నవతెలంగాణ-మలక్‌పేట్

హైదరాబాద్ మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడ పార్కింగ్ చేసిన ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. వివరాల్లోకెళ్తే.. శుక్రవారం సాయంత్రం మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద నిలుపుదల చేసిన బైక్‌లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో అక్కడున్న వారు పరుగులు పెట్టారు. ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామైంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పేసి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మలక్‌పేట మెట్రో పిల్లర్ నెంబర్ 1409 వద్ద ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. కేసు నమోదుపై దర్యాప్తు చేస్తున్నట్టు చాదర్‌ఘాట్ ఎస్ఐ రాజు తెలిపారు. అయితే, స్థానికంగా పెట్రోల్ దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దొంగతనం చేసే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

హయత్‌నగర్ పోలీసు స్టేషన్‌లో పేలుడు

- చెత్తకు నిప్పంటించడంతో ఘటన
- జీఎంఆర్ సిబ్బందికి గాయాలు

నవతెలంగాణ-హయత్‌నగర్

హైదరాబాద్ నగర శివార్లలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పేలుడు కలకలం సృష్టించింది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జీఎంఆర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సూర్యకళ రోజూలాగే శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్ మొత్తాన్ని శుభ్రం చేసి.. ఆవరణలోని స్టోర్ రూం వెనుక చెత్తను క్లీన్ చేసి ఒక దగ్గర వేసి నిప్పంటించింది. అయితే అక్కడ ఉన్న పాత ఖాళీ బాటిల్స్, టైర్లు, చెత్త వల్ల పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. దాంతో అక్కడే ఉన్న ఆమెకు నుదుటిపై, ఎడమ కంటికి, అక్కడక్కడ స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆమెను హయత్‌నగర్ సన్‌రైజ్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం వనస్థలిపురంలోని శారద కంటి ఆస్పత్రి లో పరీక్ష చేయించగా.. ఎలాంటి ప్రమాదమూ లేదని వైద్యులు చెప్పారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీం, బాంబు స్క్వాడ్ తనిఖీలు చేప ట్టాయి. రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రమాదానికి గల కారణాలు తెలియనున్నాయి.

గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు

ఇది 30 వేల మంది అభ్యర్థుల అంశం

- పిటిషనర్లు ఎవరూ మెయిన్స్‌కు క్వాలిఫై కాలేదు
- అందువల్ల ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం : సుప్రీంకోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ : తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయటం కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దాదాపు 30 వేల మంది అభ్యర్థులపై ప్రభావం చూపే ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్టు వెల్లడించింది. 2022 లో గ్రూప్-1 కు సంబంధించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే, పలు కారణాలతో ఒక సారి ప్రిలిమ్స్‌ను బీఆర్ఎస్ సర్కార్ రద్దు చేయగా, మరోసారి బయో మెట్రిక్ తీసుకోలేదని రీ ఎగ్జామిన్ చేయాలని కోర్టు ఆదేశించింది. కాగా, పాత నోటిఫికేషన్‌ను పక్కన పెడుతూ.. అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం మరో నోటిఫికేషన్ వేసింది. దీంతో కొత్త నోటిఫికేషన్‌ను రద్దు చేయాలనీ, 503 పోస్టులకు 2022 నోటిఫికేషన్ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పరిమితం చేయాలని పలువురు అభ్యర్థులు ఈ ఏడాది జులైలో రాష్ట్ర హైకోర్టు ఆశ్రయించారు. ప్రిలిమ్స్ కీలో తప్పు సమాధానాల కారణంగా జూన్‌లో జరిగిన ప్రిలిమ్స్‌ను పక్కన పెట్టాలని పిటిషన్‌లో పొందు పరిచారు. ఈ విషయంపై విచారణ జరిపిన హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రిలిమ్స్ పరీక్షలో పాల్గొన్న తర్వాత ఆరు నెలలు ఆలస్యంగా కోర్టును ఆశ్రయించా రని పేర్కొన్నది. ప్రిలిమ్స్ కీ కి సంబంధించిన అభ్యంతరాలను సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ పరిగణించి, దాని ఆధారంగా తుది కీని రూపొందించారని తీర్పులో వెలువరించింది. అందువల్ల, ఈ పిటిషన్ కొట్టివేస్తు న్నట్టు అక్టోబర్‌లో తీర్పునిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ దామోదర్ రెడ్డి గంగుల, సత్త శేఖర్, పలువురు అభ్యర్థులు గత నెల నవంబర్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ శుక్రవారం జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం ముందుకు వచ్చింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి, గౌరవ్ అగర్వాల్‌లు, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎస్. గురుకృష్ణ కుమార్ వాదనలు వినిపించారు. తొలుత గురుకృష్ణ కుమార్ వాదిస్తూ... గతంలో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ను కాకుండ కొత్తగా కొలువుదీరిన సర్కార్... పాత నోటిఫికేషన్‌ను పక్కన పెట్టి కొత్త నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించిన ప్రిలిమ్స్ కీ లో 14 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయనీ, అందులో ఏడు ప్రశ్నలకు సాంకేతికంగా తప్పులున్నా యని నివేదించారు. అలాగే, ఎగ్జామ్ తేదీని రెండు రోజులు పెంచారని తెలిపారు. దీనిపై వేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్ కూడా తప్పుగా ఉందని ధర్మాసనానికి నివేదించారు. అందువల్ల ప్రిలిమ్స్‌పై ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసి, ఆ కమిటీ రిపోర్ట్ వచ్చే వరకూ మెయిన్స్‌ను వాయిదా వేయాలనీ, గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయాలని అభ్యర్థించారు. ఈ అంశంపై హైకోర్టు మెరిట్స్‌లోకి వెళ్లకుండా తమ పిటిషన్‌ను కొట్టివేసినట్టు తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించని ధర్మాసనం... గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయటం కుదరదని స్పష్టం చేసింది. నోటిఫికేషన్లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీవో 29పై తెలంగాణ హైకోర్టు విచారణ జరుపుతుందని గుర్తు చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకే గ్రూప్-1 పోస్ట్ ల ఎంపిక ఉంటుందని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ విషయంలో జోక్యం చేసుకుంటే దాదాపు 30 వేల మంది అభ్యర్థులకు ఇబ్బంది కలుగుతుందని వ్యాఖ్యానించింది. మరోవైపు, కోర్టును ఆశ్రయించిన ఏడుగురు అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాలేదని గుర్తు చేసింది. అందువల్ల ఈ పిటిషన్ ను కొట్టివేస్తున్నట్టు స్పష్టం చేసింది.

అంబేద్కర్ ప్రపంచ మేధావి

- ఒక కులం మనిషిగా చిత్రీకరించొద్దు :ప్రముఖ అంబేద్కర్ వాది జేబీ రాజు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ - ముషీరాబాద్

అంబేద్కర్‌ను కేవలం ఒక కుల నాయకుడిగా చూడొద్దని, ప్రపంచ నాయకుడిగా గుర్తించటానికి సంపూర్ణ అర్హత కలిగిన గొప్ప వ్యక్తి అని ప్రముఖ అంబేద్కర్ వాది, సామాజిక విశ్లేషకులు జేబీ రాజు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. 'అంబేద్కర్ జీవితం అట్టడుగు వర్గాల కర్తవ్యం' అనే అంశంపై జరిగిన సెమినార్‌కు కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం.దశరథ్ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లర్పించారు.

ఈ సందర్భంగా జేబీ రాజు మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థ, మనువాద నీచ సంస్కృతి వల్ల అంబేద్కర్‌ను ఒక కుల నాయకుడిగా అంటరానివాడిగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఆయనను ఒక ఉపకులం నాయకుడిగా మార్చుతున్నారన్నారు. గాంధీ, నెహ్రూను బ్రాహ్మణ, వైశ్యులకు మాత్రమే నాయకులననప్పుడు.. అంబేద్కర్‌ను ఎందుకు దళిత నాయకుడు అంటున్నారని ప్రశ్నించారు. బీజేపీ సర్కారు రాజ్యాంగాన్ని మొక్కుతూనే మరోవైపు దాని మౌలిక పునాదులను పెకిలిస్తున్నదని చెప్పారు. మతోన్మాద శక్తులు రాజ్యాంగంలోని పేజీలను రోజుకొకటి చొప్పున తీసివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనలో దళిత, ఆదివాసి, మైనార్టీ ప్రజలపై దాడులు, హత్యలు, లైంగికదాడులు పెరిగిపోయాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారన్నారు. స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బహిరంగంగా మొక్కుతూ.. వెనుక నుంచి రాజ్యాంగాన్ని మార్చి వారి మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నదని అన్నారు. ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కేసు కింద జైళ్లలో నిర్బంధిస్తోందని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తీసివేయాలని ప్రయత్నిస్తోందని తెలిపారు. నిరంకుశ పాలనను అడ్డుకోవాలని, బీజేపీ ప్రభుత్వం అవలంబించే ఆర్థిక, సామాజిక, మతతత్వ విధానానికి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌లో కేవీపీఎస్ నగర కార్యదర్శి బి.సుబ్బారావు, సీనియర్ అంబేద్కర్‌వాదులు జి.దయానంద్, జి.విజయ్ కుమార్, గిరి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, అనెగంటి వెంకటేష్, నిమ్స్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.సుశీల కుమారి, బి.శేఖర్, నాయకులు పార్వతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఆరు నెలల్లో శిక్షలు

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తున్నారనీ, వారికి ప్రస్తు తం రోజుకు రూ. 921 వేతనం ఇస్తు న్నారనీ, దాన్ని రూ.వెయ్యికి పెంచు తు న్నామన్నారు. వారికి ఇచ్చే వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను నెలకు రూ.వంద నుంచి రూ.200కు పెంచుతున్నామని చెప్పారు. దురదృష్టవశాత్తు ఎవరైనా హోంగార్డులు సహజ మరణం, లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రక టించారు. ఇవన్నీ 2025 జనవరి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. తీవ్రవాదుల దాడిలో ఐపీఎస్ అధికా రులు మరణిస్తే రూ.2 కోట్ల ఎక్స్ గ్రేషియా చెల్లించేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. పోలీసుల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నా మనీ, దానిలో హోంగార్డు నుంచి డీజీపీ వరకు ఏ హోదాలో ఉన్న వారైనా, తమ పిల్లలకు ప్రవేశం తీసు కోవచ్చని చెప్పారు. పోలీస్ ఉద్యోగం భావోద్వేగంతో కూడినదనీ, ప్రభుత్వ ప్రతిష్ట వారి చేతుల్లోనే ఉంటుందన్నారు. నేరగాళ్ల హోదాను చూసి రాష్ట్రంలోని 94 వేలమంది పోలీసుల్లో ఏ ఒక్కరూ వెనక్కి తగ్గొద్దని అన్నారు. బాధితుల పట్ల పోలీసులు గౌరవ, మర్యాదలతో ఉండాలనీ, ఏ ఒక్క పోలీసు అధికారో చేసే తప్పుడు పనులకు మొత్తం పోలీసుశాఖ అప్రతిష్ట పాలు అవ్వాల్సి వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్ళు, కబ్జారాయుళ్లతో కలిసిమెలిసి ఉండటం కాదనీ, పోలీసు పేరు వినిపిస్తే నేరగాళ్లు భయపడేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజా ప్రతినిధులు, పేదలు, సామాన్యులు, బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారికి పోలీసులు అండగా ఉండాలని సూచించారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమి స్తున్నామని చెప్పారు. వారి సమస్యల ను ప్రభుత్వాలు మానవీయ కోణంలో చూడాలనీ, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇచ్చి అండగా ఉంటామని తెలిపారు. పోలీసు, అగ్నిమాపక శాఖ లో ఇప్పటి వరకు 15వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. ప్రస్తుతం పోలీసుశాఖలో కిందిస్థాయి పోస్టుకు కూడా పోస్టు గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీలు చేసిన వారు వస్తున్నారనీ, వారి చదువు, జ్ఞానాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ట్రాఫిక్ అసిస్టెంట్ రెన్యువల్ సర్టిఫికెట్లు అందచేశారు. అంతకు ముందు హుస్సేన్‌సాగర్‌పై భారత వాయుసేన నిర్వహించిన విమాన విన్యాసాలు ఆహూతులను ఆకర్షించాయి. ఈనెల 8న కూడా విమాన విన్యాసాలు నిర్వహిస్తామని భారత వాయుసేన అధికారులు తెలిపారు.

పర్యావరణ అనుకూల ఉత్పత్తులే లక్ష్యం

కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్

- గ్రీన్‌వర్క్స్ బయో ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ ఉత్పత్తుల ఆవిష్కరణ




నవతెలంగాణ-ఓయూ

పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రత్యామ్నాయాల వినియోగం, ఆవిష్కరణలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ తెలిపారు. గ్రీన్‌వర్క్స్ బయో, సీఎస్ఐఆర్-ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సహకారంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందిం చిన ఉత్పత్తులను గురువారం హైదరాబాద్ తార్నాక ఐఐసీటీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ సమస్యలను ఎదుర్కొన డంలో విజ్ఞాన ఆధారిత పరిష్కారాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. సీఎస్ఐఆర్-ఐఐసీటీతో గ్రీన్‌వర్క్స్ బయో సహకారం సాంకేతికత ద్వారా స్థిరమైన అభివృద్ధిని ఎలా నడిపించగలదో చూపిస్తుం దన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించేందుకు చేసే తమ ప్రయ త్నాల్లో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని చెప్పారు. ప్రపంచంలోని పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో సైన్స్, టెక్నాలజీ సామర్థ్యం ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పచ్చదనం వైపుగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిం చడమే లక్ష్యమన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు దోహదపడే కార్యక్రమాలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. గ్రీన్‌వర్క్స్ బయో ఉత్పత్తులు ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా మన సామూహిక పోరాటంలో ముందడుగు అన్నారు. గ్రీన్ వర్క్స్ బయో డైరెక్టర్ రిషికారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఉత్పత్తులు ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభాన్ని పరిష్కరిం చడంలో ముందుంటాయన్నారు. పర్యా వరణ స్పృహతో నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను చైతన్యవంతం చేస్తాయన్నారు. సీఎస్ఐఆర్ ఐఐసీటీ సహకారంతో అభివృద్ధి చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించ డం, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల్లో సానుకూల మార్పును తీసుకు రావ డంపై ప్రభావం చూపుతున్నామని తెలిపారు. ఈ ఆవిష్కరణ ఒక గ్రీన్ వరల్డ్ సృష్టించడంలో తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డా.సంగీతారెడ్డి, డా.పద్మజారెడ్డి, ప్రొఫెసర్ శశిర్ సింహా మాట్లాడారు.

ప్రజావాణి ద్వారా టెంట్ హౌస్ సాకారం

- సీఎంకు, చిన్నారెడ్డికి, నోడల్ అధికారికి ధన్యవాదాలు తెలిపిన లబ్దిదారుడు
- ప్రజావాణికి 360 దరఖాస్తులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బాణాల రమేష్‌కు టెంట్ హౌస్ దుకాణం ఏర్పాటు చేసుకోవాలనుకున్న కల సాకారమైంది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌కు లబ్దిదారుడు రమేశ్ వచ్చాడు. తనకు బ్యాంకు రుణం ఇప్పించినందుకు, సబ్సిడీ మీద టెంట్ హౌజ్ దుకాణం ఏర్పాటు చేయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డికి, నోడల్ అధికారి దివ్యకు లబ్దిదారులు రమేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ మంజూరు అయినప్పటికీ బ్యాంక్ అధికారులు సివిల్ స్కోర్ లేదని రమేష్‌కు రుణం ఇచ్చేందుకు తిరస్కరించారు. అప్పటికే రమేష్ బ్యాంక్‌కు కొంత అప్పు ఉండటం కూడా కారణమైంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా బ్యాంక్ రుణం మాత్రం అందలేదు. దీంతో బాణాల రమేష్ సీఎం ప్రజావాణిలో అక్టోబర్‌లో విషయాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి అధికారులు బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి రుణం ఇప్పించారు. టెంట్ హౌస్ దుకాణం ద్వారా తనకు స్వయం ఉపాధికి మార్గం దొరికిందనీ, ఆ ఆదాయం ద్వారా కుటుంబ పోషణ, సామాజిక కార్యక్రమాలు చేస్తానని రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్‌లు లబ్దిదారుడు బాణాల రమేష్ కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాభవన్‌లో శుక్ర వారం నిర్వహించిన ప్రజావాణికి 360 దరఖాస్తులు అందాయి. వాటిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రత్యేక నోడల్ అధికారి దివ్య స్వీకరించారు. ఫిర్యాదు దారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 92, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 80, విద్యుత్ శాఖకు 56, రెవెన్యూ శాఖకు 60, ప్రవాసి ప్రజావాణికి 01, ఇతర శాఖలకు 71 దరఖాస్తులు అందాయి.



సంక్షేమంలో అగ్రభాగాం

రాష్ట్రంలో158 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి

- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వచ్చే నాలుగేండ్లలో ప్రగతిని చూపిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన మంత్రులు

నవతెలంగాణ-మిర్యాలగూడ/ దామరచర్ల :

దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా సంక్షేమంలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని బాదలాపురం గ్రామంలో ఉన్న సూర్యతేజ రైస్ మిల్లులో రూ.4 కోట్లతో అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన సైలోన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అలాగే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. మిల్లు వద్ద మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. బ్యాంకుల రుణాలతో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేస్తోందని చెప్పారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇచ్చే ధాన్యానికి మిల్లుల ద్వారా గ్యారంటీని తీసుకుంటున్నట్టు తెలిపారు. పౌర సరఫరాల శాఖలో రూ.58వేల కోట్ల అప్పు ఉండగా 11 నెలల కాలంలోనే రూ.11వేల కోట్ల అప్పును తగ్గించామన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా గ్యారంటీ పాలసీని అమలు చేస్తున్నామని, రైస్ మిల్లర్లు అర్థం చేసుకోవాలని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ఏపీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల కంటే అత్యధికంగా 47 లక్షల మంది రైతులు 66.07లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన ఎంఎస్పీ కంటే అదనంగా సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఈ సన్నాలు పండించిన రైతులకు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల వరకు చెల్లించామని తెలిపారు. రాబోయే యాసంగిలో కూడా ఏ సన్నరకం ధాన్యం పండించినా రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్ఎంటీ రకాలు సాగు చేసుకుంటే మంచిదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నల్, డిండి ప్రాజెక్టు, మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఐదు లిఫ్టు ప్రాజెక్టులు, నల్లగొండలోని బ్రాహ్మణ వెల్లెంల, నక్కలగండి, పిలాయిపల్లి ధర్మారెడ్డి కాల్వ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. మూసీ పునరుజ్జీవానికి నల్లగొండ ప్రజలు అండగా ఉన్నారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైస్‌మిల్లర్లకు, రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చాకే రైతుల కష్టాలు తీరాయని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కెతావత్ శంకర్‌నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్, ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, కార్యదర్శి రేపాల మధుసూదన్, అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, జయిని మురళి, పైడిమర్రి రంగనాద్, రాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఒక యూనిట్ ప్రారంభోత్సవానికి శనివారం సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం అక్కడి ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేసిన అనంతరం వారు మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు పోతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా 800 మెగావాట్ల యూనిట్‌ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభించనుండటం సంతోషదాయకమన్నారు.

ఫాతిమా ఆర్‌ఓబీ పనుల్లో తీవ్ర జాప్యం

- అత్యంత పొడమైన ఆర్‌ఓబీ నిర్మాణం
- ఏడేండ్లయినా పూర్తికాని వైనం
- రైల్వే శాఖ తీరుపై అసంతృప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రూ.78 కోట్లతో చేపట్టిన పనులు

హన్మకొండ-కాజీపేట రైల్వేలైన్ మధ్యనున్న ఫాతిమానగర్ వద్ద అత్యంత పొడవైన రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్‌ఓబీ) నిర్మాణానికి ఏడేండ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఇప్పటికీ పూర్తికాలేదు. నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంది. ఆర్‌ఓబీ నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో రూ.78కోట్లు మంజూరు చేసింది. ఈ పనులను రెండేండ్లలో పూర్తి చేయాల్సి ఉంది. ప్రధానంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు తీవ్ర జాప్యం చేయడం ఈ ఆర్‌ఓబీ నిర్మాణానికి ప్రతిబంధకంగా మారింది. ఈ సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్టు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అంటున్నారు. ఆర్‌ఓబీ నగరానికి నడిఒడ్డున ఉండటంతో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడి నగరవాసులకు ఇబ్బందికరంగా మారింది. కాబట్టి బ్రిడ్జి త్వరగా నిర్మించి వాహనదారుల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. కాజీపేట-బల్లార్ష రైల్వేలైన్ మీదుగా 1970లో నిర్మించిన ప్రస్తుత ఫాతిమానగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నగరంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీకనుగుణంగా లేదు. నాటి జనాభాతో పోల్చితే గ్రేటర్ వరంగల్ నగర జనాభా పెరిగింది. వాహనాలు పెరిగి తీవ్ర ట్రాఫిక్ రద్దీతో నగరవాసులు సతమతమవుతున్నారు. దాంతో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా మరోరైల్ ఓవర్ బ్రిడ్జిని (ఆర్‌ఓబీ) నిర్మించడానికి రూ.78కోట్లతో నాటి సీఎం కేసీఆర్ 2017 అక్టోబర్ 22న శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణాన్ని డిసెంబర్ 31, 2021లో పూర్తి చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు పూర్తికాలేదు. పలు సందర్భాల్లో ప్రస్తుతం ఉన్న ఆర్‌ఓబీపై ప్రమాదం జరిగితే రెండువైపులా ట్రాఫిక్‌కు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుంది.

అత్యంత పొడవైన ఆర్‌ఓబీ

జాతీయ రహదారి 163 మీద హన్మకొండ-కాజీపేట మధ్య ఫాతిమానగర్ వద్ద నిర్మిస్తున్న ఆర్‌ఓబీ అత్యంత పొడవైనదని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. ఈ ఆర్‌ఓబీలో రైల్వే ట్రాక్ మీద వినియోగించనున్న గడ్డర్స్ బరువు 800 టన్నులు, 12 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఆర్అండ్‌బీ హన్మకొండ జిల్లా అధికారులు రెండు వైపులా, ట్రాక్‌పై మినహా నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ గడ్డర్స్‌ను ఆర్‌ఓబీలో వినియోగించడానికి ఇంత భారీ బరువును ఆపగలిగేలా స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసి రెండు భారీ క్రేన్‌లతో అమర్చాల్సి ఉంటుంది. ఇప్పటికే ఫాతిమానగర్ సెయింట్ గాబ్రియేల్స్ హైస్కూల్ మైదానానికి రెండు గడ్డర్స్ చేరుకున్నట్టు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. హైదరాబాద్

రైల్వే అధికారుల జాప్యం

గడ్డర్స్ నిర్మాణంలో వినియోగించే మెటీరియల్, దాని డిజైనింగ్, తయారీ విధానాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సందర్శించి ధ్రువీకరించడంలోనే తీవ్ర జాప్యం జరిగింది. 4ఏండ్లుగా రైల్వే ట్రాక్‌పై 150మీటర్ల మేరకు పనులు నిలిచిపోయాయి. రైల్వే మంత్రిత్వ శాఖ మార్గదర్శక సూత్రాల మేరకు ఈ ఆర్‌ఓబీ నిర్మాణంలో భాగంగా ట్రాక్ మీదుగా బ్రిడ్జిలో చేసే నిర్మాణం యావత్తు రైల్వే అధికారుల పరిశీలనలో చేయాల్సి ఉంది. ఇందుకు వినియోగించే మెటీరియల్‌ను స్వయంగా రైల్వే ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలి. ఇదే క్రమంలో ఆర్‌ఓబీకి వినియోగించే గడ్డర్స్ డిజైనింగ్, నిర్మాణాన్ని తయారీ కేంద్రం వద్దకు స్వయంగా వెళ్లి పరిశీలించి నాణ్యతను ధ్రువీకరించాకే గడ్డర్స్‌ను ప్రతిపాదిత ఆర్‌ఓబీ స్థలానికి తరలిస్తారు. కాగా, ఈ విషయాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఈ పనుల్లో వేగం పెరగకపోవడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఆర్‌ఓబీలు పెద్ద సంఖ్యలో ఉండడం వల్ల రైల్వే అధికారులు సకాలంలో పర్యవేక్షణ, పరిశీలన పూర్తి చేసి ధ్రువీకరించలేక పోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మార్చిలోపు పూర్తి

2025 మార్చిలోపు ఫాతిమానగర్ ఆర్‌ఓబీ పనులు పూర్తి కానున్నాయి. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జరగాల్సిన పనులు పూర్తి చేశాం. దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైల్వే ట్రాక్‌పై ఆర్‌ఓబీలో వినియోగించే గడ్డర్స్ నిర్మాణంలో పూర్తిగా రైల్వే అధికారుల పరిశీలన, నిర్ధారణ చేసి ధ్రువీకరించిన తరువాతే పనులు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే రెండు గడ్డర్స్ ఫాతిమా నగర్‌కు చేరుకున్నాయి. వచ్చే మార్చిలోపు నిర్మాణం పూర్తవు తుంది.



పి. సురేష్‌బాబు, ఆర్అండ్‌బీ ఈఈ, హన్మకొండ

ఆరు కాదు.. మరెన్నో..

తొలి ఏడాదిలోనే మార్పునకు శ్రీకారం

- గ్యారంటీలకు మించిన ప్రజోపయోగ పనులు
- నిరంతరం సీఎం సమీక్షలు, సమావేశాలు
- రోజుకో వినూత్న ఆలోచనతో అడుగులేసిన ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



ఆరు నూరైంది.. మార్పు మొదలైంది. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నూటికి నూరు పాళ్లు నిలబెట్టుకుంది. తొలి ఏడాది లోనే సుస్థిర ప్రజాస్వామిక పాలనతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టింది. అధికారం చేపట్టిన తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణ సమ్మిళిత అభివద్ధికి నిరంతరం సమీక్షలు... సమావేశాలు నిర్వహించారు. కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలకే పరిమితం కాకుండా దాదాపు 160 వినూత్న కార్యక్రమాలను సర్కారు చేపట్టింది. ప్రజా సంక్షేమం... అభివద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రోజుకో వినూత్న ఆలోచనతో ముందుకు పోతున్నారు. పదేండ్ల విధ్వంసపు ఆనవాళ్లను చెరిపేసి తెలంగాణ పునఃవైభవాన్ని కొనసాగిస్తూనే.. అన్ని రంగాల్లో రాష్ట్ర సమగ్ర అభివద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. తెలంగాణను 'ది ఫ్యూచర్ స్టేట్‌గా' హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం తొలి ఏడాదిలోనే ఫలితాలను సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. తొలి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలతో ప్రజా ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చింది. ఫలితంగా రాష్ట్రంలో నిరుద్యోగిత శాతం తగ్గుముఖం పట్టడం విశేషం. జాతీయ స్థాయిలో కేంద్ర గణాంక శాఖ నిర్వహించిన లేబర్ ఫోర్స్ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది 2023 జులై నుంచి సెప్టెంబర్ వరకు నిరుద్యోగ రేటు 22.9 శాతం ఉంటే, ఈ ఏడాది 2024 జులై నుంచి సెప్టెంబర్ వరకు 18.1 శాతానికి చేరింది. విడుదల చేసిన ఈ వానాకాలంలో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలబడింది. 67 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తే, 153 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి కావటం విశేషం. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశమంతా ఆకర్షించింది. దేశాభివద్ధిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తుందని ఇటీవలే కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్(సీఐఐ) వెల్లడించింది. జీఎస్డీపీ వద్ధిలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ టాప్లో ఉందనీ, ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ దాదాపు రూ.15.52 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. ప్రజాపాలన విజయోత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు గత ఏడాది డిసెంబర్ నుంచి ప్రభుత్వం చేపట్టిన 160 వివిధ అభివద్ధి, సంక్షేమ వినూత్న పథకాలన్నీ వేటికవే ప్రత్యేకతను చాటుకున్నాయి.

శైలజ కుటుంబానికి రూ.2 లక్షల విరాళం

- యువతకు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మోసం
- హామీల అమలుపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి : ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారం తిని శైలజ మరణించడం బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. త్వరలో వాంకిడిలో పర్యటించి శైలజ కుటుంబ సభ్యులను పరామర్శిస్తానని చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన తెలంగాణ జాగృతి నాయకులతో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..యువవికాసం కింద ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యాజ్యోతుల పథకం కింద ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తిచేసిన ఎస్సీ,ఎస్టీ యువతకు ఇస్తామన్న రూ.5 లక్షల హామీలు ఏమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.3 లక్షల లోపు ఆదాయమున్న బీసీలకు వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తామని హామీ ఏమైందని నిలదీశారు. ఉద్యోగ నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకిలెక్కలు చెబుతున్నదని విమర్శించారు. మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి చెల్లిస్తారో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలన్నారు. లీటర్ పెట్రోల్ రూ.40 కే ఇస్తామన్న హామీ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. బూటకపు హామీలతో తెలంగాణ యువతను రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. హామీల కోసం కాంగ్రెస్ నేతలను గట్టిగా ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

- సూసైడ్ నోట్ లభ్యం

నవతెలంగాణ-దుండిగల్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాల హాస్టల్లో ఓ విద్యార్థిని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా మైలారం కొత్త తాండాకు చెందిన బలరాంకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె శ్రావణి(18) దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో ఇంజినీరింగ్ మొదట సంవత్సరం చదువుతూ కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. శుక్రవారం ఉదయం ఆమె తనకు కడుపు నొప్పి వస్తోందంటూ తోటి విద్యార్థినులకు చెప్పింది. వారు క్లాసులకు వెళ్లగా శ్రావణి గదిలోనే పడుకుంది.

మధ్యాహ్నం క్లాస్ నుంచి తోటి విద్యార్థినులు వచ్చేసరికే రూమ్‌కు లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. తలుపు కొట్టినా తెరవకపోవడంతో కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి తలుపు తెరవగా శ్రావణి ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించడంతో వెంటనే దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి విద్యార్థిని మృతదేహాన్ని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. "కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నా అమ్మా నన్ను క్షమించు" అని ఆమె రాసిన సూసైడ్ నోట్ లభించినట్టు సీఐ సతీష్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల ముందు కుటుంబ సభ్యుల ధర్నా

విద్యార్థిని కుటుంబ సభ్యులు కళాశాల వద్దకు చేరుకుని ధర్నా చేశారు. తమ అమ్మాయి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, రాత్రి తమతో ఫోన్‌లో మాట్లాడిందని అన్నారు. కళాశాల నిర్లక్ష్యం వల్లే ఆమె ఆత్మహత్య చేసుకున్నదని ఆరోపించారు. తాము రాకముందే మృతదేహాన్ని వారి ఆస్పత్రికే తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అక్కడ కుర్చీలను విరగ్గొట్టారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

తెలంగాణ సర్కారుకు ఫైన్

- రూ. 1 లక్ష జరిమానా విధించిన సుప్రీంకోర్టు
- ఏఓవీఎన్ స్కీంలో ఒక విద్యార్థి స్కాలర్‌షిప్ కేసులో తీర్పు
- రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్టు వెల్లడి



న్యూఢిల్లీ : తెలంగాణ సర్కారుకు సర్వోన్నత న్యాయస్థానం రూ.1 లక్ష ఫైన్ వేసింది. రెండు వారాల్లో ఈ ఫైన్‌ను చెల్లించాలని స్పష్టం చేసింది. ఒకవేళ చెల్లించకపోతే రికవరీ కోసం కోర్టు రిజిష్టరీ తగిన నిర్ణయాలు తీసుకుంటుందని హెచ్చరించింది. తెలంగాణకు చెందిన ఒక విద్యార్థి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి(ఏఓవీఎన్) స్కీం కింద స్కాలర్ షిప్ కోసం 2013లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే, విద్యార్థి తండ్రి ఏడాది ఆదాయం రూ.2 లక్షలు మించి ఉందన్న కారణంతో దరఖాస్తును తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ విద్యార్థి తండ్రి గంటా వెంకట నరహరి హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ అనంతరం... పిటిషనర్‌కు రూ.10 లక్షల స్కాలర్ షిప్ ఇవ్వాలని 2023లో హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే, విద్యార్థి తండ్రి ఏడాది ఆదాయం ఎంతో మరోసారి తెలపాలని స్థానిక కలెక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలా ఉండగా, పిటిషనర్ ఆదాయ వివరాలతో 161 రోజుల తర్వాత హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. ఆలస్యమైందన్న వాదనలతో ప్రభుత్వ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ... అక్టోబర్ 19న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ శుక్రవారం జస్టిస్ జెపి పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి 161 రోజుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1 లక్ష జరిమానా విధించింది. ఈ విషయంలో హైకోర్టులు హేతుబద్ధంగా ఇచ్చిన తీర్పులపై రాష్ట్రప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించవద్దన్న ఉద్దేశంతో ఈ జరిమానా విధిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రెండు వారాల్లో జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ, పిటిషన్ ను కొట్టివేసింది.

తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు

- ఏపీకి ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

న్యూఢిల్లీ : తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలను కేంద్రం కేటాయించింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలను కేటాయించింది. ఈ మేరకు శుక్రవారం ప్రధాని మోడీ అధ్యక్షత కేంద్ర మంత్రి వర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశంలోని 19 రాష్ట్రాల్లో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాలకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో ఏడు నవోదయాలు ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణలో జగిత్యాల, నిజమాబాద్, కొత్తగూడెం భద్రాద్రి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబుబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేటలో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో 28 కొత్త నవోదయాలను ఏర్పాటు చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్(8), అసోం (6), మణిపూర్ (3), కర్ణాటక (1), మహారాష్ట్ర (1), పశ్చిమ బెంగాల్ (2) రాష్ట్రాలలో ఈ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేస్తారు. మొత్తం ఈ 28 నవోదయ విద్యాలయాలకు ఏర్పాటుకు 2024-25 నుంచి 2028-29 మధ్య రూ. 2,359.82 కోట్లు ఖర్చు చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి, వలసపల్లె (చిత్తూరు జిల్లా, మదనపల్లె మండలం), పాలసముంద్రం (శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం), తాళ్లపల్లి (గుంటురు జిల్లా మాచర్ల మండలం), నందిగామ (కష్టా జిల్లా), రొంపిచర్ల (గుంటూరు జిల్లా నరసరావుపేట డివిజన్), నూజివీడ్ (ఏలూరు జిల్లా), ఢోన్ (నంద్యాల)లో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు.

ఏపీతో పాటు అరుణాచల్‌ప్రదేశ్ (1), అసోం (1), ఛత్తీస్‌గఢ్ (4), గుజరాత్ (3), హిమాచల్‌ప్రదేశ్ (4), జమ్ముకాశ్మీర్ (13), జార్ఖండ్ (2), కర్ణాటక (3), కేరళ (1), మధ్యప్రదేశ్ (11), మహారాష్ట్ర (3), ఢిల్లీ (1), ఒడిశా (8), రాజస్థాన్ (9), తమిళనాడు (2), త్రిపుర (2), ఉత్తరప్రదేశ్ (3), ఉత్తరాఖండ్ (4) రాష్ట్రాల్లో కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించనున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో కెవి శివమొగ్గలో కేంద్రీయ విద్యాలయాన్ని విస్తరణకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మొత్తం ఈ 86 కేంద్రీయ విద్యాలయాలకు ఏర్పాటుకు 2025-26 నుంచి ఎనిమిదేండ్లలో రూ. 5,872.08 కోట్లు ఖర్చు చేయనున్నారు.

ఢిల్లీ మెట్రో నాలుగో విడత ప్రాజెక్టుకు ఆమోదం

ఢిల్లీ మెట్రో నాలుగో విడత ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రిథాలా నుంచి కుండ్లీ వరకు 26.468 కిలో మీటర్ల మేర ఈ మెట్రో ప్రాజెక్టు నిర్మిస్తారు. దేశ రాజధాని, పొరుగున ఉన్న హర్యానా మధ్య కనెక్టివిటీని మరింత మెరుగుపరుస్తుందని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తి వ్యయం రూ.6,230 కోట్లతో ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) అమలు చేస్తుంది. ఈ వ్యయాన్ని కేంద్రం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ), ఢిల్లీ ప్రభుత్వం 5050 నిష్పత్తిలో భరిస్తాయి.



అమెరికాలో భారీ భూకంపం

- కంపించిన కాలిఫోర్నియా
- ఫెర్న్‌డెల్ కేంద్రంగా విపత్తు
- రిక్టర్‌స్కేల్‌పై 7 గా నమోదు
- సునామీ హెచ్చరికలు జారీ.. ఉపసంహరణ

కాలిఫోర్నియా : అమెరికాలోని కాలిఫోర్నియా తీర ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. అమెరికా కాలమానం ప్రకారం.. గురువారం ఉదయం 10.44 గంటలకు ఈ ప్రకృతి విపత్తు చోటు చేసుకున్నది. భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై ఏడుగా నమోదైంది. ఫెర్న్‌డెల్ పట్టణంలో భూకంప కేంద్రం నమోదయినట్టు అమెరికా జియోగ్రఫికల్ సర్వే విభాగం వెల్లడించింది. భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత కాసేపటికే అధికారులు దానిని ఉపసంహరించుకున్నారు. భూకంప ప్రభావంతో పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో శక్తిమంతమైన ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే, దీని ప్రభావంతో ఏర్పడిన ప్రాణ, ఆస్తి నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఉత్తర దిశలో వచ్చిన భూ ప్రకంపనలు దక్షిణ ప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో వరకు వచ్చాయంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు. భూకంపంతో భవనాల్లోని ప్రజలు ఆందోళనతో భయభ్రాంతులకు లోనయ్యారు. భూకంపం ఆగిన తర్వాత కూడా ప్రకంపనలు వచ్చాయి.

రేవతి కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం

- సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మృతురాలు
- 20 ఏండ్లలో ఎన్నడూ జరగలేదు. అల్లు అర్జున్



హైదరాబాద్: 'పుష్ప 2' ప్రీమియర్ వేళ హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై అల్లు అర్జున్ స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు.

"మేం 'పుష్ప 2' ప్రీమియర్ షోకి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు వెళ్లాం. తొక్కిసలాటలో కొందరికి దెబ్బలు తగిలాయని తర్వాత తెలిసింది. ఇద్దరు పిల్లల తల్లి రేవతి చనిపోయారని తెలియగానే చిత్ర బృందమంతా షాక్‌కు గురయ్యాం. థియేటర్‌కు వెళ్లి అభిమానులతో కలిసి సినిమా చూడడమనేది గత 20 ఏండ్లుగా నాకు ఆనవాయితీగా వస్తోంది. ఇన్నేళ్లలో ఎప్పుడూ ఏం జరగలేదు. ఊహించని ఈ ఘటన మమ్మల్ని ఎంతగానో కలచివేసింది. చిత్ర విజయోత్సవాలు నిర్వహించలేదు. ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయడానికే మేం సినిమాలు చేస్తుంటాం.

అలాంటి థియేటర్ వద్ద అలా జరగడం బాధగా ఉంది. రేవతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. మేం ఏం చేసినా.. ఎంత మాట్లాడినా ఆమె లేని లోటును తీర్చలేనిది. వారి కుటుంబానికి నేనున్నా. నా తరఫున రూ.25 లక్షలు సాయం ఇవ్వాలని నిర్ణయించుకున్నా. చికిత్స ఖర్చులూ భరిస్తాం. ఇలాంటి ఊహించని సంఘటనలు జరిగినప్పుడు మాకూ ఉత్సాహం ఉండదు. మీకు వినోదాన్ని పంచాలన్నదే మా ప్రయత్నం. సినిమాలు చూసేందుకు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండండి. క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లండి" అని విజ్ఞప్తి చేశారు.

ఎల్బీనగర్ ఏసీపీకి మధుయాష్కీ గౌడ్ పరామర్శ

నవతెలంగాణ-హాయత్ నగర్



అనారోగ్యం కారణంగా ఎల్బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ హాస్పిటల్‌కు చేరుకొని ఏసీపీని పరామర్శించారు. తర్వాత ఏసీపీ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆయన వెంట వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి ఉన్నారు.

రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన : అరవింద్ శర్మ

నవతెలంగాణ - దిల్‌సుఖ్ నగర్



రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ధ్వజమెత్తారు. భారత రత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహాలకు శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలను ప్రభుత్వం అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికే ప్రమాదం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రామాచారి, కొంద్రు శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, జై శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, మచ్చంతల జగన్, బాలుశ్రీ, పి. శంకర్, నిరంజన్, శివ నాయక్, శ్రీకాంత్ గౌడ్, బండారి మల్లే, మమ్ము తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని సంబురాలు : ఈటల



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఏడాదిలో ఏం సాధించిందని కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు చేసుకుంటుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై సరూర్ నగర్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈటల శుక్రవారం ఆ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తెలంగాణ కోసం ఏమి చేయలేదు అని మండిపడ్డారు. తెలంగాణలో ఈ రెండు పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో తాము ఇంకాస్త సర్దుకుని ఉండి ఉంటే బీజేపీకి మరో నాలుగు సీట్లు వచ్చేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము ప్రధాని మోడీ వద్దకు వెళ్లి రాష్ట్రానికి ప్రాజెక్టులు ఎలా తీసుకురావాలి, ఎలా బాగుచేసుకోవాలని ప్రయత్నిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఏంటని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి, అవివేకానికి నిదర్శనమని అన్నారు. సీఎం అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలోనే ప్రజల మద్దతు విశ్వాసం కోల్పోయిందన్నారు. ఏం సాధించాడని రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి స్థాయిని మరిచి చిల్లర బాషా వాడుతున్నారని మండిపడ్డారు. ఈ దఫా తెలంగాణ గడ్డపై నూటికి నూరు శాతం జెండా ఎగురబోతున్నదని రాష్ట్ర నేతలతో ప్రధాని మోడీ చెప్పారని ఈటల గుర్తు చేశారు. రేపటి సభను విజయవంతం చేయాలని పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే రేపటి ఆటోడ్రైవర్ల బంద్‌కు బీజేపీ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, అందెల శ్రీరాములు, ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజల్ మున్సిపాలిటీలో 1, 8, 13, 15, 17, 19 వార్డుల్లో 2 కోట్ల 64 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. తర్వాత పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేసిన వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మెన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్మెన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కౌన్సిలర్లు స్వాతి అమరేందర్ రెడ్డి, కవిత శేఖర్ గౌడ్, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కమిషనర్ అమరేంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం కబ్జాను నిరసిస్తూ ధర్నా



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనప్రియ మహా నగర్ 7వ బ్లాక్‌లో పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేయడాన్ని నిరసిస్తూ.. 31వ డివిజన్ కార్పొరేటర్ కొంతం విజయలక్ష్మి రాజ్ మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనప్రియ మహానగర్‌లో ప్రజలందరికీ చెందాల్సిన పార్కింగ్ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అందుకే మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశానని తెలి పారు. మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తే తప్ప అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు. కొంత సమయం తర్వాత కమిషనర్ స్పందించి అక్రమంగా నిర్మాణం చేసిన నిర్మాణాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. వెంటనే ఆ పార్కింగ్ స్థలంలో అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించారని తెలిపారు.



శ్రీ వంశీధర్ స్కూల్ దాతృత్వం



- పాఠశాల చైర్మెన్ కంకణాల కృష్ణారెడ్డి
- రూ.5,17,519 విరాళాన్ని అందజేసిన స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ - బడంగ్ పేట్

నాదర్‌గుల్ గ్రామంలోని శ్రీ వంశీధర్ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం సమిష్టిగా నడుంబిగించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల సహాయార్థం 5,17,519 రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించి.. తమ మానవతా హృదయంతో దాతృత్వాన్ని చాటుకున్నారని పాఠశాల చైర్మెన్ కంకణాల కృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నాదర్‌గుల్ గ్రామంలోని శ్రీ వంశీధర్ హై స్కూల్ చైర్మెన్ కంకణాల కృష్ణారెడ్డి శుక్రవారం విరాళ చెక్కును స్థానిక లెప్రసీ ప్రతినిధి బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లుగా శ్రీ వంశీధర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం పేద విద్యార్థులు, అనాథ బాలబాలికలు, వయోవృద్ధులు, అనాథలు, వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. మానవతా హృదయంతో సేవ చేయడంతో పలువురి ప్రశంసలు అందుకుంటుందన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను విద్యార్థులకు బోధిస్తున్నామని అన్నారు. శ్రీ వంశీధర్ స్కూల్ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా లెప్రసీ, ఎయిడ్స్ మహమ్మారి వ్యాధిగ్రస్తులకు వైద్య సహాయం కోసం తమ వంతుగా ఆర్థిక సాయం అందించామని అన్నారు. ఇంత పెద్ద విరాళాన్ని సేకరించిన పిల్లలందర్నీ మనస్ఫూర్తిగా అభినందించారు. అనంతరం లెప్రసీ ప్రతినిధి అరుణ్ మాట్లాడుతూ.. ఇది చాలా పెద్ద సహాయమని, పిల్లలు ఇంత విరాళం సేకరించడం తమకు ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందన్నారు. విరాళాలు ఇవ్వడంలో ఉన్న గొప్పదనాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పడంలో పాఠశాల సిబ్బంది పాత్ర స్పష్టమవుతుందన్నారు. పాఠశాల యాజమాన్యానికి, సిబ్బందికి, ముఖ్యంగా విరాళాలు సేకరించిన విద్యార్థులందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ డాక్టర్ గోదాలక్ష్మి, ప్రిన్సిపల్ గోపాల కృష్ణ, ఏట మధుసూదన్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వమానవాళి వెలుగు దీపం అంబేద్కర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, మేధావి, రాజీపడని పోరాట యోధుడు అంబేద్కర్ అని అన్నారు. మహోన్నత వ్యక్తి సమాజం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఉత్తముడు, అన్ని వర్గాల ప్రజలు అభిమానించి గౌరవించే వ్యక్తులలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక్కరు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సీపీఐ వనస్థలిపురం డివిజన్ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, హయత్ నగర్ డివిజన్ కార్యదర్శి సక్రు నాయక్, సీపీఐ నాయకులు నాగరాజు, చెంది వెంకట్ కృష్ణ, అరుణ్ కుమార్ గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -ఎల్బీనగర్



డాక్టర్ బాబాసాహెబ్ 68 వర్ధంతి సందర్భంగా హస్తినాపురం డివిజన్ రోషన్ దౌల్లా బస్తీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి సుధాకర్ మాదిగ హాజరయ్యారు. తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ ఫలాలను జనాభా తమాషా ప్రకారం సమానంగా పంచుకోవాలని అన్నారు. 72 సంవత్సరాలు రిజర్వేషన్ ఫలాలు క్రింది వర్గాలకు అందకుండా అనుభవించిన మీతో కలిసే ప్రసక్తే లేదని, మీలో సమానత్వం కోరే వాళ్లైతే ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీలకు మద్దతు తెలిపి మాలలు కలిసి రావాలి అన్నారు. రాబోయే రోజుల్లో రాజాధికారంలో కలిసి ప్రయాణిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బస్తీ అధ్యక్షులు మౌలాలి మాదిగ, నియోజకవర్గ కార్యదర్శి ప్రకాష్ మాదిగ, అడివి మాదిగ, నరేష్ మాదిగ, బిక్షపతి మాదిగ, బీసీ నాయకుల రవి, శివ, యాదగిరి, మున్సిపల్ సిబ్బంది శీను యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం), కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగిస్తూ సామాజిక అసమానతల పట్ల నిరంతరం ఉద్యమించాలని, ప్రధానంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. కుల నిర్మూలన, వివక్షతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం. సత్యనారాయణ, ఐ. భాస్కర్, జే. ఆశీర్వాదం, ఐ. కృష్ణ, పి. శ్రీనివాస్, బడుగు మాల్యాద్రి కొంచెం వెంకటకృష్ణ, నక్కల్ల యాదగిరి, నిమ్మ లక్ష్మయ్య, మురళి, శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎల్బీనగర్ కామినేని వద్ద ఉన్న విగ్రహానికి, హయత్ నగర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ మోహన్ గౌడ్, దళిత సంఘాల నేతలు, వడ్డెర సంఘం నేతలు, సీపీఐ నేతలు, బీసీ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రజా సంఘాల నాయకులు దాసరి బాబు, రఘు, రాజలింగం, బాలకృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



విశ్వ మానవాళికి వెలుగు దీపం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్ మున్సిపాలిటీలో బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పసుమముల గ్రామంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అధ్యక్షుడు ఏల రాంబాబు, మాజీ ఎంపీటీసీ సర్పల్లి నర్సింగరావు, నాయకులు సంఘీ బిక్షపతి, బందం శ్రీనివాస్, రామస్వామి, ఏల శ్రీనివాస్, ఎల రాజు, నాగేశ్వరరావు, పెరక శ్రీధర్, ఏల జంగయ్య, రాకేష్, ఎల మధు, దర్శనం జంగయ్య తదితరులు ఉన్నారు.

రావినారాయణ రెడ్డి కాలనీలో..



కుంట్లూర్ రావి నారాయణ రెడ్డి కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి, కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి నాయకులు అజ్మీర్ హరిసింగ్, కాటి అరుణ,తగిలి మధు, యేశాల నర్సింహా, దాసరి ప్రసాద్, పొన్నాల యాదగిరి, నారాయణ రెడ్డి, మరియు సుజాత, చందన, నిరంజన్ వీరేష్, వినోద్, సైదులు ముదిరాజ్, గణేష్, భాను మోహన్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - హస్తినాపురం

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హస్తినాపురం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ కాలనీలో ఉన్న ఆయన



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ సీఐ నాగరాజు, ఎస్ఐ సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద జయన్న, జైపాల్, లక్ష్మన్న శ్రీనివాస్, దేవా, బలరాం, నరసింహ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివి : దెంది శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను హస్తినాపురం డివిజన్ సెంట్రల్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ



దేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు, వెలకట్టలేనివని, వారి త్యాగం ఎంతో గొప్పదని కొనియాడారు. పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నా అంబేద్కర్ తన లక్ష్య సాధనలో సఫలీకృతుడయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింహా, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, షకీర్, పరమేశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సాయి రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ డెడ్‌తో మహిళ మృతి

అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-హయత్‌నగర్



అనుకోని రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్‌తో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందింది. మృతురాలి అవయవాలను ఆమె కుంటుంబ సభ్యులు దానం చేసి సమాజంలో చాలా మందికి స్ఫూర్తి దాయకంగా నిలిచారు. వివరాలిలా ఉన్నాయి... వనస్థలిపురానికి చెందిన విజిత(55) కొత్తపేట చౌరస్తాలో ఈ నెల 5న రోడ్డుదాటేక్రమంలో లైసెన్స్ లేకుండా బైక్‌పై వేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తు వచ్చిన ఓ యువకుడి ఢీ కొట్టాడు. దీంతో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న విజితకు బ్రెయిన్ డెడ్ అయినట్లు మరుసటి రోజు 6న డాక్టర్లు నిర్ధారించారు. దీంతో అవయవదానం చేసేందుకు విజిత భర్త ఇంద్రకంటి సుధాకర్ రెడ్డి అంగీకరించడంతో ఆస్పత్రి వైద్యులు జీవన్ దాన్ ట్రస్టుకు సమాచారం ఇవ్వగా విజిత అవయవాలు సేకరించారు. విజిత నుండి సేకరించిన కళ్ళు, కాలేయం, గుండె, కిడ్నీలు నలుగురికి కొత్తజీవితాన్ని ఇవ్వనున్నాయని జీవన్ డాన్ నిర్వాహకులు తెలిపారు. విజిత అంత్యక్రియలు స్వగ్రామం అయిన చిన్న అరిశర్లపల్లిలో శనివారం జరగనున్నాయి.

ప్రజాధనం వృధా చేయడమే విజయోత్సవాలా..?

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏం సాధించారని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తోందని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సాయి బాబా తెలిపారు. అధికారమే పరమావధిగా పెట్టుకుని అమలుకు నోచుకోని అసాధ్యమైన హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఆరు హామీలు అంటూ ప్రచార ఆర్భాటాలు చేసి అధికారంలోకి రాగానే హామీలను అటకెక్కించి, నేడు ప్రజా విజయోత్సవాల పేరిట ప్రజాధనం వృధా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని, ప్రతి మహిళకు 2500 రూపాయల భృతి కల్పిస్తామంటూ ప్రచారం చేసి ప్రజల్ని మోసం చేసిన ప్రభుత్వం ప్రజాపాలన అంటూ విజయోత్సవ ర్యాలీలు ఆర్భాటాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కులగణన పేరుతో సర్వే పూర్తయిందంటూ చేతులు దులుపుకుందన్నారు. కులగణన సర్వే నిర్వహించిన కాగితాలు తార్నాక సమీపంలో రోడ్డుపై చల్లాచెదురుగా పడిపోయినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజగౌడ్, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేశపావుల వినోద్ కుమార్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేశపావుల వినోద్ కుమార్ గెలుపొందారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్త ఎన్నికల్లో భాగంగా ఘట్‌కేసర్ మండలానికి నిర్వహించిన ఎన్నికల్లో చౌదరిగుడకు చెందిన కేశపావుల వినోద్ కుమార్, ఘట్‌కేసర్‌కు చెందిన కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డిలు పోటీ చేయగా కేశపావుల వినోద్ కుమార్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నాయకులు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ముచేయకుండా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహారంతో పిల్లల్లో మంచి ఆరోగ్యం

- సీడీపీఓ శారద



నవతెలంగాణ-శామీర్ పేట

పోషకాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదలతో పాటు మంచి ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ శారద అన్నారు. శుక్రవారం మూఢుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ శారద ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పోషకాహారం పై గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రేణుక, ఏ ఎన్ ఎం నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

10 నెలల అంగన్వాడి స్కూల్ కిరాయిని వెంటనే ఇవ్వాలి

- తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు బి శోభారాణి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్ పది నెలల కిరాయిని వెంటనే ఇవ్వాలని కోరుతూ.. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీఓను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వం పది నెలల కిరాయి ఇవ్వకుండా.. అంగన్వాడీ స్కూలు ఎలా నడపాలని ప్రశ్నించారు. అంగన్వాడి టీచర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లు, కూరగాయ బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మంచు రాణి, రమ, కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



- కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ, శిల్పనగర్ కాలనీకి చెందిన రమణమ్మ సీఎం రిలీఫ్ పండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ. 60 వేలు మంజూరు కావడంతో లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్‌ను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

హెూలిమేరి కళాశాలలో జాతీయ సెమినార్



నవతెలంగాణ-కీసర

బోగారం గ్రామంలోని హెూలిమెరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఐసీఎస్ఎస్ఆర్ ప్రయోజిత రెండు రోజుల జాతీయ సెమినార్ ఆన్ ది ఎథిక్స్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ సామాజిక చిక్కులను అన్వేషించడం సబ్జెక్ట్‌పై శుక్రవారం ప్రారంభించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ స్పాన్సర్ చేసిన 2 రోజుల జాతీయ సెమినార్‌కు మొదటి రోజు హైదరాబాద్‌లోని జెనెసిస్ రీసెర్చ్ ల్యాబ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. శ్రీరామ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ల్యాబ్ నుండి ల్యాప్‌టాప్ వరకు ఇంపాక్ట్ ఆన్ సైంటిఫిక్ రైటింగ్ అనే అంశంపై ,సెషన్ టాపిక్ ట్రెండ్‌లు ,యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ డైరెక్టర్, ఈసీఈ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ డాక్టర్. పి.నవీన్ కుమార్ అందించిన ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలు, నిర్వహణ కోసం , ఇంజినీరింగ్, ఓయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ జేబీవీ సుబ్రహ్మణ్యం, కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకట రమణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కన్వీనర్ ప్రొఫెసర్ డేవిడ్ సోలమన్ రాజు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్లు వాడడం కాదు.. స్మార్ట్ ఆలోచనలతో ముందుకు సాగాలి..

- సి.బి.ఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో ప్రతి విద్యార్థి పాజిటివ్ ఆలోచనలను పెంపొందించుకోవాలని మాజీ అడిషనల్ డీజీపీ, సీబీఐ జాయింట్ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సింగాపూర్ టౌన్ షిప్ బిసైడ్ గ్యాలక్సీ టవర్ ఎదురుగా ఏసీఈ గ్రౌండ్‌లో మేడిపల్లి సెజ్ పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఫోన్లు స్మార్ట్ అవకూడదు పిల్లలు స్మార్ట్ అవ్వాలని, పిల్లలు చిత్తశుద్ధితో అనుకుంటే అసాధ్యమైనది ఏదిలేదని, విజయాలు సాధించిన వారినే ఎప్పటి గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత మిట్టపల్లి సురేష్ గుప్తా, పాఠశాల డైరెక్టర్ రోహిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ చైత్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కమిషనర్ పర్యటన



- విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి కార్పోరేట్ స్కూళ్ళకు దీటుగా తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ జీ.రామలింగం అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కృషిలో భాగంగా శుక్రవారం కమిషనర్ బోడుప్పల్‌లోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, వంటశాల, బాత్ రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల పర్యవేక్షణ అధికారిగా ప్రభుత్వ పాఠశాల్లో అందుతున్న సౌకర్యాలు అలాగే సమస్యలను తెలుసుకోవడానికి గాను కార్పొరేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలను సందర్శించినట్టు తెలిపారు. ఇక నుండి క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శిస్తామని అన్నారు.

ప్రజల కోసమే అభివృద్ధి పనులు చేపడుతున్నాం

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

ప్రజలకోసమే అభివృద్ధి పనులు చేపడుతున్నామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం. 5 లో బౌద్ధ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.8 లక్షలతో చేపట్టుతున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణానికి చైర్మెన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నమరాజు లావణ్య శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మెమోలిస్తే భయపడేది లేదు

- మెడికల్ అధికారులు పద్ధతి మార్చుకోవాలి
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశాలకు మెమోలిస్తే భయపడేది లేదని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ అన్నారు. కుషాయిగూడ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆశాలకు మెమోలివ్వడం సరికాదనీ, మెడికల్ ఆఫీసర్లు పద్ధతి మార్చుకోకపోతే సీఐటీయూ, ఆశాల కార్యకర్తల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. శుక్రవారం ఆశాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పీహెచ్‌సీల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఇటీవల ధర్నా నిర్వహించారనీ, అందులో భాగంగా కుషాయిగూడ పీహెచ్‌సీలో కూడా ధర్నా చేపడితే ఇక్కడి మెడికల్ ఆఫీసర్ రమాదేవి ఆశాలకు మెమోలు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆశాలు పీహెచ్‌సీ ఎదుట ఎర్ర జెండాలు పట్టుకుని ఎందుకు ధర్నా చేశారనీ, ఆశా కార్యకర్తలను పిలిచి మెడికల్ ఆఫీసర్ మెమోలు జారీ చేయడం సరి కాదన్నారు. మెమోలు తీసుకోకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని మెడికల్ ఆఫీసర్ పాల్పడ్డారనీ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడే ఎందుకు మెమోలు జారీ చేశారో మెడికల్ ఆఫీసర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు ఇప్పటికే చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు పడుకుంటూ, తమ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. హక్కులు అడిగితే ఉద్యోగం నుంచి తీసేస్తామని అధికారులు బెదిరిస్తున్నారనీ, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో కార్మికులకు నిరసన తెలియజేసే హక్కు ఉందనే విషయాన్ని అధికారులు మర్చిపోయారా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మెడికల్ ఆఫీసర్ ఇచ్చిన మెమోలను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, లేనిపక్షంలో ఆశా కార్యకర్తలందరితో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడతామనీ, ఇందుకు కుషాయిగూడ మెడికల్ ఆఫీసర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, కోశాధికారి ఎం.ఉన్నికృష్ణ పీహెచ్‌సీల్లో ఉన్న ఆశా కార్మికులకు సీఐటీయూ కార్మికులు అండగా ఉంటారని హామీనిచ్చారు.



ప్రజా ప్రభుత్వ హయాంలోనే జవహర్ నగర్ అభివృద్ధి

- సుమారు రూ. 557 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ. 97.5 కోట్లతో వంద ఫీట్ల రోడ్డు.
- మేయర్, శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్





మేయర్ శాంతి కోటేష్ గౌడ్



డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ-జవహర్ నగర్

ప్రజా ప్రభుత్వ హయాంలో జవహర్ నగర్ అభివృద్ధిలో దూసుకుపోతుందని మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ అధికారం చేపట్టకా నగరంలో రూ.114 లక్షలతో 22 కాలనీలలో సీసీ రోడ్డు పనులు, 394 లక్షలతో 80 అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు, రూ. 10 లక్షలతో డ్రయినేజీ రిపేర్, బోర్ రిపేర్‌లు చేశామని, ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 39 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నగరానికి నాలుగు దిక్కులా హెచ్ఆర్‌డీసీఎల్ రూ. 97.5 కోట్ల నిధులతో వంద ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జవహర్ నగర్‌కు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో పనులు జరుగుతున్నాయని, దశల వారీగా మిగతా పనులు పూర్తి చేసామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్..

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో రైతుభరోసా, గహజ్యోతి పథకం, మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి పేద ప్రజలకు అండగా నిలిచే పథకాలతో పాటు జవహర్ నగర్ కు ప్రత్యేకంగా రూ. 205 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ. 25 కోట్ల తో మహిళ సమెక్య భవనం, 5 కోట్లతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలు అభివద్ధి పనులకు కేటాయించిన భూములను స్వాధీన పరుచుకొని వాటిలో పనులు కొనసాగిస్తామన్నారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎంతో మందికి ఎల్ఓసి, అందించామని తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





నవతెలంగాణ-కీసర

కీసర మండలంలోని నాగారం దమ్మాయిగూడా మున్సిపాలిటీలల్లో అంబేద్కర్ వర్ధంతిని కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్రాస్ యూనివర్సిటీలో ఐఐటి సీట్ సాధించిన కీసర గ్రామానికి చెందిన విద్యార్థి పూంద్రు భరత్‌కు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కౌన్సిలర్ పంగ హరిబాబు, మేడ్చల్ మార్కెట్ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, సీనియర్ నాయకులు మొరుగు ముత్యాలు, అడ్వకేట్ బోడ శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గం జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, రవీందర్, కుమార్, మహేందర్, పరమేష్, ఎలమయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ తూర్పు రమేష్..



జవహర్ నగర్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ తూర్పు రమేష్ అన్నారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఆయనను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ శుక్రవారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి సహకారాలను అందిస్తానని అన్నారు.

మేడ్చల్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

మేడ్చల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసిరేగడి 7వ వార్డులో కౌన్సిలర్ మారెపల్లి రాజకుమారి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్, బాసురేగడి గ్రామస్తులు జీడి బిక్షపతి, లడ్డానూరి భాస్కర్, జీడి ఆశీర్వాదం, దాట్ల అశోక్, ఉప్పుగల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44 పక్కనున్న అంబేద్కర్ విగ్రహానికి మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్, మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి, కౌన్సిలర్లు స్వామి యాదవ్, కౌడే మహేష్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ రాజీవ్ నగర్, కైలాసగిరి కాలనీలలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ నివాళులర్పించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహనీయుడు బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. ఆయన దేశ ప్రజలందరికీ ఆదర్శం అని, ఆయన ఆశయాల సాధించే దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. స్థానిక నాయకులు భూపతి అశోక్, కత్తుల రాజ్ కుమార్, జైపాల్, ఎల్లయ్య, బాలరాజు, నరహరి, సుమన్, కిస్టఫర్, సుధాకర్, బాలరాజు, బాల్ నరసింహ, జయరాజ్, జయపాల్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా : జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీ లోని అంబేద్కర్ విగ్రహలకు ఘన నివాళులు అర్పించిన జమ్మిగడ్డ జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు ఎస్.ఎ.రహీం, నర్సింహా చారి, శ్రీనివాస్, రవి నాయక్, దయానంద్, కొండల్, సుబ్రహ్మణ్యం, నాగేష్, రాంబాబు తదితరులు...





అంబేద్కర్ 68వ వర్ధంతి ..

ఘట్‌కేసర్: ఘట్కేసర్ మున్సిపల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతికి ముఖ్య అతిథులుగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌ఫర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు లివేముల మహేష్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం చైర్‌ఫర్సన్ మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని చెప్పారు. సహకార బ్యాంకు చైర్మెన్ సింగి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, కడుపొల్లా మల్లేష్, ఎస్.కె జహంగీర్, కుతాది రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మచెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా : కాప్రా డివిజన్ గాంధీనగర్ బస్టాప్ వద్ద అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్ఞానజ్యోతులు వెలిగించి ఘనంగా నివాళులర్పించిన గాంధీనగర్ వాసులు, వివిధ పార్టీల నాయకులు, గాంధీనగర్ వెల్ఫేర్, గాంధీనగర్ యూత్ అసోసియేషన్‌ల ప్రతినిధులు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు కురునెల్లి వెంకట్ మాట్లాడుతూ అంబేద్కర్ అమరజీవి అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, గాంధీనగర్ బస్తీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎన్ కుమార్, జి.భిక్షపతి, జి.బాలయ్య, రాంచందర్, జి.మల్లేష్, ఎస్ఎఫ్ఏ మంజుల పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి..

- దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మెన్ మేకల నగేష్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని ప్రగతి నగర్ కమాన్ చౌరస్తాలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా.. దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మెన్ మేకల నగేష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సభలో మేకల నగేష్ మాట్లాడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయన్నారు. మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని తెలిపారు. అంబేద్కర్‌ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ.. ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తద్వారా రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీరు, మేకల బాలకృష్ణ, యాదగిరి అమృతయ్య సన్నీ జలగం చంద్రయ్య, రామ నరసయ్య, బురికి రాములు, కురుమూర్తి, సాంబశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..


కూకట్‌పల్లిలో..

నవతెలంగాణ-కూకట్‌పల్లి

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, మూసాపేట్ వై జంక్షన్ దగ్గర ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లిలో..

సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది : కార్పొరేటర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు నివాళులర్పించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ కాలనీలో, స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్పొరేటర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు, అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిదని, అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని కోని యాడారు. కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేసీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించినం దున, అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా.. బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించడానికి వస్తుంటే రాకుండా హౌస్ అరెస్టులు చేయిస్తున్నాడు. దాన్నిబట్టి రేవంత్ రెడ్డికి అంబేద్కర్ మీద ఎంత గౌరవం ఉందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య, సీనియర్ నాయకులు ఆంజనేయులు, కొండలరావు, బాబు, రమేష్, విద్యాసాగర్, జగన్ పాల్గొన్నారు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్: ఎమ్మెల్యే ..

కుత్బుల్లాపూర్ : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కుత్బుల్లాపూర్‌లోని వారి నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి మనకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించిన మహా మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణే తమ ధ్యేయం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు రాజ్యాంగబద్ధంగా నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గృహ నిర్బంధం చేస్తూ.. రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్..

అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్‌కు నివాళి : కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీరు..

దుండిగల్: అట్టడుగు వర్గాల ఐక్యతలోని అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కేవీపీఎఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీర్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సాయి నగర్ ప్రగతినగర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నాగనిగళ్ళల బాలపీరు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు. మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని తెలిపారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. నేటి బీజేపీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల బాలకృష్ణ, సన్నీ, రాములు, యాదగిరి, కురుమూర్తి, జలగం చంద్రయ్య, రామ నరసయ్య, సాంబశివరెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.


దుండిగల్..

అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి: ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

జగద్గిరిగుట్ట : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్ స్టాప్‌లో అంబేద్కర్ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వి.గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కోసం దేశంలోని బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భారత పౌరులకు స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని చక్కని రాజ్యాంగాన్ని అందజేశారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ మనువాదులు ప్రయత్నిస్తున్నారని భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు రవీందర్, శ్రీనివాస చారి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో..

అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లో తీసుకెళ్లే బాధ్యత యువతదే : రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్

బాలానగర్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ దళిత సంక్షేమ సంఘం చీఫ్ అడ్వైజర్ నల్లా విల్సన్ టీపీవైఎఫ్ సలహాదారులు జగన్ బాలానగర్ మెయిన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బాలానగర్ బస్ స్టాప్, రాజు కాలనీ, సీబీఆర్ నగర్, నవజీవన్ నగర్, ఫిరోజ్ గూడ తదితర ప్రాంతాల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లో తీసుకెళ్లడం నేటి యువత భాధ్యత అని అన్నారు. మనువాదం, మతోన్మాదానికి వ్యతిరేఖంగా అంబేద్కర్ తన జీవితాంతం పోరాటం చేశారని కొనియాడారు. బ్రాహ్మణ ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి మహాద్ చెరువు పోరాటం చేసి ప్రజలకు త్రాగు నీరు అందించారని అన్నారు. అంబేద్కర్ ఆశయా సాధనకోసం నిరంతరం రాజ్యాంగ బద్ధమైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి) రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు వడ్ల విక్రమ్ టీపీవైఎఫ్ నాయకులు మల్లేష్, శ్రీమాన్, వరుణ్ తేజ్, రాజు, మహేష్, ప్రకాష్, మహమ్మద్ అఫ్షాద్ పాల్గొన్నారు.


బాలానగర్‌లో..

రాజ్యాంగాన్ని రచించి మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య..

బాలానగర్ : స్వతంత్ర భారతదేశం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని లక్ష్యంగా ఉంచుకుని రాజ్యాంగాన్ని రచించి, స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని మనకు అందించిన మహామేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాండూరి నరేంద్ర ఆచార్య అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడా లో ఉన్న ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే తమ ప్రధాన ధ్యేయమని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గృహ నిర్బంధం చేయడం ద్వారా రాజ్యాంగ పరిరక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూపి నాయకులు ప్రభాకర్, సుధ, సదానాంద్ తదితరులు పాల్గొన్నారు.


బాలానగర్‌లో..

సీపీఐ(ఎం) మహాసభలు జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్
- షాపూర్ నగర్ శుభం హొటల్ దగ్గర జండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా శుక్రవారం షాపూర్ నగర్ శుభం హొటల్ లేబర్ అడ్డ దగ్గర పార్టీ జెండాను సీపీఐ(ఎం) సూరారం డివిజన్ కార్యదర్శి పసుల.అంజయ్య అధ్యక్షతన, మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రగతి నగర్‌లో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రారంభ సభ ప్రగతి నగర్‌లో పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ప్రారంభ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డిజి నరసింహారావు, పాలడుగు భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.సత్యం, బాచుపల్లి మండల కార్యదర్శి నిజాంపేట్ కార్పొరేటర్ వెంకట్రామయ్య పాల్గొంటున్నారన్నారు. ఇప్పటికే పార్టీ జిల్లా మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభ సభకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికులు, మేధావులు, ఉద్యోగులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో..సూరారం డివిజన్ పరిధిలో ఉన్న బస్తీలలో రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని స్థానికులతో కలిసి ఆందోళనలు చేసి సాధించడం జరిగిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, ప్రజా ప్రతినిధులను అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్మికులు మరణిస్తే కనీసం రూ.10 లక్షల సంక్షేమ బోర్డు నుంచి చెల్లించాలన్నారు. అసంఘటిత రంగం ఆటో, భవన నిర్మాణ రంగా కార్మికులకు ప్రభుత్వ స్థలాలలో అడ్డాలు నిర్మించి, కనీస సౌకర్యాలు మంచినీళ్లు, మరుగుదొడ్లు, కూర్చోవడానికి రేకుల షెడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పేదల కార్మికుల సమస్యలే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు బి సత్యం, ఈ దేవదానం, పసుల అంజయ్య పార్టీ నాయకులు కే.శీను, ఏసు, మల్లారెడ్డి, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హౌస్ అరెస్ట్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం





నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఉదయాన్నే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంటికి పోలీసులు వచ్చి, తమ పనులకు ఆటంకం కలిగిస్తూ.. గృహ నిర్బంధం చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పోలీసులతో మాట్లాడుతూ మేము ఏం తప్పు చేశామని హౌస్ అరెస్టు చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లను, నాయకులను హౌస్ అరెస్టు ఎందుకు చేస్తున్నారు. ఉదయాన్నే పోలీసులు బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వచ్చి పనులను ఆపే యడం దారుణమని మండిపడ్డారు.

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హౌస్ అరెస్టు..

కూకట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఇంటికి వచ్చి ,హౌస్ అరెస్ట్ చేసి, తమ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని మాధవరం రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠించిన, ప్రపంచంలోనే పెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ నివాళులు అర్పించడానికి ఏర్పాటు చేయకపోగా.. మేము అక్కడికి వెళ్లి నివాళులర్పిద్దామని అనుకుంటే, హౌస్ అరెస్ట్ చేయడం దారుణమన్నారు. నిన్న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఉంచడం మళ్ళీ, ఈ రోజు ఉదయాన్నే హౌస్ అరెస్టు చేయడంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థని తన ఇష్టానుసారం వాడుకుంటున్నారన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు : ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో.. ట్యాంక్ బండ్ వద్ద గల 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ.. చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని పోలీసులు హౌస్ అరెస్ట్ (గృహ నిర్బంధం) చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులపై ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిర్బంధం చేస్తూ తమ పాలన ప్రజా పాలన అంటూ.. ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ వదలబోదని, ప్రభుత్వం పాలనను మరిచి ప్రజలను మాయచేయాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎమ్మెల్యే గృహ నిర్బంధం విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.



జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సేవలు హర్షణీయం..

- మండల విద్యాశాఖ అధికారిని జెమిని కుమారి
- మండల ప్రాథమిక పాఠశాలలో హ్యాండ్ రైటింగ్ శిక్షణా శిబిరం సందర్శన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులకు చదువుతోపాటు చేతిరాత కూడా ఎంతో ముఖ్యమైందని కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారిని జెమిని కుమారి అన్నారు. గత వారం రోజులుగా రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తినగర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలో జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న చేతిరాత ముగింపు శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సేవలు అభినందనీయమని తెలిపారు. చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను సాధించి పెడుతాయని.. ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి ఉచిత చేతిరాత శిక్షణ శిబిరాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన ఆ సంస్థ డైరెక్టర్ వంపు మల్లయ్య ను శాలువాతో మేమెంటో ఆమె సత్కరిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, పి.ఆర్.టి.యు.టి.ఎస్.సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు ధనరాజ్, దివ్య, రుఖయా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అస్లాం ఖాన్ నియామకం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అస్లాం ఖాన్ ఎన్నికైయ్యారు. శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన కాంగ్రెస్ పటిష్ఠత కోసం కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ అధ్యక్షులు షేక్ అఫ్జల్, కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆమిర్ అలీ,డా.అక్బర్,ఆజం,ఫారూక్ పాల్గొన్నారు.

అధికారులకు పదోన్నతులు

నవతెలంగాణ-ఓయూ





ఓయూ వీసీ ప్రో.ఎం.కుమార్ శుక్రవారం ఓయూలో ఇద్దరు అధికారులకు పదోన్నతులు అందజేశారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న వి.ఎస్. నరేందర్ ను డిప్యూటీ రిజిస్ట్రార్‌గా ఇన్ కామ్ సెల్ నియమించారు. ఫ్రీ ఆడిట్ లో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉన్న సి.ఉపేందర్‌ను డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించారు. వారి ఇరువురుకి ఉత్తర్వులు అందజేశారు. వీరికి పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాలికపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

- పోక్సో చట్టం కింద కేసు నమోదు.

నవతెలంగాణ-జవహర్ నగర్



బాలికపై లైంగికదాడికి పాల్పడిని వ్యక్తిని జవహర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల ఆదివారం సీఆర్‌పీఎఫ్ అరుంధతి నగర్ లో ఓ 6 ఏండ్ల బాలికపై 31 ఏండ్ల పరమేష్ యాదవ్ అనే వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడు. నిందితుడు ఉత్తరప్రదేశ్ అలహాబాద్ నుంచి వలస వచ్చి జవహర్ నగర్ లోని సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ లో నివాసముంటున్నాడు. ధూమంగుంజ్‌లో లేబర్ వర్క్ చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు పక్కా సమాచారంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం చేశానని నిందితుడు ఒప్పుకున్నట్టు తెలిపారు. పోక్స్ చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు

ముఖ్యమంత్రి మాటల మనిషి కాదు చేతల మనిషి..
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రజలు మనన్ని పొందుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని దశలవారుగా నెరవేరుస్తూ వస్తున్నారని చెప్పారు ఆరు గారంటీలలో దాదాపు నెరవేర్చామన్నారు. మహిళల కోసం, ప్రజల ఆరోగ్యం కోసం, రైతుల కోసం పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రానున్న సంవత్సరంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు మరింత దగ్గరవు తారని చెప్పారు కంటోన్మెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టారని వివరించారు. ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే ఫ్లై ఓవర్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం, ఇంకా స్కై వేల ఏర్పాటుకు శంకుస్థాపన, కంటోన్మెంట్ కు ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవటం ముఖ్యమంత్రి ప్రజాపాలన దక్షతకు నిదర్శనమని చెప్పారు. అంతే కాకుండా కంటోన్మెంట్‌లో ప్రజా సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు కూడా చేస్తున్నారని, ఇప్పటికే దాదాపు ప్రయత్నాలు ఫలించాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విలీనం అయితే ఎనలేని అభివద్ధి రాష్ట్రప్రభుత్వం చేసే అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పటివరకు కంటోన్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వమే అనేక అభివృద్ధి కార్యక్రమం చేస్తూ వస్తోందని కేంద్ర ప్రభుత్వం కనీసం కంటోన్మెంట్ బోర్డ్‌కు రావాల్సిన సర్వీస్ ఛార్జీలు కూడా ఇప్పటివరకు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కంటో న్మెంట్ బోర్డ్ గురించి పట్టించుకోకపోతే ఈమాత్రమైన అభివద్ధి జరిగేది కాదన్నారు. ముఖ్యమంత్రి మాటల మనిషి కాదని చేతల మనిషి అని చెప్పారు. ఇందుకు ఉదాహరణ గత ప్రభుత్వాలు మాటల్లో చెప్పిన ఫ్లై ఓవర నిర్మాణాలు స్కై వేలు ఇతర అభివద్ధి పనులను సీఎం ఆచరణలోకి తీసుకొస్తున్నారని అన్నారు. అలాగే గత ప్రభు త్వ పాలనలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ముఖ్యమంత్రిని నేరుగా కలుసుకునే అవకాశాలు ఉండేవి కావని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రజలు ఆయనను నేరుగా కలుసుకునేందుకు ప్రజాభవనాన్ని కూడా అందుబాటులో తెచ్చారని గుర్తు చేశారు

పొగాకు ఉత్పత్తులకు యువత బానిస కావొద్దు

- హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి
- జాతీయ పొగాకు నియంత్రణపై సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యార్థులు, యువత పొగాకు ఉత్పత్తులకు బానిస కావొద్దని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ పొగాకు నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు పొగాకు, పొగాకు ఉత్పత్తులపై అవగాహన కల్పించి, వాటి ద్వారా కలిగే అనర్థాలను వివరించి, విద్యార్థులు ఈ దురలవాట్లకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కాలేజీల్లో ఈ చట్టంపై విధిగా అవగాహన కల్పించాలనీ, విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలని ఆదేశించారు. అన్ని విద్యా సంస్థలను పొగాకు రహిత సంస్థలుగా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులపై విరివిగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలనీ, ప్రతిరోజూ ప్రార్థన సమయంలో గుర్తు చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తుల ద్వారా జరిగే అనార్థాలను బ్లాక్ బోర్డుపై సూక్తులు, నీతి వాక్యాలు ఉపాధ్యాయులు రాయాలనీ, చిత్రాలు, చార్టుల ద్వారా ప్రదర్శించాలనీ, విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులు పొగాకు విక్రేయితలకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేయాలన్నారు. విద్యా సంస్థలకు 100 గజాల దూరంలో పొగాకు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడంపై నిషేధం విధించాలన్నారు.

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి మాట్లాడుతూ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల విద్యార్థుల్లో మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయనీ, ఏకాగ్రత లోపిస్తుందనీ, ఆకలి మందగిస్తుందనీ, వివిధ ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయనీ, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తనను గమనించి వెంటనే చర్యలు చేపట్టాలనీ, అవసరమైతే డాక్టర్ వద్ద చికిత్స పొందాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆశ్రితారెడ్డి, జిల్లా విద్యాశాఖ అదనపు అధికారి బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.వడ్డెన్న, జీహెచ్ఎంసీ ముఖ్య వైద్య అధికారి డాక్టర్ పద్మజ, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.డానియల్, సెక్టోరియల్ ఆఫీసర్ ఖనీజ్ ఫాతిమా పాల్గొన్నారు.

సీఎం సార్.. సంవత్సరమైనా పరిష్కారానికి మార్గం దొరకలేదా?



- ప్రజా భవన్ వద్ద

317 బాధిత ఉపాధ్యాయుల ఆవేదన..

నవతెలంగాణ - బంజారాహిల్స్

సంవత్సరం గడిచినా తమ సమస్య పరిష్కారం కాలేదని 317 బాధిత ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. 317 జీఓ డిస్ లోకేటెడ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో టీచర్లు శుక్రవారం ప్రజాభవన్ వచ్చి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యను మానవతా దక్పథంతో పరిష్కరించాలంటూ అక్కడి అధికారులను వేడుకున్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ చీకటి జీవో తమ పాలిట శాపంగా మారిందని రోదించారు. ఈ జీఓను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రజా పాలన మొదలైన మొదటి రోజు తాము ఇక్కడికి వచ్చి దరఖాస్తు చేసుకున్నామని ఏడాది గడిచిన సందర్భంగా తిరిగి దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. ఆ జీవోతో కుటుంబాలకు దూరమై కన్న పిల్లలను సక్రమంగా చూసుకోవాలని దుస్థితి ఏర్పడిందని విలపించారు. ఇప్పటికైనా సీఎం తమ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని కోరారు.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నమాల, రాష్ట్ర కార్యదర్శి జెస్సీ రాణి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు రాజేష్, దినేష్ వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.



హైదరాబాద్‌ను రెండో రాజధానిగా సాధించడమే లక్ష్యం

- దక్షిణాది జేఏసీ జాతీయ చైర్మెన్ ప్రొ. గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

అంబేద్కర్ లక్ష్యమైన హైదరాబాద్‌ను దేశ రెండో రాజధాని గా సాధించడమే తమ భాధ్యత అని దక్షిణాది జేఏసీ జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం దక్షిణాది జేఏసీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళ్లర్పించారు. దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ను చేయాలని, సుప్రీం కోర్టు బెంచ్‌ను చెన్నై లో ఏర్పాటు చేయాలని, దళిత బహుజనులకు జనాభా ధమాషా పద్ధతిలో రిజర్వేషన్లతోపాటు అన్ని రంగాల్లో వర్గీకరణ ద్వారా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్క రోజు దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2013లో తాను హైదరాబాద్‌ను ఏపీ తెలంగాణ రాష్ట్రాల కామన్ రాజధానిగా కాకుండా సెకండ్ రాజధానిని చేయాలని, 18 సీమాంధ్ర ఎంపీ లతో ఢిల్లీలోని కన్స్టిట్యూషన్ క్లబ్‌లో సదస్సు నిర్వహించినట్టు గుర్తు చేశారు. ఆనాడు ఎంపీలు తెలంగాణ రాదని చెప్పారని దక్షిణాదిని బలహీనం చేయడానికయినా ఏపీ విభజించి యూపీ విభజించలేదన్నారు. ఎందుకంటే ఉత్తరాది ఆదిపత్యం అని, యూపీ నుంచి పీఎం స్పీకర్ రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి పదువులు కేంద్ర మంత్రివర్గం లో ఉన్నత పదవులు వారికే దక్కాయని ఇక చూస్తూ ఊరుకోబోమన్నారు. జేఏసీ దక్షిణాది ఆస్తిత్వం ఆత్మగౌరవం హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్ష లో ఓయూ జేఏసీ నాయకులు మందాల భాస్కర్ , వేల్పుల సంజయ్ , గడ్డం అశోక్ , గణేష్ మాదిగ, నేతలు మాతంగి ఓదెలు, నాయుడు బీసీ ,ఎస్టీ మైనారిటీ నాయకులు డీజేఏసీ స్టేటజిస్ట్ పవన్ కుమార్ డీజేఏసీ జర్నలిస్ట్ చైర్మెన్ డాక్టర్ విప్లవ డీజేఏసీ ఆఫీస్ సెక్రటరీ శంకర్, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి సుంకే సంపత్, డీజేఏసీ మహిళా నాయకురాలు పారిజాత, డీజేఏసీ సింగర్ శ్రీకాంత్ డి6 సిబ్బంది పాల్గొన్నారు.

వెంగళరావు నగర్ కార్పొరేటర్ గృహ నిర్బంధం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ శుక్రవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమనికి వెళ్లకుండా వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య, ఆమె భర్త బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌ను మధురానగర్ లోని వారి నివాసంలో పోలీసులు అడ్డుకొని బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పోలీస్ శాఖ బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడానికి, వారిని ఇండ్లల్లో నిర్బంధించడానికి మాత్రమే పని చేస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపైన, దొంగతనాలు,క్రైం పైన దృష్టి పెట్టి పరిపాలన చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటీలు అమలు పరచలేక రాష్ట్రంలో అలజడి సష్టించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

రాష్ట్ర ప్రగతిలో పరిశ్రమల పాత్ర కీలకం





- మంత్రి శ్రీధర్‌బాబు

నవ తెలంగాణ - బంజారాహిల్స్

రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్ళడంలో, ఉపాధి కల్పనలో ప్రయివేటు రంగ సంస్థలు, పరిశ్రమలు ఎంతో కీలకమని ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం అమీర్‌పేట్ మ్యారిగోల్డ్ హెూటల్‌లో ఆయన డెయిరీ ట్రెండ్స్ సంస్థ లోగో, ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువతకు ఉపాధితో పాటు స్వయం ఉపాధి కల్పించడంలో కీలకంగా ఉంటున్న వ్యాపారులకు, వాణిజ్య రంగ సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదని, వారికి అన్ని రకాలుగా అండగా ఉండేందుకు పలు పాలసీలను సైతం తీసుకొచ్చామని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన ఉత్పత్తులతో పాటు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని.. అప్పుడు వారి ఆదరణ చూరగొటారన్నారు. మరో అతిథిగా పాల్గొన్న సినీ నటుడు విశ్వక్‌సేన్ డెయిరీ ట్రెండ్స్ ఉత్పత్తులను ఆవిష్కరించి మాట్లాడుతూ ఐస్‌క్రీమ్స్‌ను ఇష్టపడని వారు ఎవ్వరూ ఉండరని తాను కూడా ఒకప్పుడు ఐస్‌క్రీమ్స్ బాగా తినేవాడినని చెప్పారు. కానీ ఇప్పుడు కాస్త తగ్గించానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డెయిరీ ట్రెండ్స్ సీఈవో శ్యాంసుందర్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, నిర్మాత బండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-బేగంపేట్

వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రమణ్యస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటి చైర్మెన్ రేపాల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పద్మజ, రామ్మోహన్,పరమేశ్, నర్సింగ్, బాలరాజు, శ్రీనివాస్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించే దిశగా చూడాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎమ్మెల్సీ దయానంద్, ఆలయ అధికారి అండాలు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వివాహితల కోసం అందాల పోటీలు అభినందనీయం

- సినీ నటి ఇంద్రజ...

నవతెలంగాణ - బంజారాహిల్స్...



వివాహితలను ప్రోత్సహించడానికి అందాల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అలనాటి హీరోయిన్, నటి ఇంద్రజ అన్నారు. జీ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో వివాహితల కోసం నిర్వహించనున్న మిసెస్ క్వీన్ తెలంగాణ అందాల పోటీల పోస్టర్‌ను ఆమె శుక్రవారం ఫిలిం చాంబర్‌లో నాటి హీరోయిన్, నటి రాశితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల పోటీలు అనగానే ఎక్కువగా అమ్మాయిలకే నిర్వహిస్తుంటారని కానీ వివాహితల కోసం జీ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వివాహితలకు ఎంతో టాలెంట్ ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక చాలా మంది వంటిటికే పరిమితం అవుతున్నారన్నారు. జీ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సీఈవో కిరణ్ మాట్లాడుతూ పెండ్లయిన స్త్రీలకు ఇదొక మంచి వేదిక అని టాలెంట్‌ను నిరూపించుకొని సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు ఈవెంట్ ఆడిషన్స్ జరుగుతాయని, డిసెంబర్ 28న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బోరబండ అక్బరీ మసీదును బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ శుక్రవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న ఫ్లోరింగ్ పనులు, ఇతర అభివద్ధి పనులను పరిశీలించారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలపై సంతప్తి చెంది తన వంతు సహకారాన్ని అందించారు. కమిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ సత్తార్, సెక్రెటరీ మొహమ్మద్ జహంగీర్, ట్రెజరర్ మొహమ్మద్ గులాం అలీ, సభ్యులు ఖదీర్ సిద్ధిఖీ, షఫీ ఉద్దీన్, నసీరుద్దీన్, ఇషాక్ అహ్మద్, లతీ ఫుదీన్, కరీముద్దీన్ ఇతరులు బాబా కు స్వాగతం పలికారు.

సామాజిక న్యాయానికి అంబేద్కర్ నిదర్శనం

- ఎమ్మెల్యే దానం నాగేందర్..
- పలు ప్రాంతాల్లో అంబేద్కర్ వర్ధంతి



పంజాగుట్ట సరిల్..

నవతెలంగాణ-బంజారాహిల్స్

అంబేద్కర్ సామాజిక న్యాయనికి నిదర్శనమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పంజాగుట్ట సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పుష్పాంజలి ఘటించారు. పంజాగుట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్యూ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, సలహాదారుడు సర్గు రమేష్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కదారం వినయ్ కుమార్,రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్ నివాళులర్పించారు.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీఎస్పీ ఇన్‌చార్జి దోరపల్లి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 లేబర్ అడ్డాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. కొండ్రాపల్లి రఘునాథ్, బొల్లం విష్ణుమూర్తి, అధ్యక్షులు మెట్టు ప్రవీణ్ కుమార్, ఇంద్రవెల్లి రవి, అభిలాష్, గురల శివకుమార్, రాజు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3

ఓయూలో అంబేద్కర్ వర్ధంతి

ఓయూ : ఓయూలో ధర్మ స్టూడెంట్స్ యూనియన్ (డీఎస్‌యూ) నాయకులు గురువారం అంబెద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్‌యూ రాష్ట్ర కన్వీనర్ కార్తీక్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ. యూనివర్సిటీలో ఉన్న ప్రతి విద్యార్థి అంబేద్కర్ ఐడియాలజీని తెలుసుకోవాలన్నారు.



ఓయూ

అలాగే అంబేద్కర్ ఐడియాలాజీని, భారత రాజ్యాంగ విలువని, ఆవశ్యకతని విస్తతంగా ప్రచారం చేసి భారత రాజ్యాంగ రక్షకులుగా మారాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డీఎస్‌యూ ఆవశ్యకతని ప్రతి విద్యార్థికి తెలియజేయాలన్నరు. ఈ కార్ర్యమంలో డీఎస్‌యూ రాష్ట్ర కో- కన్వీనర్లు తలారి లింగయ్య మహారాజ్ ,సైదాబాబు, ఓయూ ఇన్‌చార్జి శివ,ఓయూ విద్యార్థి నాయకులు ప్రసాద్,లక్కీ రామ్,నిఖిల్,ప్రాఫుల్, రజిని కాంత్, శ్యామ్ హనుమంతు వెంకటేష్ దాస్, వినోద్, కష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



బోరబండ డివిజన్

జూబ్లీహిల్స్ : బోరబండ డివిజన్‌లోని బస్టాండ్ సెంటర్, మోతి నగర్ చౌరస్తాలో బోరబండ మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని స్థానికులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన



మోతినగర్ చౌరస్తా

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీ ల అధ్యక్షులు,యువజన నాయకులు, సీనియర్ నాయకులు,టెంపుల్ చైర్మెన్ ఆనంద్, యాదగిరి, భూపతి రెడ్డి, దేవేందర్, అజీజ్ బేగ్,బాలరాజు గౌడ్, రవీందర్, సురేందర్, వెంకటేష్, మహేందర్ గౌడ్,జీవన్ నాయక్, రజ్వి, మున్నా, సుబాని, లఖాన్,రాజు ,అనిల్ మరియు ఇతర నాయకులు నివాళులు అర్పించారు.



రహమత్‌నగర్..

జూబ్లీహిల్స్ : రహమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ- ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ సీనియర్ నాయకుడు గట్టయ్య, రహమత్ నగర్ డివిజన్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రఘు, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ యువసేన కన్వీనర్ తరుణ్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు పరశురాం, విజయ్ కిరణ్, పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం



- అదం సంతోష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

ఇది ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అని కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి అదం సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో సంతోష్ అధ్యక్షుడు ఘనంగా ప్రజాపాలన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఆయన చీరెలు పంపిణీ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న గొప్ప సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ను గత ప్రభుత్వం ఖాళీ చేసి సొంత ఆస్తులు రెట్టింపు చేసుకున్నదని.. నేడు కేసీఆర్ కుటుంబంకాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కొండల్ వెంకటేశ్వర్ రావు,గంట రాజ్, అభిషేక్ , జలందర్ రెడ్డి , సందీప్ రాజ్,బ్రహ్మాజీ , అమర్నధ్ గౌడ్ , అనిల్ , శీల్ ,వహిద్ , శిల్పచారి తో పాటుగా కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

ఓయూ వీసీ , రిజిస్ట్రార్ ,ఓఎస్డీలకు ఔట సత్కారం

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో ప్రొఫెసర్స్‌కు 2016 నుండి 2019 వరకు పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ ను (వేతన బకాయిలు) ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం ఓయూ ఔట ఆధ్వర్యంలో ఓయూ వీసీ ప్రొ. ఎం.కుమార్ , రిజిస్ట్రార్ ప్రొ. సరేష్ రెడ్డి , ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్ లను వేరు వేరుగా సత్కరించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఎరియర్స్‌ను విడుదల చేయడం పట్ల వారు వీసీకి కతజ్ఞతలు తెలియజేశారు. అధ్యక్షుడు ప్రొ. మనోహర్, ప్రొ. సురేందర్ రెడ్డితో పాటుగా ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ప్రకృతి పరీక్షన యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి ఆవరణలోని ఆయుర్వేద పాలిక్ క్లినిక్‌లో ప్రకృతి పరీక్షన యాప్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ అందిస్తున్నామని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ యాప్ ద్వారా మన శరీరంలోని పకృతిని తెలుపుతుందన్నారు. మన ఆరోగ్యం ఆహారపు అలవాట్లు, వ్యాయామం, దినచర్య, నిద్ర, మూత్ర మల విసర్జన క్రియలు, మనిషి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివి, పాటించాల్సిన నియమాలు రూపొందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఆస్పత్రిలో 9 నుంచి 4 గంటల వరకు అందుబాటులో ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాందాస్ ఫార్మసిస్టు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ కౌన్సిల్ మీటింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంఎస్ఎంఈ యాక్ట్ ప్రకారం ప్రతి నెలా ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ కౌన్సిల్ మీటింగ్ డీఐసీ జీఎం ఆధ్వర్యంలో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ అధీకత సభ్యులతో కలిసి జరుగుతుంది. ఈ మేరకు శుక్రవారం చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఈ నెల 64 కేసులను విచారించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ఫెసిలిటేషన్ కౌన్సిల్‌ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయి. దీన్ని సాధారణంగా 'ఎంఎస్ఎం కోర్టు' అని పిలుస్తారు. ఎంఎస్ఎస్ఈ "యూనిట్ల మధ్య చెల్లింపుకు సంబంధించి ఏదైనా వివాదాన్ని పరిష్కరించేందుకు ఎంఎస్ఈఎఫ్‌సీ మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది.

రామచంద్రాపురంకు ఫ్యాషన్ల సరికొత్త ఏకైక గమ్యం..

- సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి 37వ షోరూమ్ ప్రారంభం





నవతెలంగాణ-బేగంపేట్

అటు సంప్రదాయాన్నీ, ఇటు ఆధునిక జీవన శైలినీ మేళవించి, అన్ని తరాల అభిరుచులనూ ప్రతి బింబించే సరికొత్త వస్త్ర జగత్తును సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 37వ షోరూమ్ రూపంలో బీహెచ్ ఈఎల్ రామచంద్రాపురం, సాయినగర్ కాలనీలో శుక్రవారం వస్త్రప్రియుల కోసం ఆవిష్కృతమైంది. యువతరం తారామణి శ్రీలీల గౌరవ అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, సరికొత్త షోరూమ్‌కు శుభారంభం చేశారు. ఈ విశేష కార్యక్రమం కల కాలం గుర్తుండిపోయేలా, వస్త్రప్రియులు ఆనందించేలా, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు రూ. 150 కనీస ధరతో, 'కాస్ట్-టు-కాస్ట్' అమ్మకాలతో తమ ప్రత్యేకతను చాటి చెప్పారు. విస్తారమైన ఈ షోరూమ్ సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ బ్రాండ్ తాలూకు అంకితభావానికి, ప్రత్యేకతకు గుర్తుగా కొనుగోలుదారులను అలరిస్తోంది. వివాహాది శుభకార్యాలు మొదలుకుని, ప్రత్యేక పర్వదినాలవరకు అన్ని తరాలను, తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉండటం విశేషం. ఈ శుభ సందర్భాన్ని ప్రతిబింబిస్తూ, స్థాని కులకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డైరెక్టర్ సురేశ్ సీర్ణ, అభినయ్, రాకేశ్, కేశవ్‌లు స్వాగతం పలికారు. వస్త్రప్రియుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని విశేష సేవలు అందిస్తున్న సౌత్ ఇండి యా షాపింగ్‌మాల్ వారి అంకిత భావాన్ని ప్రశంసి స్తున్న కొనుగోలుదారులందరికీ సంస్థ డైరెక్టర్లకు తమ హదయపూర్వక కతజ్ఞతలను తెలిపింది. డైరెక్టర్ సురేశ్ శీర్ణ మాట్లాడుతూ "రామచంద్రా పురంలో మా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 37వ షోరూమ్‌కు శుభారంభం చేయడం మాకెంతో ఆనందదాయకం. బీహెచ్ ఈఎల్ రామచంద్రాపురం వాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను అడుగడుగునా ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూ తిని మీ గహాలకు ఎంతో చేరువగా తీసుకు రావటం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాం" అన్నారు. సంస్థ మరో డైరెక్టరైన అభిమన్యు మాట్లాడుతూ "పర్వదినాలకు, భారతీయ సంప్రదాయ కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యంగా స్థానిక కొనుగోలుదారుల అభిమానాన్ని తప్పకుండా చూరగొంటుందన్నారు. స్థానిక వస్త్రాభిమానులను స్వాగతిస్తూ మరో డైరెక్టర్ రాకేశ్ మాట్లాడుతూ "మా షోరూమ్‌లో అన్ని రకాల వస్త్రాలు ధరలోనూ, నాణ్యతలోనూ, వస్త్రప్రియుల అభిరుచులను ప్రతిబింబిస్తూ, వారిని అలరించడంలోనూ తమదైన ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా అన్నిరకాల ఆదాయవర్గాల వారికీ అందుబాటులో ఉండటం వీటి ప్రత్యేకత" అన్నారు. సంస్థకు చెందిన మరో డైరెక్టర్ కేశవ్ మాట్లాడుతూ "వైవిధ్యభరితమైన వస్త్రాలను కోరుకునే కొనుగోలుదారులు అతిపెద్ద సంఖ్యలో ఉన్న బీహెచ్ఈఎల్ వంటి భారీ పారిశ్రామిక ప్రాం తంలో మా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 37వ షోరూమ్‌ను శుభారంభం చేయటం మాకు గర్వకారణం, ఆనందకరం. స్థానిక కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం సంతోషదాయకం. వారు కోరుకునే ప్రతి వెరైటీని అందించేందుకు మేము ఆసక్తితో ఎదురు చూస్తున్నాం" అన్నారు. బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం, సాయినగర్‌లో అనేక ప్రత్యేకతలు కలిగిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి ఈ షోరూమ్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరూ.. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ శాఖలను విస్తరించటంతో బాటుగా రీటెయిల్ రంగంలో ధర, నాణ్యతలకు సంబంధించిన సరికొత్త, సమున్న త ప్రమాణాలను సైతం పెంపొందిస్తూ, నేతత్వ లక్షణాలతో అగ్రగామిగా నిలుస్తోందని. వివాహాది శుభాకార్యాలకు, విశేష పర్వదినాలకు వస్త్రాభిమాను లకు ఇది వినూత్న గమ్యం కాగలదని ప్రశంసించారు.

32 మెడికల్ ఆఫీసర్ల నియామకం

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో 32 మెడికల్ ఆఫీసర్ల నియామకం చేపట్టనున్నట్టు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాల్లో తాత్కాలికంగా, కాంట్రాక్టు పద్ధతిలో ఎంబీబీఎస్ డిగ్రీతో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్స్‌లో నమోదైన, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సికింద్రాబాద్, ప్యాట్నీ సెంటర్ వద్ద గల హరిహర కళాభవన్‌లో ఉంటుందని తెలిపారు. దారఖాస్తు ఫారం, ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్‌సైట్ www. hyderabad. telangana. gov.in లో పొందొచ్చని తెలిపారు.

రాంకీ పరవస్తు ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-అంబర్‌పేట

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో సాయుధ బలగాలు, కానిస్టేబుళ్ల తదితర ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రాంకీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచితంగా అందించనుయని ఎమ్మీ రామిరెడ్డి, ప్రెసిడెంట్, రామ్‌కీ ఫౌండేషన్, గద్దె భాస్కర్, సందీప్ హరి పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వారు తెలిపారు. సాయుధ బలగాల నియామకంలో భాగంగా 40 వేలకు పైగా కానిస్టేబుళ్ల భర్తీకి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించేందుకు రాంకీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ముందుకొచ్చాయి. ఇందుకోసం పోటీ పరీక్షల శిక్షణలో పేరొందిన శ్రీధర్ సీసీఇ సెంటర్‌తో కలిసి రెండు ఫౌండేషన్లు సంయుక్తంగా అర్హత పరీక్ష నిర్వహించనున్నాయి. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన 250 మంది అభ్యర్థులకు గుంటూరు జిల్లా పెదపరిమి (అమరావతి) గ్రామంలోని రాంకీ ఫౌండేషన్ నైపుణ్య కేంద్రంలో శిక్షణ నివ్వనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కొన్ని జిల్లాకేంద్రాలలో ఈ నెల 22వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించి, 25న ఫలితాలు ప్రకటిస్తారు. డిసెంబరు 28వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుంది. మెరిట్ సాధించిన అభ్యర్థులకు శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తారు. అర్హత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా మరో 750 మంది ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణ పొందే అవకాశముంది. మరిన్ని వివరాలకు రామ్‌కీ ఫౌండేషన్ లేదా పరవస్తు ఫౌండేషన్ వెబ్‌సైట్‌ను లేదా 9000797789, 7337585959 నంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

మహనీయులు స్మరణ మనందరి బాధ్యత

- కార్పొరేటర్ వెంకటేష్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని మహనీయుల విగ్రహాలకూ కార్పొరేటర్ వెంకటేష్ పుష్పాంజలి ఘటించారు. అంతకు ముందు ఆయన నివాసం వద్ద ఫిల్మ్ నగర్ పోలీసులు ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్ళకుండా అడ్డుకొని గృహ నిర్బంధంలో ఉంచారు. ఆయన ఖండిస్తూ ప్రజపాలనలో పాలన గాలికి వదిలేశారన్నారు.

సెల్‌ఫోన్ దొంగ అరెస్ట్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ మహిళను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస చారి తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం.. హైదరాబాద్ రాజ్ భవన్ మక్తాకి చెందిన ముస్కాన్ దాబేల(అస్మా ఉన్నిసా) వంట మనిషి, భర్త ప్రమాదవశాత్తు చనిపోవడంతో వంట మనిషిగా పనిలో చేరింది. కాగా శమామి అనే మరో మహిళ పరిచయమై సులభంగా డబ్బులు సంపాదించేందుకు వ్యభిచారం చేయమని ప్రేరేపించింది. దీంతో ముస్కాన్ కోఠిలోని రంగమహల్ రోడ్ల పక్కన కస్టమర్లను ఆకర్షించేందుకు భారీ మేకప్ వేసుకొని విటులను ఆకర్షిస్తూ వ్యాపారం చేస్తూవచ్చిన వారిని బ్లేడు, కత్తితో బెదిరించి డబ్బులు సంపాదిస్తుంది. కాగా గత నెల 16న గులాం ముస్తాఫే(25)అనే వ్యక్తి తన వాహనంపై వెళ్తుండగా లిఫ్ట్ అంటూ అతడిని ఆపింది. బండి ఆపిన వెంటనే డబ్బులు కావాలంటూ, దుషబాషలాడుతూ అతడి ముఖం, వీపు పై దాడి చేసింది. భయంతో బాధితుడు ప్రక్కనే ఉన్న పెట్రోల్ బంకుల్లో రూ.1000ల నగదును తెచ్చి ఇచ్చాడు. ఈ క్రమంలో సదరు మహిళ బాధితుడి ప్యాంటు జేబులోంచి మొబైల్ ఫోన్ లాక్కొని రూ.5వేలు డిమాండ్ చేసింది. బాధితుడు నిరాకరించడంతో అతన్ని కొట్టిడబ్బు,సెల్ ఫోన్‌తో ఆ మహిళ పారిపోయింది.గులాం ముస్తఫా సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మేరకు పోలీసులు కేసు నమోదు ముస్కాన్ ధబేలా అస్మా ఉన్నీసాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బాపునగర్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, శ్రీకాంత్ మైలారం రాజు సిహెచ్ కృష్ణ భాస్కర్ గౌడ్, రవికుమార్, అయోధ్య రాములు మనోజ్ యాదవ్ లక్ష్మణ్, సక్సేనా దయాకర్ యాదవ్, రామచంద్ర గుప్తా,వేణు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డితో పాటు వారి కార్యవర్గం అధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా డీఈవో ఆఫీసులో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి డీఈవో ఆర్.రోహిణి, ఏడీ శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోస్ అహ్మద్, ఈసీ ముజాహిద్, ప్రియా, చారి, అనురాధ, విజయలక్ష్మి, శ్రీకాంత్, ప్రవీణ, బషీర్, యోగి, సీపీ రెడ్డి, ఖాజా సోహేల్ అహ్మద్, ఇమ్రాన్, నర్సింహ,ఫయాజ్, గిరిజ, శ్రీధర్, అజ్మత్, శశిరత్న రాణి, మంజు, హేమావతి, రేణుక, శ్రీకాంత్, అల్తాఫ్, మధుకర్, సంతోష్, అనిల కుమార్ రెడ్డి, వెంకటేష్, సుదర్శన్, దేవిప్రసాద్, మీర్జా, కిరణ్, అరుణ, లావణ్య, రమేష్, నుస్రత్, దర్శన, అనిల్, గౌసియా, విజయకుమార్, కృష్ణ, జాంబయ్య, చైతన్య, శశాంక్, శివనారాయణ, కులకర్ణి, పరమేష్, దామోదర్, మధు, రవి, లత, కులకర్ణి, పరమేష్, దామోదర్, మధు, రవి , ఐజాజ్ లత, సర్వరాజ్, సునీత, అనిల్, పాల్గొన్నారు.

ఇఎస్‌సీఐలో విజయవంతంగా శిక్షణా కార్యక్రమం పూర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సీఐ), సివిల్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ డివిజన్, నేషనల్ స్పాన్సర్‌తో 2024 డిసెంబర్ 2 నుండి 6 వరకు 'ఫ్లెక్సిబుల్ అండ్ రిజిడ్ పేవ్‌మెంట్స్ డిజైన్, కన్‌స్ట్రక్షన్, క్వాలిటీ కంట్రోల్ పై 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 36 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, లడఖ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా 22 రాష్ట్రాల ప్రతినిధులు సిక్కిం, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు హాజరయ్యారు. ఎన్ఆర్ఐడీఏ డైరెక్టర్ (ప్రాజెక్ట్-1) ప్రదీప్ అగర్వాల్ ఇంజనీర్లకు పూర్తి-రోజు సెషన్‌ను నిర్వహించారు. ఈఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్ రావు ఈ వేడుకలో పాల్గొని, రోడ్డు నిర్మాణంలో కొత్త సాంకేతికతలను అమలు చేయడం యొక్క ప్రాముఖ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ డా. డి.ఆదినారాయణ, ఇఎస్‌సీఐ ఫ్యాకల్టీ సభ్యులు తిలక్, శ్వేత, సునీతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత

నిందితుడి అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుడిని ఉప్పల్ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి కిలో ఓపీఎం, ద్విచక్రవాహనంతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.5,10,000లుంటుందని పోలీసులు తెలిపారు. శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపిన వివరాల మేరకు రాజస్తాన్‌కు చెందిన బాదర్ రాజు ఉప్పల్‌లో నివాసముంటూ టైలర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఆశించిన తీరులో డబ్బులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఈ క్రమంలో సులువుగా డబ్బులు సంపాదించాలని డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. రాజస్థాన్ నుంచి ఓపీయం డ్రగ్స్‌ను తెప్పిస్తున్న నిందితుడు గుట్టుచప్పుడు కాకుండా కావాల్సిన వారికి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. ఉప్పల్ పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేశారు. పరారీలోవున్న లక్ష్మణ్ మాలిక్ కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ చార్మినార్ ఇన్‌చార్జి హౌజ్ అరెస్ట్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసుల సహాయంతో అక్రమ కేసులు నమోదు చేస్తూ వికృత ఆనందం పొందుతున్నారని చార్మినార్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ సలాఉద్దీన్ లోది అన్నారు, శుక్రవారం మిర చౌక్ పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయడం చేతకాక పోలీసుల సహాయంతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోజురోజుకూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూనీ అవుతుందన్నారు. ఇలాంటి నిర్బంధాలు గతంలో ఎన్నడూ చూడలేదని, గ్రామం నుండి మొదలు కొని నగరం వరకు వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయటం సరికాదన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైపుద్దీన్ లోది, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్



నవతెలంగాణ-ధూల్ పేట్

బహదూర్ పుర నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ అన్నారు. కిషన్ బాగ్‌లోని బ్రదరన్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవులకు అండగా నిలబడుతుందన్నారు. చర్చిలలో క్రిస్మస్ వేడుకలతో పాటు నిజాం కాలేజ్ గ్రౌండ్ లో జరిగే క్రిస్మస్ వేడుకలకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహదూర్పురా నియోజకవర్గ కోఆర్డినేటర్ బుర్రగళ్ళ కాలేబ్, పెయ్యాల డేవిడ్, బి.ఆనందం, బ్రదర్ ఫ్రాన్సిస్, బ్రదర్ టోనీ, కొండా వెంకటస్వామి, సత్ కీర్తి, ఆనంద్ కుమార్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవాల్లో ఉచితంగా తాగునీటి సరఫరా



- తాగునీటి శిబిరాల ఏర్పాట్ల తనిఖీ చేసిన ఎండీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు ఉత్సవాల కోసం ఈ నెల 7, 8, 9 తేదీల్లో పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశముంది. ఈ క్రమంలో ప్రజలకు తాగునీటిని అందించడంతో పాటు ముగింపు ఉత్సవాలు సాఫీగా జరిగేందుకు జలమండలి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా పరిసరాల్లో ఉన్న శిబిరాలను ఏర్పాట్లను చేయనున్నారు. ఈ నేపథ్యంలో హుస్సేన్ సాగర్ పరిసరాలలో ఏర్పాట్లను ఎండీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు ఉత్సవాల కోసం తరలివచ్చే ప్రజలకు ఉచితంగా తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. రద్దీని బట్టి అవసరమైతే మరింత తాగునీరు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సచివాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా నీటి లీకేజీలు, సీవరేజి ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు నిర్వహణ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 40 ప్రత్యేక తాగునీటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంతాలు, దారులు సహా ట్యాంక్ బండ్, డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిల్లో వాటర్ ప్యాకెట్లు, అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందుబాటులో ఉంచి, ఎలాంటి ఇబ్బంది లేకుండా 24 గంటలూ సేవలందించేందుకు 3 షిఫ్టుల్లో సిబ్బందిని నియమిస్తారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్- 1 అమరేందర్ రెడ్డి, సీజీఎం ప్రభు, జీఎంలు రామక్రిష్ణ, హరిశంకర్, జాన్ షరీఫ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 65 వర్ధంతిని ఓల్డ్‌రామంతాపూర్‌లో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో వల్లా బాబురావు, బండారి శివకుమార్, బండారి అనిల్ కుమార్, వల్లా ప్రభాకర్, వల్లా సుధాకర్, ఏం.బాష్కర్‌తోపాటు మహిళలు, వృద్ధులు, యువకులు పాల్గొన్నారు. **నవతెలంగాణ సిటీబ్యూరో**

నేటి సమాజానికి అంబేద్కర్ ఒక స్ఫూర్తి..

- ఆవాజ్- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులు

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రస్తుత నేటి సమాజానికి అంబేద్కర్ ఒక స్ఫూర్తి అని ఆవాజ్ సౌత్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, డీవైఎఫ్ఐ నాయకులు మహేందర్, రఘు, సందీప్ లు అన్నారు. ఆవాజ్- డీవైఎఫ్ఐ చార్మినార్ జోన్ కమిటీల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి సందర్భంగా వారు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఆయన చేసిన సేవలు మరిచిపోలేని చరిత్ర అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో నేటి సమాజానికి ఆయన ఒక స్ఫూర్తి కావడం గర్వకారణమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకై అన్ని వర్గాల ప్రజల హక్కులకై పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

- విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ రాంనగర్ సెయింట్ పౌయిస్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు. సైన్స్ లేని జీవనం ఊహించుకోలేనిదని.. మన మందరం సైన్స్ లో జరిగే సాంకేతిక పరిణామల వల్ల ఈ విధమైన జీవనం గడుపుతున్నామన్నారు. మనం కూర్చునే కుర్చీ, గాలి కోసం వాడే ఫ్యాన్, ధ్వని కోసం వాడే మైకులనీ సైన్స్ వల్లనే వచ్చాయన్నారు. పెన్సులిన్ కనిపెట్టిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్, యాపిల్ చెట్టు నుంచి కాయ కింద పడడం చూసిన న్యూటన్ గొప్ప శాస్త్రవేత్తగా చేసే మూల కారణం అని.. వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థులు



సృజనాత్మకత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. వినూత్నమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలు ఇందుకు ఒక చక్కని వేదికగా వాడుకొని విద్యార్థులందరు ఆధునిక శాస్త్రవేత్తలుగా సమాజానికి ఉపయోగపడే పౌరులు అవ్వాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థులచే కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన వైజ్ఞానిక ప్రదర్శనశాలలను ప్రారంభించారు. బాల, బాలికలు చేపట్టిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ ఎగ్జిబిట్‌లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 78 పాఠశాలల విద్యార్థులచే 147 వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణీ, డిప్యూటీ ఈవో చిరంజీవి, ఇతర మండల డిప్యూటీ ఈవోలు, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిండా జరాల్డ్, కోర్డినేటర్ జ్యోతి, తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'ఆటో బంద్‌లో ఐఎన్‌టీయూసీ పాల్గొనదు'

- నేడు రవీంద్రభారతిలో జరిగే సదస్సును విజయవంతం చేయాలి
- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రేపు జరగబోయే ఆటో బంద్‌లో ఐఎన్ టీయూసీ యూనియన్ పాల్గొనబోదని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, గ్రేటర్ అధ్యక్షులు శాబాంకర్ దయానంద్ తెలిపారు. శుక్రవారం నారాయణగూడలోని ఐఎన్ టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలకు కట్టుబడి ఉందన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కు యూనియన్ తరపున వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే అన్ని ఆటో యూనియన్ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నేడు (శనివారం) మధ్యాహ్నం 2 గంటలకు రవీంద్రభారతిలో జరగబోయే ఐఎన్ టీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర స్థాయి సదస్సులో రాష్ట్ర మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపదాస్ మున్షి పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సుకు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత ప్రభుత్వమే ఓలా, ఉబర్, రాపిడో టు వీలర్ యాప్ లను ప్రోత్సహించిందన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీస్తుంటే అవకాశం ఇవ్వాలన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉప్పల శ్రవణ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'నేటి రాష్ట్ర వ్యాప్త ఆటో బంద్‌ను జయప్రదం చేయండి'

- ఆటో సంఘాల జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్చలకు ఆహ్వానం అందకపోవడంతో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నేడు (శనివారం) ఒక్క రోజు ఆటో బంద్ ను నిర్వహిస్తున్నామని, ఈ ఆటో బంద్‌లో డ్రైవర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆటో సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఏఐటీయూసీ), పి.శ్రీకాంత్ (సీఐటీయూ), వి.ప్రవీణ్ (టీయుసీఐ), వి. మారయ్య (బీఆర్ టీయు), ఎ.సత్తిరెడ్డి (టీఏడీఎస్), ఎం.ఎ.సలీం (యుటీఏడబ్ల్యుఏ), సి.హెచ్. జంగయ్య, యం.డి. ఉమర్ ఖాన్, శ్రీనివాస్, సీ.హెచ్.బాలనర్సింహ్మా తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఏడాదికి రూ.15 వేలు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, నగరంలో అక్రమంగా నడుస్తున్న ఆటోలను నిషేధించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంటల్ బీమాను రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపచేయాలని, ఆటోలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించా లని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం నేడు ఒక్క రోజు ఆటో బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

'గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత అంబేద్కర్‌దే'



- నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొ వీ.రాజశేఖర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందిం చిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కే దక్కుతుందని నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఏ.వీ.రాజశేఖర్ కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిజాం కళాశాలలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వీ.రాజశేఖర్, వైస్-ప్రిన్సిపల్ జి.ఉపేందర్, అకాడ మిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రేణుక, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏ.వీ. రాజ శేఖర్ మాట్లాడుతూ అట్టడుగు, అణ గారిన వర్గాలకు, మహిళలకు విద్యా, ఉద్యోగాలతో పాటు సామాజిక న్యాయం అందించడంలో అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పూణేలో నవంబర్ 28 నుంచి ఈనెల 1వ తేదీ వరకు నిర్వహించిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మలక్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థిని శార మాధురి బంగారు పతకం సాధించగా.. బాణమ్మ, బస్వరాజు, శ్రుతి సారిక, వైష్ణవి కాంస్య పతకాలను సాధించారు. ఈ మేరకు శుక్రవారం కరాటే మాస్టర్స్ పిల్లి శ్రీనివాస్, పిల్లి సాయి హనిష, పిల్లి సాయి శివానిలతో పాటు విద్యార్థులను హిమాయత్‌నగర్ మండల



డిప్యూటీ ఈవో విజయలక్ష్మి ఇన్‌చార్జి నిర్మల, పీఈటీలు కలిసి వారిని అభినందించారు.

'స్థానిక సంస్థల'లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

స్థానిక సంస్థలలో బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి ఆ పాలాలు అందరికీ అందేలాగా చూడాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణలో సమగ్ర బీసీ కులాల సర్వేను నిర్వహిస్తున్నందుకు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో మళ్ళీ కల్లుగీత వృత్తిపై నిర్బంధం కొనసాగుతుందని తక్షణమే గౌడులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఖర్గేకు వివరించడం జరిగిందని తెలిపారు. భారత్ జోడో యాత్రలో రావుల్ గాంధి ని కలిసినప్పుడు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వస్తే గౌడ్స్ ,బీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో సమానమైన వాటా దక్కాలని ఆనాడే రాహుల్ గాంధీకి వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, 25శాతం వైన్స్‌లు, బార్లలో గౌడ్స్ కు రిజర్వేషన్ కల్పించాలని, ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నాగభూషణం హాజరయ్యారు.

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి వైఎస్ షర్మిల

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు. వైఎస్ షర్మిల ఇంటర్నే షనల్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం రావడంతో ఆ మేరకు అవసరమైన డిజిటల్ సంతకంతో పాటు ఫోటో ప్రక్రియను పూర్తి చేసి..కార్డు అందజేశారు.



అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

- కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేటలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని, రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త ఇతను అంట రానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కులవృత్తిని వారు అనుసరిం చడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు. అంటరాని వారిగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్‌ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్'గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంకుమ రాజేశ్వర రావు, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, కోట అనిల్, శ్రీమంత్ గిరి, శశి గౌడ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గృహ నిర్బంధం అప్రజాస్వామికం

- యువ నాయకులు ముఠా జై సింహ



నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ యువ నేత ముఠా జయసింహ అన్నారు. భారతరత్న బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించేందుకు వెళ్తున్న ముఠా జయసింహ, కార్యకర్తలను పోలీస్ గృహ నిర్బంధించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హరీష్ రావులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పరిపాలన ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. వర్ధంతి కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని నిర్ణయించుకుంటే రేవంత్ సర్కార్ నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ప్రశ్నించే గొంతుకలు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ముషీరాబాద్ ఎంఎల్ఏ ముఠా గోపాల్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని పరిరక్షించడమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజ్యాంగాన్ని పరిరక్షించడమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళులు అని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్యప్రసాద్, నేతలు కళ్యాణ్, అనిల్ కుమార్, లక్ష్మణ్, నదీమ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట బొడ్రాయిని దర్శించుకున్న డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ఆలయ కమిటీ ప్రధాన సలహాదారులు కే దుర్గ ప్రసాద్ రెడ్డి, బొడ్రాయి కమిటీ చైర్మెన్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఆలయ ప్రతినిధులు పంజాలగిరిధర్ గౌడ్, రంగంపల్లి రాజు, దోమకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-అంబర్‌పేట**

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి



ధూల్‌పేట్



అరుంధతి సేవా మండలిలో



ఫలక్‌నుమాలో



మాదిగ బంధు మిత్ర

నవతెలంగాణ-ధూల్‌పేట్

అణగారిన కులాల ప్రజలు, కార్మికులు, కర్షకులు ఐక్య ఉద్యమాల ద్వారా తమ హక్కులు సాధించుకోవడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళులు అర్పించడం అవుతుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి కార్యక్రమం సీఐటీయూ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలం ఖుంద్ మీరి భవన్, ఐఎస్ సదన్ క్రాస్ రోడ్, సంతోష్ నగర్‌లోని సీఐటీయు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా కొనియాడుతున్న గొప్ప సామాజిక వేత్త అన్నారు. కుల, మత, లింగ, భాష, ప్రాంతీయ భేదాలకు స్వస్తి పలికించిన మహా మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సౌత్ జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్, అధ్యక్షులు ఎం.మీనా, బాలు, కోట య్య అబ్దుల్ సత్తార్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్‌లో

గోషామహల్‌లో..

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గోషామహల్ చాకన్వాడి చౌరస్తాలో ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులార్పిస్తున్న గోషామహల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, శశి రాజ్ సింగ్, ధత్తు, ములుగు శివ మాదిగ, రాకేష్ సింగ్, రాబర్ట్, జె మల్లేష్

ఫలక్‌నుమాలో..

ఫలక్ నుమా జాహనుమా అంబేద్కర్ నగర్‌లో చిన్న వాడైన సచిన్ జైన్ బీఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తు ఆకట్టుకున్న బాలుడు..

అరుంధతి సేవ మండలి ఆధ్వర్యంలో..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని గోషామహల్ చుడీ బజార్ అరుంధతి సేవ మండలి ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పిస్తున్న ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, కార్యవర్గ సభ్యులు..

మాదిగ బందు మిత్ర సంఘం ఆధ్వర్యంలో..

చుడీ బజార్ మాదిగ బందు మిత్ర సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సంఘం ప్రతినిధి బృందం..

ఫోనే ప్రపంచమైతే...

నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా మన జీవితాల్లో ఓ ప్రధాన భాగంగా మారింది. క్షణాల్లో సమాచారం తెలుసుకోవడంతో పాటు వినోదం కోసం ఎక్కువ మంది చూస్తూ వుంటారు. అయితే దీనికి పరిమితులు వుండాలి. కానీ చాలా మంది సోషల్ మీడియాకు బానిసలుగా మారిపోయారు. ఈ వ్యసనం నుండి బయటపడేందుకు ఈ మధ్యకాలంలో రిహాబిటేషన్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకరితో ఒకరికి సంబంధాలు లేకుండా బతికేస్తున్నారు. చుట్టూ అందరూ ఉన్నా ఒంటరిగా మిగిలిపోతున్నారు. ప్రాణమున్న మనుషులను పక్కన పెట్టి ప్రాణంలేని ఫోన్‌కు అతుక్కుపోతున్నారు. దీని వల్ల కుటుంబాలు కూడా విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది. అలా సోషల్ మీడియా బాధితుల కథే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...



స్నేహకు 25 ఏండ్లు ఉంటాయి. వినోద్‌తో పెండ్లి జరిగి రెండేండ్లు అవుతుంది. ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఊర్లో ఉంటారు. వీరు మాత్రం ఉద్యోగ రీత్యా సిటీలో ఉంటున్నారు. ఇంకా పిల్లలు లేరు. పిల్లల కోసం అత్తమామల నుండి ఒత్తిడి ఉంది. కానీ వినోద్ మాత్రం వీటి గురించి అస్సలు పట్టించుకోడు. అతనికి స్నేహితులు కూడా పెద్దగా లేరు. బంధువులతో కూడా కలవడు. ఎవరైనా ఇంటికి వచ్చినా హాయ్, హలో చెప్పి వెళ్లిపోతాడు. ఏ విషయంపై శ్రద్ధ ఉండదు. ఆఫీసుకు వెళ్ళని రోజు భార్యాభర్త ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం, కలిసి బయటకు వెళ్లడం లాంటివి కూడా చేయడు. కనీసం ఇంట్లో వున్నప్పుడైనా స్నేహతో కలిసి కలిసి టీవీ కూడా చూడడు.

వినోద్ ఒక్కడే కూర్చొని ఎప్పుడూ ఫోన్ చూస్తూ ఉంటాడు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు. ఫోన్ చూస్తూ తనలో తనే నవ్వుకుంటాడు. ఏదైనా సమాచారం కావాలంటే వెంటనే ఫోన్ చూస్తాడు. ఇంటికి దగ్గరలో వుండే షాపుకు వెళ్ళి సరుకులు కూడా తీసుకురాడు. ఏదైనా చెబితే 'ఫోన్ వుంది కదా అన్నీ అందులో ఆర్డర్ చేస్తే సరిపోతుంది' అంటాడు. చివరకు పాల ప్యాకెట్ కూడా ఆన్‌లైన్‌లోనే ఆర్డర్ చేస్తాడు. ఇంటికి ఎవరైనా వచ్చినా ఆన్‌లైన్‌లోనే బుక్ చేస్తాడు. అవి వచ్చే సరికి ఇంటికి వచ్చిన వాళ్లు వెళ్లిపోతారు. స్నేహకేమో కనీసం ఇంటికి వచ్చిన వాళ్లకు టీ కూడా ఇవ్వలేకపోయామే అనే బాధ. దాంతో కొన్ని సార్లు అతనికి చెప్పకుండా తనే తెచ్చుకునేది.

> **వినోద్ ఒక్కడే కూర్చొని ఎప్పుడూ ఫోన్ చూస్తూ ఉంటాడు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు. ఫోన్ చూస్తూ తనలో తనే నవ్వుకుంటాడు. ఏదైనా సమాచారం కావాలంటే వెంటనే ఫోన్ చూస్తాడు. ఇంటికి దగ్గరలో వుండే షాపుకు వెళ్ళి సరుకులు కూడా తీసుకురాడు. ఏదైనా చెబితే 'ఫోన్ వుంది కదా అన్నీ అందులో ఆర్డర్ చేస్తే సరిపోతుంది' అంటాడు.**

ఇద్దరూ ప్రేమగా మాట్లాడుకోవడమే లేదు. అర్ధరాత్రి వరకు వినోద్ ఫోన్ చూస్తూనే ఉంటాడు. ఇంత సేపు ఫోన్ ఎందుకు చూడడం అంటే 'నాకు ఫోన్ చూడటమంటే ఇష్టం కాబట్టి చూస్తున్నాను. నిన్నేమీ చూడమని బలవంతం చేయడం లేదు కదా! నువ్వు నన్ను పట్టించుకోకుండా పడుకున్నా ఎప్పుడూ నిన్ను నేను ఏమీ అనలేదు. నీ ఇష్టం నీది. నా ఇష్టం నాది. అని వదిలేశాను. అయినా నువ్వెందుకు ఫోన్ విషయంలో ఎప్పుడూ నాతో గొడవ పడాలని చూస్తావు' అంటాడు. కనీసం స్నేహకు ఆరోగ్యం బాగోకపోయినా పట్టించుకోడు. హాస్పిటల్‌కు తీసుకెళ్లడు. భార్యతో ఎలా ఉండలో తెలీదు. ఫోన్ మాత్రం ఎంతసేపైనా చూస్తూనే ఉంటాడు. ఎప్పుడైనా ఫోన్లో నెట్ పని చేయకపోతే అల్లాడిపోతాడు. అదే భార్యకు ఆరోగ్యం బాగోకపోతే మాత్రం చీమకుట్టినట్టు కూడా ఉండదు ఆ మనిషికి.

'నాకన్నా, వాళ్ల అమ్మా నాన్నల కన్నా అతనికి ఫోన్ అంటేనే ఇష్టం. ఫోన్ లేకుండా ఒక్క నిమిషం కూడా ఉండలేడు. ఇంట్లో ఉన్నా నాతో సంబంధం లేనట్టే ఉంటాడు. ఎప్పుడైనా ఆయనకు నచ్చితే దగ్గరకు వస్తాడు లేదంటే లేదు. తనకి ఫోన్ అంటే ఇష్టం కాబట్టి కనీసం ఇద్దరం ఫోన్లో అయినా మాట్లాడుకోవచ్చు కదా అని ఎప్పుడైనా ఫోన్ చేసే కట్ చేస్తాడు. చాటింగ్ చేసినా రిప్లయ్ ఇవ్వడు. ఇలాంటి వ్యక్తితో ఎలా బతకాలో అర్థం కావడం లేదు. అందుకే మీ దగ్గరకు వచ్చాను' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

స్నేహ చెప్పింది మొత్తం విని వెంటనే వినోద్‌కు ఫోన్ చేసి పిలిపించాము. స్నేహ పడుతున్న బాధ గురించి అడిగితే 'నేను ఎప్పుడూ ఆమెను ఇబ్బంది పెట్టలేదు. ఆ ఉద్దేశం కూడా నాకు లేదు. స్నేహ అంటే నాకు చాలా ఇష్టం. ఆమెను నేను ఎప్పుడూ ఒక్క మాట కూడా అనలేదు. ఆమెకు నచ్చినట్టు ఉండమనే చెప్తాను. ఇంట్లోకి ఏం కావాలన్నా వెంటనే ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తాను. ఇద్దరం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉద్యోగాలు చేసి ఇంటికి వస్తాము. ఆమె పని చేసుకొని తిని పడుకుంటుంది. అయినా నేను ఎప్పుడూ 'నన్ను వదిలిపెట్టి నువ్వెందుకు పడుకుంటున్నావు' అని అడగను. పాపం అలసిపోయి వస్తుంది కదా అని పెద్దగా పట్టించుకోను.

ఇక నేను ఫోన్ ఎక్కువగా చూస్తానంటే నా వర్క్ మొత్తం ఫోన్‌లోనే ఉంటుంది. ఆఫీసులో అయితే కంప్యూటర్ వుంటుంది. ఇంట్లో ఉండదు కాబట్టి ఫోన్‌లో పని చేయక తప్పదు. ఆమె ఎప్పుడైనా మెసేజ్ పెడితే రిప్లయ్ ఇవ్వడానికి కూడా టైం వుండదు. అంత బిజీగా ఉంటాను. సోషల్ మీడియా కూడా ఎక్కువగానే చూస్తుంటాను. మాది పల్లెటూరు. ఎవరితో ఎలా మాట్లాడాలో నాకు అంతగా తెలియదు. ఏది మాట్లాడితే ఎవరు ఏం అనుకుంటారో అని ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడను. స్నేహ కూడా నేను ఏదైనా తప్పు మాట్లాడితే నాకు దూరం అవుతుందేమో అని భయం. నా స్నేహితుడిని తన భార్య అలాగే వదిలేసింది. స్నేహ కూడా అలాగే వెళ్లిపోతుందేమోనని జాగ్రత్తగా, ఎంత అవసరమైతే అంతే మాట్లాడతాను. కాని ఇప్పుడు అదే నాకు పెద్ద సమస్యగా మారింది. నేను తనకు సమయం ఇవ్వడం లేదని బాధపడుతుంది. కాబట్టి ఇకపై నా పద్ధతి మార్చుకుంటాను. నాకు కొంత సమయం ఇవ్వండి. ప్రయత్నం చేస్తాను' అన్నాడు.

> **నా స్నేహితుడిని తన భార్య అలాగే వదిలేసింది. స్నేహ కూడా అలాగే వెళ్లిపోతుందేమోనని జాగ్రత్తగా, ఎంత అవసరమైతే అంతే మాట్లాడతాను. కాని ఇప్పుడు అదే నాకు పెద్ద సమస్యగా మారింది. నేను తనకు సమయం ఇవ్వడం లేదని బాధపడుతుంది. కాబట్టి ఇకపై నా పద్ధతి మార్చుకుంటాను. నాకు కొంత సమయం ఇవ్వండి. ప్రయత్నం చేస్తాను' అన్నాడు.**

దానికి మేము 'ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించాలంటే వారి మధ్య కమ్యూనికేషన్ చాలా అవసరం. మాట్లాడుకుంటేనే కదా ఒకరి గురించి ఒకరికి తెలిసేది. మీ మధ్య ప్రేమ పెరగాలి అంటే మీరు ఇద్దరూ ఒకరికి ఒకరు సమయం కేటాయించుకోవాలి. ఫోన్ చూడడం కాస్త తగ్గించి స్నేహతో మాట్లాడండి. ఆమెను అర్థం చేసుకోండి. ఫోన్ చూడడం వల్ల మీ ఇద్దరి మధ్య దూరం పెరగడం మాత్రమే కాదు ఆరోగ్యం కూడా పాడైపోతుంది. మీ సమస్య ఏంటో మీరు అర్థం చేసుకున్నారు, మారతానని చెప్పారు అది ఆచరణలో చూపించండి. అప్పుడే స్నేహతో పాటు మీరూ సంతోషంగా ఉండొచ్చు' అని చెప్పి పంపించాము.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వై వరలక్ష్మి 9948794051

నడుం నొప్పి వేధిస్తుంటే..



ప్రస్తుతం నడుం నొప్పితో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మారిన జీవన విధానం, వ్యాయామం తగ్గడం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా నడుం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో నడుం నొప్పి సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు కొన్నిరకాల సహజ చిట్కాలు ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లోనే నడుం నొప్పిని తగ్గించే ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

నడుం నొప్పిని తగ్గించేందుకు ఐస్ ప్యాక్ బాగా ఉపయోగపడుతుంది. నొప్పిగా ఉన్న ప్రదేశంలో ఐస్ ప్యాక్‌ను 20 నుంచి 25 నిమిషాల పాటు అప్లయి చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. లేదంటే ఒక గుడ్డలో ఐస్ ప్యాక్స్ వేసుకొని రుద్దినా ఫలితం ఉంటుంది. అలాగే వేడి నీటి బాటిల్ లేదా హీట్ ప్యాడ్‌ను ఉపయోగించినా నొప్పి తగ్గుతుంది. బిగుసుకు పోయిన నరాలు సడలి నొప్పి తగ్గుతుంది.

తులసి, అల్లం కూడా వెన్ను నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఒక అల్లం ముక్కను తీసుకొని నీటిలో వేసి బాగా మరిగించాలి. అనంతరం అల్లం నీటిలో తులసి ఆకులను వేసుకోవాలి. ఇలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఒళ్లు నొప్పులన్నీ దూరమవుతాయి. పసుపు కూడా వెన్ను నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం వాపును, నొప్పిని దూరం చేస్తుంది.

ఇక ఉప్పు, ఆవాలతో మసాజ్ చేసుకున్నా వెన్ను నొప్పి తగ్గుతుంది. ఆవాల నూనెలో కొంచెం ఉప్పు వేసి వేడి చేయాలి. అనంతరం ఆ ఆయిల్‌ను నొప్పి ఉన్న చోట అప్లయి చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కండరాల నొప్పి తగ్గుతుంది. వీటన్నింటితో పాటు రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి.నడుం నొప్పికి సంబంధించిన యోగాసనాలు వేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ■

టియర్ గ్యాస్..రబ్బర్ బుల్లెట్లు
రైతులపై ఉక్కుపాదం

(మొదటిపేజి తరువాయి)

నిర్వహించిన ర్యాలీలో రైతులు ముందుకు సాగారు. సాధ్యమైన చోటల్లా ముందుకు సాగాలని ఎస్కేఎం నిర్ణయాన్ని రైతులు అమలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తమను జైల్లో పెట్టి పోరాటాన్ని అణచివేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత కిసాన్ సభ నాయకుడు రూపేష్ వర్మ కూడా జైలుకు వెళ్లారు. శనివారం నేతలు సమావేశమై యూపీలో చేపట్టాల్సిన పోరాట వ్యూహంపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాజెక్టుల అవసరాల కోసం పెద్ద మొత్తంలో వ్యవసాయ భూమిని వదులుకోవాల్సిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతూ రెండేండ్లుగా ఇక్కడే నిరసనలు చేస్తున్నారు. నిరసన కేంద్రం వద్ద యూపీ పోలీసుల అదనపు సిబ్బందిని మోహరించారు.

శంభు సరిహద్దులో అన్నదాతపై గురి

పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభులో రైతులు తిరిగి ప్రారంభించిన ఢిల్లీ చలో మార్చ్‌పై హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించింది. బీకేయూ అధ్యక్షుడు సూర్జీత్ సింగ్ ఫుల్‌తో సహా అనేక మంది గాయపడ్డారు. శుక్రవారం ఉదయం 101 మంది రైతులు శాంతియుతంగా పాదయాత్ర ప్రారంభించారు. రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ఏడంచెల కంచెలను సిద్ధం చేశారు. మొదటి అడ్డుగోడలను తొలగించుకుని రైతులు సరిహద్దు దాటిన వెంటనే టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లతో దాడి ప్రారంభమైంది. ట్రాక్టర్లు లేకుండా వస్తున్న రైతులను అడ్డుకోవద్దని హైకోర్టు ఆదేశించినా ఆ ప్రాంతంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు ప్రకటించి పోలీసులు దౌర్జన్యానికి దిగటంతో.. పలువురు గాయపడ్డారు. సహచర రైతులే వారికి సమీపంలోనే వైద్యసేవలందించారు. ఖాకీల వీరంగంతో పాదయాత్రను తాత్కాలికంగా విరమిస్తున్నట్టు ప్రకటించిన రైతు నాయకుడు సర్వన్‌సింగ్ పత్తర్.. శనివారం తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో నిలిపివేసిన ఢిల్లీ చలో మార్చ్‌ను ఎస్కేఎం (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా తిరిగి ప్రారంభించాయి. ఎంఎస్‌పీ చట్టాన్ని అమలు చేయడం, రుణమాఫీ, పంటల బీమా తదితర డిమాండ్లతో ఢిల్లీ చలో మార్చ్ సాగుతోంది. రైతుల ఢిల్లీ చలో మార్చ్ నేపథ్యంలో అంబాలాలో 11 గ్రామాల్లో ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవలను కూడా నిషేధించారు. ఈ నిషేధం డిసెంబర్ 9 వరకు ఉంటుందని హర్యానా ప్రభుత్వం తెలిపింది.

మోడీ-అదానీ భాయ్ భాయ్

(మొదటిపేజి తరువాయి)

చేశారు. అదానీని అరెస్ట్ చేయాలన్నారు. అదానీ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు మోడీ సర్కార్ భయపడుతోందని ప్రియాంక గాంధీ తెలిపారు. ఇలాంటి పరిస్థితి అసలు ఎందుకు వచ్చిందని కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదానీ వ్యవహారంపై దద్దరిల్లిన లోక్‌సభ

లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్షాలు అదానీ వ్యవహారంపై ఆందోళన చేపట్టాయి. దీంతో సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు 'మోడీ అదానీ భాయ్ భాయ్' అని రాసిన నల్ల మాస్కులు ధరించారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై 'ద్రోహి' అంటూ దూషించినందుకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రపై కాంగ్రెస్ ఎంపీ హిబి ఈడెన్ ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు.

రాజ్యసభలో డబ్బుల కట్టల కలకలం

రాజ్యసభలో డబ్బుల కట్టల వ్యవహారం కలకలం సృష్టించింది. దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య గందరగోళం నెలకొంది. రాజ్యసభలో గురువారం రూ.500 నోట్ల కట్టలు కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటులో దొరికాయని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అన్నారు. దీనిపై విచారణకు ఆదేశించానని తెలిపారు. అభిషేక్ సింఘ్వీ పేరు ఎత్తడంపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ జరుగుతుందని చెప్పినప్పుడు, ఫలాన సభ్యుడి పేరును ఎలా ప్రకటిస్తారని ధ్వజమెత్తారు.



నేను 1.30 గంటలకే పార్లమెంట్ నుంచి వెళ్లిపోయ్యా అభిషేక్ సింఘ్వీ

అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. "ఇప్పుడే మొదటిసారి విన్నా. ఇప్పటి వరకు దాని గురించి వినలేదు. నేను రాజ్యసభకి వెళ్ళేటప్పుడు ఒక రూ.500 నోటును తీసుకువెళతాను. మొదటిసారి విన్నాను. నేను నిన్న మధ్యాహ్నం 12.57 గంటలకు సభలోకి వచ్చాను. మధ్యాహ్నం 1 గంటకు సభ్యులు ఎక్కువ మంది వచ్చారు. అప్పుడు నేను 1:30 గంటల వరకు అయోధ్య ప్రసాద్‌తో క్యాంటీన్‌లో కూర్చున్నాను. ఆపై నేను పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను" అని కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ అన్నారు. తన సీటుపై ఉన్న నగదు గురించి తనకు తెలియదనీ, చైర్మెన్ జగదీప్ ధన్కర్ ప్రకటన ద్వారా మాత్రమే ఈ సంఘటన గురించి తెలుసుకున్నానని పేర్కొన్నారు. రాజ్యసభలో నోట్ల ఘటనపై దర్యాప్తు చేయాలని అభిషేక్ సింఘ్వీ డిమండ్ చేశారు. తన సీటు నుంచి నగదు రికవరీ విచిత్రమనీ, ఇది ముమ్మటికి భద్రతాలోపమని తెలిపారు. ఎవరైనా సభ్యుడు సభకు గైర్హాజరైతే, ఆయన సీటుపైన గంజాయి వేయకుండా గాజు ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేయాలని సింఘ్వీ డిమాండ్ చేశారు. ప్రతి సమస్యపై రాజకీయాలతో ముడిపెట్టడం మన వ్యవస్థను చెడుగా చూపుతుందని స్పష్టం చేశారు. సభలోని ప్రతిదీ "చౌక వ్యూహాలు", ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారితీయకూడదనీ, "ఎంపీల స్థాయిని కించపరిచేలా" చేయరాదని అన్నారు. ఎంపీలు ఇంటికి వెళ్లే ముందు తమ సీటుకు తాళం వేసి ఉండేలా ప్రతీ సీటు చుట్టూ ముండ్ల తీగలు వేయాలని లేదా గ్లాస్ ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యతో అన్ని సమస్యలకూ పరిష్కారం

(మొదటిపేజి తరువాయి)

సాధ్యమవుతుంది. రేపటి సమసమాజ నిర్మాణానికి మీరు కీలకం. చదువు మీద దృష్టి పెట్టండి, జీవితంలో అన్ని అవకాశాలనూ వినియోగించుకోండి" అని డిప్యూటీ సీఎం విద్యార్థులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ చూపిన మార్గంలోనే నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ డా. కె.విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వర్‌రావు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణ పరిమితి పెంపు

ముంబయి : అధిక వడ్డీ రేట్లతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణ గ్రహీతలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరోమారు నిరాశనే మిగిల్చింది. మరోవైపు, రైతులకు రుణ పరిమితిని పెంచి.. వ్యవసాయ రంగానికి కొంత ఉపశమనం కలిగించింది. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షా (ఎంపీసీ) భేటీ నిర్ణయాలను శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. చిన్న, సన్నకారు రైతులకు తనఖారహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.1.6 లక్షలుగా ఉన్నది. పెంచిన రుణ పరిమితిని రైతులు ఎలాంటి తనఖా లేకుండా బ్యాంక్‌ల నుంచి పొందవచ్చన్నారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రుణ పరిమితిని పెంచామని శక్తికాంత తెలిపారు. 2019లో ఈ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకున్నది.

కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా కొనసాగించాలని ఆర్బీఐ నిర్ణయించింది. అయితే, బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించాలని భావించినట్టు శక్తికాంత తెలిపారు. ఇందుకోసం నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామన్నారు. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ నిర్ణయంతో బ్యాంకింగ్‌లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఖాతాదారుల డిపాజిట్లలో కొంత సొమ్మును ఆర్బీఐ వద్ద జమ చేయడమే సీఆర్ఆర్. దీంతో డిపాజిట్‌దారుల సొమ్ముకు రక్షణ కల్పించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం. అదేవిధంగా, ఇకపై చిన్న బ్యాంకులు కూడా యూపీఐ ద్వారా క్రెడిట్ లైన్‌ను ఆఫర్ చేసేందుకు అనుమతి కల్పించినట్టు శక్తికాంత తెలిపారు.

వృద్ధి 6.6 శాతమే..

వరుసగా 11వ సారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్టు శక్తికాంత వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి ఈ వడ్డీ రేటు మారలేదు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి కూడా మార్పులు చేయొద్దని నిర్ణయించామన్నారు. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధి రేటు 6.6శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. గత సమీక్షలో ఈ అంచనా 7.2 శాతంగా ఉంది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాల కంటే భారీగా తగ్గి 5.4 శాతంగా నమోదైంది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను జీడీపీ అంచనాలకు భారీగా కోత పెట్టింది. 2023-24లో ఏకంగా 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందని స్పష్టమవుతోంది. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్బీఐ పెంచింది. గతంలో దీన్ని 4.5శాతంగా పేర్కొనగా.. తాజాగా 4.8 శాతానికి పెరగొచ్చని విశ్లేషించింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చిందని శక్తికాంత తెలిపారు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయన్నారు. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నామన్నారు.

సైబర్ ఖాతాల పని పట్టాలి

అన్యాయంగా అమాయకుల సొమ్మును కొల్లగొడుతోన్న సైబర్ నేరగాళ్ల పని పట్టాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) భావించింది. అక్రమంగా కొట్టేసిన సొమ్మును నకిలీ ఖాతాలకు మళ్లించి ఆపై అవసరాలకు వాడుకుంటున్న 'మ్యూల్ అకౌంట్స్' పని పట్టాలని బ్యాంక్‌లకు ఆర్బీఐ సూచించింది. మ్యూల్ హంట్ పేరుతో ఆ ఖాతాలను ఏరిపారేయలని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి మ్యూల్ ఖాతాలను వినియోగిస్తున్నారన్నారు. మ్యూల్ ఖాతాలు సహా వివిధ ఆర్థిక మోసాలను అరికట్టడానికి 'జీరో ఫైనాన్షియల్ ఫ్రాడ్స్' పేరిట ఆర్బీఐ హ్యాకథాన్ నిర్వహిస్తోందన్నారు. దీంతో పాటు ఏఐ, మెషిన్ లెర్నింగ్‌తో పనిచేసే మ్యూల్ హంటర్ ఏఐ మోడల్‌ను ఆవిష్కరించామని చెప్పారు. తమ రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తోందని శక్తికాంత తెలిపారు. ఇది మ్యూల్ ఖాతాలను సమర్థంగా గుర్తించగలదన్నారు. రెండు పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్షల్లో సత్ఫలితాలు వచ్చాయని చెప్పారు. మ్యూల్ ఖాతాలకు చెక్ పెట్టేందుకు మిగిలిన బ్యాంకులు కూడా ఇన్నోవేషన్ హబ్‌తో జట్టు కట్టాలన్నారు. బ్యాంకులు కూడా సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడంతో పాటు సైబర్ మోసాల నివారణ, లావాదేవీలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

మార్కెట్లకు రుచించలే..

ఆర్బీఐ నిర్ణయాలు స్టాక్ మార్కెట్లు, ఇన్వెస్టర్లకు రుచించలేదు. దీంతో వరుసగా ఐదు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు శుక్రవారం బ్రేక్ పడింది. వృద్ధి రేటు తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల యథాతథం ప్రకటనలతో అమ్మకాలు చోటు చేసుకున్నాయి. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ తుదకు 57 పాయింట్ల నష్టంతో 81,709కు జారింది. నిఫ్టీ 36 పాయింట్ల నష్టంతో 24,673 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్అండ్‌టీ, ఐటీసీ షేర్లు అధికంగా లాభపడగా.. అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ సూచీలు అధిక నష్టాలను చవి చూశాయి.

ఎమ్మెల్యే హరీశ్‌రావు గృహనిర్బంధం

(మొదటిపేజి తరువాయి)

పోయే వారిని సైతం అడ్డుకున్నారు. దాంతో పోలీసుల తీరును స్థానికులు తప్పుబట్టారు.

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ : హరీశ్

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇది నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేయడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వ ప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి నగరం నడిగడ్డపైన ఉన్న అంబేద్కర్ సైతం నివ్వరపోతున్నట్టు ఆరోపించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించారు.

మనుధర్మం మహిళా హక్కులకు వ్యతిరేకం

(మొదటిపేజి తరువాయి)

పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నేరం చేసిన వారిని శిక్షించేందుకు చట్టాలున్నప్పటికీ అవి సరిగా అమలు కావడం లేదన్నారు. పాలకులు నేరస్థులకు కొమ్ముకాస్తున్న ఉదంతాలను అనేకం చూస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు చట్టాలను సక్రమంగా అమలు చేస్తే.. నేరాలు తగ్గే అవకాశమున్నదన్నారు. అంబేద్కర్ మహిళల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. వారి హక్కులను హరిస్తున్న మనుస్మృతిని ఆయన తగులబెట్టారని చెప్పారు. మహిళా వ్యతిరేక మనుధర్మాన్ని ఆర్ఎస్ఎస్, బీజేపీ తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. జాతీయ కోశాధికారి పుణ్యవతి మాట్లాడుతూ సమాజంలో అనాదిగా మహిళలపై చులకన భావం ఉందన్నారు. పురాణకాలంలోనే సీత దీన్ని ఎదిరించి భూమాత వద్దకు వెళ్ళి పోయిందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాల్లో లైంగికదాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత బీజేపీ పాలకులు కుల, మత బేధాలను పెంచి పోషిస్తుండటంతో కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి సహాయ కార్యదర్శులు బి. సరళ, కె.ఎస్. ఆశాలతతోపాటు వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

(మొదటిపేజి తరువాయి)

లాక్కోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని చెప్పారు. ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రజల హక్కుని లాక్కుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. షహదారా ప్రాంతం నుంచి 11,018 మంది ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా బీజేపీ దరఖాస్తు చేసిందని, వాటిలో 500 పేర్లపై క్రాస్ చెక్ చేసినపుడు 75 శాతం మంది ఆ ప్రాంతంలోనే నివసిస్తున్నట్లు తేలిందని చెప్పారు. 2020 ఎన్నికల్లో షహదారా అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ నేత రామ్ నివాస్ గోయల్ బీజేపీ నేత సంజయ్ గోయల్‌పై సుమారు 5,000 ఓట్ల తేడాతో విజయం సాధించారని కేజ్రీవాల్ గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గం నుంచి 11,000 మంది ఓటర్లను తొలగించనున్నారని, వారిలో అధికశాతం మంది ఆప్ మద్దతుదారులేనని తెలిపారు. ఒక నియోజకవర్గంలో ఆరు శాతం ఓట్లు తగ్గితే.. ఎన్నికలు నిర్వహించి ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. 2025లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను ఆప్ 62 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ ఎనిమిది స్థానాలకే పరిమితమైంది.

నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాల

ముగింపు వేడుకలు

మూడు రోజుల పాటు నిర్వహణ

పకడ్బందీ ఏర్పాట్లు చేయండి : సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా 7,8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముగింపు వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ముగింపు వేడుకల కార్యక్రమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌ను ఆదేశించారు. ముగింపు వేడుకలను ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో పారిశుధ్యం, తాగునీరు, టాయిలెట్, మొదలగు మౌలిక వసతుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై 8న జరిగే ఎయిర్‌షోకు భారత వైమానిక దళం అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. 9న ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే డ్రోన్ షోకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రముఖ సంగీత కళాకారులు వందేమాతరం శ్రీనివాస్, థమన్, రాహుల్ సిప్లిగంజ్ సంగీత కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో వేదికల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, కళాకారుల కోసం ప్రత్యేక గ్రీన్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలను అందరూ వీక్షించేలా రోడ్డుకిరువైపులా ఎల్ఈడీ స్క్రీన్‌లు సిద్ధం చేయాలన్నారు.

9న జరిగే సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం, బహిరంగసభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బహిరంగ సభలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను చేయాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాసరాజు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ జితేందర్, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్‌రావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీశ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎమ్‌డీ అశోక్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, వైమానిక దళ అధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్ అహంకార ధోరణి వీడలేదు

- తెలంగాణ కోసం ఏం త్యాగం చేశారో చెప్పండి
- కిషన్‌రెడ్డికి పేదల గురించి మాట్లాడే అర్హత లేదు :టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్
- ఊరూరా సోనియా జన్మదిన వేడుకలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అధికారం కోల్పోయినా మాజీ మంత్రి కేటీఆర్ తన అహంకార ధోరణి వీడలేదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేటీఆర్, కవిత ఏం త్యాగం చేశారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు తిరిగి అధికారం వస్తుందంటూ ఆయన పగటి కలలుకంటున్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని...కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం 55వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ దోచుకున్న కుటుంబం ఏదైనా ఉందంటే, అది కేసీఆర్ కుటుంబమని తెలిపారు. బీఆర్ఎస్ హయంలో స్వేచ్ఛ కొరవడిందని విమర్శించారు. సీఎం రేవంత్ హయంలో స్వేచ్ఛకు కొదవ లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వాడిన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉందని చెప్పారు. చట్టం ఎవరికీ చుట్టం కాదన్నారు. పదేండ్ల నిరంకుశ పాలనకు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు.

భళా సూర్యవంశీ

- 36బంతుల్లో 67 పరుగులు
- అండర్ -19 ఆసియా కప్ ఫైనల్లో భారత్
- టైటిల్‌కై 8న బంగ్లాదేశ్‌తో ఢీ



షార్జా : ఆసియా కప్(అండర్-19) ఫైనల్లోకి యువ భారత్ దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత్ ఏడు వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు చేతన్ శర్మ(3/34), కిరణ్ చోర్మలే(2/32), ఆయుశ్ మాత్రే(2/37), యుధజిత్ గుహా(1/19), హార్దిక్ రాజ్(1/30) కట్టడి చేశాడు. దీంతో శ్రీలంక జట్టు 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో లక్విన్ అభయ్‌సింఘే (69) టాప్ స్కోరర్. 174 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత యువ జట్టును వైభవ్ సూర్యవంశీ (36 బంతుల్లో 67; 6ఫోర్లు, 5సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో 21.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. భారత ఇన్నింగ్స్‌లో ఆయుశ్ మాత్రే(34), ఆంద్రీ సిద్దార్థ్(22), కెప్టెన్ మొహమ్మద్ అమాన్(25 నాటౌట్), కేపీ కార్తికేయ(11) రాణించారు. లంక బౌలర్లలో విహాస్ తేవ్మిక, విరన్ చముదిత, ప్రవీణ్ మనీషా తలో వికెట్ పడగొట్టారు. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ 1.10 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ వేలంలో పాల్గొన్న అత్యంత పిన్న వయస్కుడిగా సూర్యవంశీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం సూర్యవంశీ వయసు 13 ఏళ్లు.

పాక్‌ను చిత్తు చేసిన బంగ్లాదేశ్ :

అంతకుముందు జరిగిన తొలి సెమీఫైనల్లో పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 37 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌట్ కాగా.. బంగ్లాదేశ్ 22.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డిసెంబర్ 8న జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ భారత్‌ను ఢీకొంటుంది.



బ్యాటర్ల వైఫల్యం

- ఇండియా 180ఆలౌట్, ఆస్ట్రేలియా 86/1
- పింక్‌బాల్ టెస్ట్

అడిలైడ్ : పింక్ బాల్ డే/నైట్ టెస్టులో తొలిరోజు మరోసారి భారత బ్యాటర్ల వైఫల్యం కొనసాగింది. పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 150పరుగులకే కుప్పకూలిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన రెండోటెస్ట్‌లో తొలిరోజు కేవలం 180పరుగులకే ఆలౌటైంది. అనంతరం ఆస్ట్రేలియా తొలిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 86 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా ఇంకా 96పరుగులు వెనుకబడి ఉంది. ఆసీస్ బ్యాటర్లలో ఖవాజా(13) ఔటయ్యాడు. ఖవాజాను బుమ్రా ఔట్‌చేశాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి నాథన్ మెక్‌స్వీనే(38), లబూషేన్(20) క్రీజ్‌లో ఉన్నారు. అడిలైడ్ స్టేడియంలో రెండుసార్లు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో కొంతసేపు మ్యాచ్‌ను నిలిపివేశారు. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇండియాకు.. ఆసీస్ పేసర్లు గట్టి షాక్ ఇచ్చారు. వరుసగా వికెట్లను పడగొట్టారు. తొలి సెషన్‌లో 82 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోగా, రెండో సెషన్‌లో 98 పరుగులు చేసి మిగిలిన ఆరు వికెట్లను కోల్పోయింది. తొలిసెషన్ ఇండియా. కేవలం 44.1 ఓవర్లలో 180 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ ఇరగదీశాడు. భారత్‌తో అడిలైడ్‌లో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అయితే స్టార్క్ 48 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

18బంతుల్లో 3వికెట్లు..

టీమిండియా లంచ్ విరామానికి ముందు చివరి 18బంతుల్లో మూడు వికెట్లు కోల్పోయింది. కెఎల్ రాహుల్, గిల్, కోహ్లి వికెట్లను చేజార్చుకొని కష్టాల్లో పడింది. ఇన్నింగ్స్ తొలి బంతికే జైస్వాల్ ఔట్ కాగా.. 2వ వికెట్‌కు కెఎల్ రాహుల్-గిల్ 69పరుగులు జతచేశారు. ఈ జోడీని స్టార్క్ విడదీశాడు. వీరిద్దరూ నిలకడగా ఆడుతూ అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అయితే 18.4వ ఓవర్‌లో రాహుల్‌ను మిచెల్ స్టార్క్ ఔట్ చేశాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లి.. 7 పరుగులు చేసి స్టార్క్ (20.1 ఓవర్) బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లో గిల్ (51 బంతుల్లో 31 పరుగుల) కూడా ఔటయ్యాడు. దీంతో 3 ఓవర్ల వ్యవధిలోనే ముగ్గురు టాపార్డర్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు చేరడంతో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. స్టార్క్(6/48) కెరీర్ బెస్ట్ బౌలింగ్ నమోదు చేశాడు.



మళ్లీ మెరిసిన నితీశ్

పింక్ బాల్ టెస్టులో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(42) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ దెబ్బకు భారత స్టార్ బ్యాటర్లు తడబడ్డా.. నితీశ్ చివరి వరకు క్రీజ్‌లో నిలిచి భారత్ గౌరవప్రద స్కోర్‌కు దోహదపడ్డాడు. 109 పరుగుల వికెట్ కీపర్ రిషబ్ పంత్(21) ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన నితీశ్.. 54బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 42పరుగులు చేశాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో జట్టు స్కోర్‌ను 180పరుగులకు చేర్చి చివరి వికెట్‌గా పెవీలియన్‌కు చేరాడు.

పింక్‌బాల్ టెస్ట్‌కు రికార్డుస్థాయిలో అభిమానులు

అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమైన డే అండ్ నైట్ టెస్ట్‌కు రికార్డుస్థాయిలో అభిమానులు హాజరయ్యారు. తొలిరోజు ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు సుమారు 36,255మంది ప్రేక్షకులు హాజరయ్యారు. దీంతో 12 ఏండ్ల క్రితం నమోదైన 36,000 (పింక్‌బాల్ టెస్ట్) రికార్డు బ్రేక్ అయ్యింది. అలాగే భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య టెస్ట్‌ను అత్యధికంగా 2011-12లో 35,081 ప్రేక్షకులు వీక్షించగా.. తాజాగా ఆ రికార్డు కూడా బద్దలైంది.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్ : జైస్వాల్ (ఎల్‌బి)స్టార్క్ 0, కెఎల్ రాహుల్ (సి)స్వీనే (బి)స్టార్క్ 37, గిల్ (ఎల్‌బి)బోలండ్ 31, కోహ్లి (సి)స్మిత్ (బి)స్టార్క్ 7, పంత్ (సి)లబూషేన్ (బి)కమిన్స్ 21, రోహిత్ (ఎల్‌బి)బోలండ్ 3, నితీశ్‌రెడ్డి (సి)హెడ్ (బి)స్టార్క్ 42, అశ్విన్ (ఎల్‌బి)స్టార్క్ 22, హర్షిత్ రాణా (బి)స్టార్క్ 0, బుమ్రా (సి)ఖవాజా (బి)కమిన్స్ 0, సిరాజ్ (నాటౌట్) 4, అదనం 13. (44.1 ఓవర్లలో ఆలౌట్) 180పరుగులు.

వికెట్ల పతనం : 1/0, 2/69, 3/77, 4/81, 5/87, 6/109, 7/141, 8/141, 9/176, 10/180

బౌలింగ్ : స్టార్క్ 14.1-2-48-6, కమిన్స్ 12-4-41-2, బోలండ్ 13-0-54-2, లియాన్ 1-0-6-0, మిచెల్ మార్ష్ 4-0-26-0.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : ఖవాజా (సి)రోహిత్ (బి)బుమ్రా 13, స్వీనే (బ్యాటింగ్ 38, లబూషేన్ (బ్యాటింగ్) 20, అదనం 15. (33ఓవర్లలో వికెట్ నష్టానికి) 86పరుగులు.

వికెట్ల పతనం : 1/24

బౌలింగ్: బుమ్రా 11-4-13-1, సిరాజ్ 10-3-29-0, హర్షిత్ రాణా 8-2-18-0, నితీశ్ రెడ్డి 3-1-12-0, అశ్విన్ 1-1-0-0.



తలైవాస్ ఘన విజయం

ప్రొ కబడ్డీ సీజన్-11

పూణే : ప్రొ కబడ్డీ సీజన్-11లో తమిళ్ తలైవాస్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. శుక్రవారం ఏకపక్షంగా సాగిన పోటీలో తమిళ్ జట్టు 40-27పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తుచేసింది. తమిళ్ జట్టులో మోయిన్(13) రైడ్స్‌లో రాణించగా.. సౌరభ్(7), ట్యాకిల్స్‌లో మెరిసారు. ఇక గుజరాత్ జట్టులో హిమాన్షు(11) రైడ్స్‌లో ఒంటరి పోరాటం చేయగా.. ట్యాకిల్స్‌లో నిరాశపరిచారు. మొత్తమ్మీద తమిళ్ జట్టు నాలుగుసార్లు గుజరాత్‌ను, గుజరాత్ జట్టు రెండుసార్లు తమిళ్ జట్టును ఆలౌట్ చేశాయి. తమిళ్ జట్టు 23పాయింట్లను రైడ్‌ల ద్వారా 13పాయింట్లను ట్యాకిల్స్ ద్వారా సాధించింది. దీంతో 15మ్యాచ్‌లు ముగిసేసరికి తమిళ్ జట్టు 33పాయింట్లతో 9వ, గుజరాత్ జట్టు 29పాయింట్లతో 11వ స్థానంలో ఉన్నాయి.

నవచిత్రం

వైభవంగా 'మనదేశం' 75 వసంతాల వేడుక



తెలుగు సినిమా చరిత్రలో ఎన్టీఆర్‌కి ఉన్న స్థానం చాలా ప్రత్యేకమైనది. ఆయన నటుడిగా 'మన దేశం' చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యారు.

ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో తెరకెక్కిన 'మనదేశం' 24-11-1949న విడుదలై, దిగ్విజయంగా 75 వసంతాలను పూర్తి చేసుకుంది. స్వాతంత్ర ఉద్యమం నేపథ్యంలో సాగిన ఈ సినిమా అటు విమర్శకులు, ఇటు ప్రేక్షకుల మన్ననలు పొందింది. తన అసమాన నటనతో తొలి చిత్రంతోనే ఎన్టీఆర్ ప్రేక్షకుల ప్రశంసలు సొంతం చేసుకున్నారు. ఎన్టీఆర్ నటించిన తొలి చిత్రం 'మన దేశం' 75 ఏండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈనెల 14వ తేదీన విజయవాడలో ఓ వేడుకను వైభవంగా నిర్వహించబోతున్నారు. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణా స్టేట్ చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ దర్శకుల సంఘం.. తరపున అందరూ కలసి ఈ వేడుక నిర్వహణ గురించి కూలంకషంగా చర్చించారు. అలాగే ఈ వేడుకకు నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు, పంపిణీదారులు ఇలా.. అందరూ ఈ వేడుకకు భారీగా తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



'పుష్ప 2' అరుదైన రికార్డ్

రూ.294 కోట్ల గ్రాస్‌ని కలెక్ట్ చేసి భారతీయ సినీ చరిత్రలోనే తొలిరోజు అత్యధిక కలెక్షన్లు కలెక్ట్ చేసిన ఘనతను 'పుష్ప 2' సాధించింది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా భారతదేశ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ కలెక్షన్స్‌తో మరో కొత్త రికార్డు సృష్టించింది.

2022లో విడుదలైన 'ఆర్‌ఆర్‌ఆర్' మొదటి రోజు గ్రాస్ కలెక్షన్స్ 233 కోట్లు కాగా, అల్లు అర్జున్ 'పుష్ప 2' ఈ రికార్డును సునాయాసంగా దాటేసింది. మొదటి రోజే రూ. 294 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌తో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. గత రికార్డులు అన్నింటినీ తిరగరాస్తూ సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాగా నిలిచింది. నైజంలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం మొదటి రోజు రూ.23 కోట్లు కలెక్ట్ చేయగా, ఈ చిత్రం రూ.30 కోట్లు కలెక్ట్ చేస్తూ నైజాం రికార్డు కూడా తిరగరాసి, ఫస్ట్‌ప్లేస్‌లో నిలిచింది. అలాగే హిందీలో ఎన్నడూ లేని విధంగా టాప్ సినిమాగా రికార్డు సృష్టించింది. మొదటి రోజు రూ.72 కోట్ల కలెక్షన్స్‌తో హిందీ సినిమా చరిత్రలోనే నూతన రికార్డ్ క్రియేట్ చేసింది. డే వన్ రికార్డులో అల్ టైం రికార్డ్‌ను క్రియేట్ చేసింది. 'పుష్ప 2' బ్లాక్ బస్టర్ హిట్ మాత్రమే కాదు. తెలుగువారి కీర్తి కూడా పెంచే స్థాయిలో భారీ బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఆనందంగా ఉందని మేకర్స్ తెలిపారు.

మీకు సుపరిచితుడు మీలో ఒకడు.. మీ సాగర్



రామ్

క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో రామ్. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్‌ను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు.

నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈ సినిమా హీరోగా రామ్‌కి 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. 'మీకు సుపరిచితుడు... మీలో ఒకడు... మీ సాగర్' అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు.

రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నింటికీ మించి రామ్ ముఖంలో నవ్వు... ఫస్ట్ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు రెగ్యులర్ షూటింగ్ మొదలైందని దర్శక, నిర్మాతలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో చిత్రీకరణ జరుగుతోంది.

రామ్‌కి జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్ : అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, మ్యూజిక్: వివేక్ - మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, కథ - కథనం - దర్శకత్వం: మహేష్ బాబు పి.

స్నేహితుడి కోసం..



పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తినే ఐస్ క్రీమ్‌లను రుచితో పాటు నాణ్యతతో అందించడమే లక్ష్యంగా 'డెయిరీ ట్రెండ్స్' అనే సంస్థను స్థాపించారు శ్యాంసుందర్ రెడ్డి.

శుక్రవారం అమీర్‌పేట్ మ్యారిగోల్డ్ హోటల్‌లో డెయిరీ ట్రెండ్స్ సంస్థ లోగో, ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, హీరో విశ్వక్‌సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,'రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్ళడంలో, ఉపాధి కల్పనలో ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార పరిశ్రమలు ఎంతో కీలకం' అని తెలిపారు.

'ఇది కమర్షియల్ ఈవెంట్ కాదు. నా స్నేహితుడి కోసం ఇక్కడకు వచ్చాను. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకూ ఇద్దరం కలిసి చదువుకున్నాం. నాకు లాంచింగ్ విషయం తెలియగానే, నేనే వస్తా అని చెప్పా. 'లైలా' షూటింగ్ కోసం నైట్ షెడ్యూల్స్ జరుగుతున్నాయి. లుక్ రివీల్ కాకూడదని అనుకున్నా. కానీ మాస్క్ పెట్టుకుని వస్తే బాగోదని ఇలా వచ్చేశా. డెయిరీ ట్రెండ్స్ ఐస్ క్రీమ్ బ్రాండ్ బాగా పాపులర్ అవ్వాలి. నా మిత్రుడికి మంచి పేరు తీసుకురావాలి. ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వాళ్లు ఎవరూ ఉండరు. ప్రతి ఒక్కరికీ కావాల్సిన అన్ని ఫ్లేవర్స్ కూడా డెయిరీ ట్రెండ్స్‌లో అందుబాటులో ఉన్నాయి. నేను కూడా టేస్ట్ చేశాను. అన్ని ఫ్లేవర్స్ చాలా టేస్టీగా ఉన్నాయి. అలాగే క్వాలిటీ కూడా చాలా బాగుంది. అందరూ తప్పకుండా టేస్ట్ చేయండి' అని విశ్వక్‌సేన్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో డెయిరీ ట్రెండ్స్ సీఈవో శ్యాంసుందర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, నిర్మాత బండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌ఫుల్ కంటెంట్‌తో

పాన్ ఇండియా సినిమా




సాయి దుర్గ తేజ్

'విరూపాక్ష', 'బ్రో' వంటి బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత హీరో సాయి దుర్గ తేజ్ ఓ పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నారు. ఇది ఆయన హీరోగా నటిస్తున్న 18వ చిత్రం. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నారు.

'హనుమాన్' వంటి సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈనెల 12న ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్, గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన 'ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ' వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. ఇందులో సాయి దుర్గ తేజ్ మునుపెన్నడూ చేయని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. ఆయన సరసన హీరోయిన్‌గా ఐశ్వర్య లక్ష్మి నటిస్తోంది. బి.అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల తదితరులు ఇతర ముఖ్యతారాగణం.

'జాట్'.. పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్



సన్నీ డియోల్

బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ 'జాట్' కోసం డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో ఫస్ట్ టైం పని చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.

తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఎగ్జైట్‌మెంట్‌ని మరింతగా పెంచింది. రెండు పాత్రల మధ్య సాగే డైలాగ్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. వారిలో ఒకరు పోలీసు ఆఫీసర్ చెప్పే డైలాగ్ హీరో నటోరియస్ నేచర్, శత్రువులను భయపెట్టే విధ్వంస మార్గాన్ని తెలియజేస్తోంది. విలన్స్ చేతులు, కాళ్లను గొలుసులతో కట్టి ఉంచిన సన్నీ డియోల్ క్యారెక్టర్ ఇంటెన్స్ ఇంట్రడక్షన్‌ని ప్రజెంట్ చేస్తోంది.

టీజర్‌లోని చాలా మూమెంట్స్ సన్నీ డియోల్ ఫిజిక్ ప్రజెన్స్, క్యారెక్టర్ గురించి తెలియజేస్తున్నాయి. మ్యాసీవ్ ఫ్యాన్‌ని ఉపయోగించి చేసిన ఫైట్ సీక్వెన్స్ అదిరిపోయింది. రణదీప్ హుడాను మెయిన్ విలన్‌గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్‌తో ముగిసింది. రాపిడ్-ఫైర్ యాక్షన్, స్టన్నింగ్ విజువల్స్‌తో టీజర్ రోలర్-కోస్టర్ రైడ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ప్రతి సన్నివేశంతో ఆడియన్స్‌ని సీట్ ఎడ్జ్‌న ఉంచుతుంది. గ్లింప్స్ సూచించినట్లుగా సన్నీ డియోల్, రణదీప్ హుడా మధ్య ఇంటెన్స్ ఫేస్ ఆఫ్ మెయిన్ హైలెట్‌లలో ఒకటి. వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: రిషి పంజాబీ, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

మారుతి కార్ల ధరల పెంపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకి కూడా ధరల పెంపును ప్రకటించింది. ఇప్పటికే ఆడి, హ్యుందాయ్ మోటార్ కంపెనీలు ధరలు పెంచాలని నిర్ణయించగా.. తాజాగా మారుతి సుజుకి అదే బాటలో నిర్ణయం తీసుకుంది. కొత్త ఏడాది జనవరి ఒక్కటో తేది నుంచి తమ కార్ల ధరలను నాలుగు శాతం పెంచుతున్నట్లు శుక్రవారం వెల్లడించింది. కార్ల తయారీ ఖర్చులు పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మారుతి సుజుకి పేర్కొంది. ఇప్పటికే హ్యుందాయ్ మోటార్స్ తమ వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు తెలిపింది.

11న ఐపిఒకు సాయి లైఫ్ సైన్సెస్

నవ తెలంగాణ - హైదరాబాద్

సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ డిసెంబర్ 11న ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నట్లు ప్రకటించింది. ఈ ఇష్యూలో రూ.1 ముఖ విలు కలిగిన ఈక్విటీ షేర్ ధరల శ్రేణీని రూ.522-549గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం డిసెంబర్ 10న ఇష్యూ తెరిచి ఉటుందని పేర్కొంది. కనీసం 27 ఈక్విటీ షేర్లు బిడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ఇష్యూ కింద రూ.950 కోట్ల వరకు నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ తెలిపింది. ఇందులో రూ.720 కోట్లను అప్పులు చెల్లించడానికి.. మిగితా మొత్తం కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు వెల్లడించింది.

ఇసుజు మోటార్స్ 'ఐ కేర్ వింటర్ క్యాంప్'

హైదరాబాద్ : ఆటోమొబైల్ కంపెనీ ఇసుజు మోటార్స్ ఇండియా దేశ వ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ప్రారంభించనున్నట్లు తెలిపింది. డిసెంబర్ 9 నుంచి 14వ తేది వరకు తమ అన్ని అధీకృత డీలర్ సర్వీసు అవుట్‌లెట్‌లో ఈ సేవలను పొందవచ్చని పేర్కొంది. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు తగ్గింపు ధరలతో సర్వీసు సేవలు సహా ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చని తెలిపింది.

బంగారం బిస్కెట్లకు హాల్‌మార్కింగ్

న్యూఢిల్లీ : బంగారం కడ్డీలపై కూడా ఇకపై హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం సిఐఐ ప్రతినిధులతో జరిగిన ఓ సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే ఈ విషయాన్ని తెలిపారు. నాణ్యత కోసం బంగారం బిస్కెట్లపైనా హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేయాలని యోచిస్తున్నామన్నారు. ప్రతీ అభరణంపై హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తూ 2021 జూన్‌లో నిర్ణయం తీసకున్నారు. ఇప్పటి వరకు 40 కోట్లకు పైగా పసిడి అభరణాలపై హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను వేశారు.

మాసెరటి ఎంఎస్‌జి రేసింగ్‌తో విటి మార్కెట్స్ భాగస్వామ్యం కొనసాగింపు

హైదరాబాద్ : మాసెరటి ఎంఎస్‌జి రేసింగ్‌తో భాగస్వామ్యంను మరోసారి కొనసాగిస్తున్నట్లు విటి మార్కెట్స్ తెలిపింది. డిసెంబర్ 7న పాలోలో ప్రారంభం కానున్న సీజన్11లోనూ కలిసి నడువనున్నట్లు పేర్కొంది. 2024-25 ఫార్ములా ఈ సీజన్ కోసం జట్టులోకి స్టోఫెల్ వాండూర్న్, జేక్ హ్యూస్ రాక మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపింది. ఫార్ములా ఇ ప్రచారంలో వీటీ మార్కెట్, మాసరాటి ఎంఎస్‌జి రేసింగ్‌కు ప్రాతినిధ్య వహిస్తున్న డ్రైవర్లను కలిగి ఉన్నట్లు పేర్కొంది.

యూన్ అధికారాల నిలిపివేత..

- పాలక కన్జర్వేటివ్ పార్టీ మద్దతు



సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ రాజ్యాంగ అధికారాల నిలిపివేతకు పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) చీఫ్ హన్ డాంగ్ హున్ శుక్రవారం మద్దతు తెలిపారు. యూన్ అధ్యక్ష బాధ్యతలు, అధికారాన్ని వెంటనే నిలిపివేయాల్సి వుందని పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. యూన్ తిరిగి మార్షల్ లాను విధించేందుకు యత్నించడం వంటి విపరీత చర్యలకు దిగే ప్రమాదం ఉందని అన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని నిరాధారమైన నిందలు వేస్తూ, కొందరు కీలక నేతలను అరెస్ట్ చేసి, నిర్బంధించాల్సిందిగా యూన్ దేశ డిఫెన్స్ కౌంటర్ ఇంటెలిజెన్స్ కమాండర్ (డిసిసి)ని ఆదేశించినట్లు తమకు నిఘా సమాచారం అందిందని హన్ తెలిపారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దాని ప్రజలను రక్షించడానికి అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ అధికార బాధ్యతలను తక్షణమే నిలిపివేయడం అత్యవసరమని తాను నిర్ణయించినట్లు చెప్పారు. మార్షల్ లా విధించడం రాజ్యాంగ విరుద్ధం అని గతంలో హన్ వాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు ఇప్పటికే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చ అనంతరం శనివారం ఓటింగ్‌కు వెళ్లనుంది.మార్షల్ లా విధించడంలో మిలటరీ పాత్రపై జడ్జీలతో దర్యాప్తు చేపడతామని ఉప రక్షణ మంత్రి కిమ్ సియోన్ హో ప్రకటించారు. విచారణలో మిలటరీ ప్రాసిక్యూటర్లు కూడా పాల్గొంటారని చెప్పారు. యూన్, మిలటరీ నేతలు రెండవ సారి మార్షల్ లా విధించవచ్చనే మీడియా వార్తలను ఖండించారు. మార్షల్ లా అమలు చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, రక్షణ శాఖ, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ దానిని కచ్చితంగా అంగీకరించరని కిమ్ పేర్కొన్నారు.

కొనసాగుతున్న దేశవ్యాప్త నిరసనలు

బుధవారం నుండి వేలాది మంది నిరసనకారులు సియోల్ వీధుల్లో ఆందోళన చేపడుతున్నారు. యూన్ వెంటనే రాజీనామా చేయాలని, దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధ్యక్షుడు రాజీనామా చేయకుంటే దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామని కొరియన్ కార్మిక సంఘాల సమాఖ్య (కెసిటియు) హెచ్చరించింది. ఈ నెల 11 నుండి నిరవధిక సమ్మెకు సమాయత్తమవుతోంది.

సురక్షిత భూమి హక్కులు లేవు



న్యూఢిల్లీ : దేశంలోని కార్మిక, చిన్న రైతు కుటుంబాలు తాము ఉండటానికి, వ్యవసా యానికి, ఇతర జీవనోపాధికి ఉపయోగించే భూమిపై సురక్షితమైన హక్కు లను కలిగి లేరు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా ఇదే పరిస్థితి ఉన్నది. 'సోషల్ రీసెర్చ్ కలెక్టివ్'తో కలిసి పనిచేసే పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. దీంతో ఈ కార్మిక, రైతు కుటుంబాలు వేధింపులను, పెనాల్టీలను, తొలగింపులు వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇది వారి ఆర్థిక అభద్రతకు దారి తీస్తుందని అధ్యయనం వివరిం చింది. ముఖ్యంగా, తొలగిం పులు, తరలింపుల కారణంగా పిల్లలకు హానిని కలిగిస్తుందనీ, ఇది పేదరికం పై తరాల ప్రభావాన్ని కలిగి ఉంటు ందని అధ్యయనం పేర్కొన్నది. ఈ ఏడాది జులై- ఆగస్టులో నిర్వహించిన ఈ సర్వేలో ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్, డెహ్రాడూన్, తమిళ నాడులోని రామనాథపురం, నీలగిరీస్ జిల్లాలల నుంచి మొత్తం 1840 మంది కార్మిక, చిన్నకారు రైతు కుటుంబాలు పాల్గొన్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలు ప్రభావిత కుటుంబాలపై పరిమిత ప్రభావాన్ని చూపిందనీ, అనేక కుటుంబాలూ ఇప్పటికే ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. హౌజింగ్ విషయంలో వీరు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. డెహ్రాడూన్‌లో 64 శాతం మంది, ఢిల్లీలో 66 శాతం మంది తమ పేరు మీద లేని స్థలంలో నివాసం ఉంటున్నారు. ఏది ఎవరి భూమి, ఏది ప్రభుత్వ భూమి అన్నది వారికి తెలియదు. ఇక కిరాయికి ఉంటున్నవారిలో చాలా మంది లిఖితపూర్వక ఒప్పందాన్ని కలిగిలేరు. డెహ్రాడూన్‌లో దాదాపు మూడోవంతు (29 శాతం), ఢిల్లీలో పది శాతం మంది 'తొలగింపు(బయటకు పంపటం)' బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఈ రెండు నగరాల్లో దాదాపు ఆరు నుంచి ఏడు శాతం మంది వాస్తవానికి ఈ 'తొలగింపు' చర్యకు గురయ్యారు. తమిళ నాడులో 81 శాతం మంది ఈ బెదిరింపులను ఎదుర్కోగా.. 19 శాతం మంది కిరాయికి ఉంటున్న ఇండ్లు, ప్రదేశం నుంచి బయటకు పంపబడ్డారు. తమకు పరిహారం కానీ, నివసించటానికి ప్రత్యామ్నాయ స్థలాలు కానీ అందలేదని తమిళనాడులోని 90 శాతం మంది తెలిపారు. అయితే, ఢిల్లీలో 60 శాతం మందికి ప్రత్యామ్నాయ మార్గం చూపబడిందనీ, అయితే ఇది అక్కడి నగర స్పష్టమైన పునరావాస విధానం ద్వారా సాధ్యపడి ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఢిల్లీలో తొలగింపునకు గురైన స్థలాలను బిల్డర్లు, కంపెనీలకు అప్పగించారని సర్వేలో పాల్గొన్నవారు తెలిపారు. అయితే, ఇలాంటి తొలగింపు చర్యలు ఏదైనా ప్రజా ప్రయోజనాన్ని సాధించిందా? అనే ప్రశ్నలు అందరిలోనూ తలెత్తుతున్నాయి. ఇక తొలగింపు చర్యను ఎదుర్కొని చాలా కుటుంబాలు చాలా తక్కువ నాణ్యతను కలిగి ఉన్న ఇండ్లలో నివసిస్తున్నాయి. డెహ్రాడూన్‌లో తొమ్మిదో వంతు మంది.. తమకు రెగ్యులర్ విద్యుత్ కనెక్షన్లు లేవని చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ పర్వత ప్రాంత ప్రజలు తమ ఇండ్లకు నల్లా కనెక్షన్లు లేవని వాపోయారు. నగరాల్లో ఉన్న కుటుంబాలు హౌజింగ్ విషయంలో ఈ విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇక గ్రామీణ ప్రాంత ప్రజల్లోనూ ఇంకోరకమై ఇబ్బందులున్నాయి. వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్, సాధారణ అవసరాలకు(కట్టెలు వంటివి) కావాల్సిన భూములను ఉపయోగించటంలో ఇక్కడి కుటుంబాలు గణనీయమైన సమస్యలను ఎదుర్కొం టున్నాయి. తెహ్రీ గర్వాల్‌లో 12.5 శాతం మందికి తాము ఉపయోగిస్తున్న భూమికి యజమాని ఎవరో తెలియదు. 90 శాతం మందికి పైగా అడవులను, కామన్ ల్యాండ్స్‌ను కొన్ని ప్రయోజనాల కోసం ఉపయోగించారు. కానీ, తెహ్రీ గర్వాల్‌లో ఈ ఉపయోగంపై ఎవరికీ సమోదిత హక్కులు లేవు. ఫలితంగా 16 శాతం మంది జరిమానాలను ఎదుర్కోగా, నాలుగు శాతం మంది అదుపులోకి తీసుకో బడటం, అరెస్టుకు గురికావటం వంటివి జరిగాయి. వ్యవసా య భూముల నుంచి ఖాళీ చేయిస్తామనే బెదిరింపులను ఎదుర్కొన్నామని తమిళనాడులో సర్వేలో పాల్గొన్నవారిలో ఐదో వంతు మంది చెప్పారు. సగం మందికి పైగా అటవీ భూములు, కామన్ ల్యాండ్స్‌ను ఉపయోగించగా.. ఆరు శాతం మంది మాత్రమే గుర్తింపు పొందిన హక్కులను కలిగి ఉన్నారు. ఈ సమస్యలను అధిగమించటానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కొంత వరకే చేరుకున్నాయి. తమిళనాడు మినహా ఎక్కువ మంది గృహ నిర్మాణ పథకాల కింద దరఖాస్తు చేసుకోలేదు. తమకు ఎలాంటి ప్రయోజనాలూ అందలేదని డెహ్రాడూన్‌లో 1.2 శాతం మంది చెప్పారు. అయితే, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో అటవీ హక్కుల చట్టం సమర్థవంతంగా అమలు కాలేదని అధ్యయనం వివరించింది.హౌజింగ్, వ్యవసాయం, మొదలైనవాటి కోసం భూమిని ఉపయోగించే వారి హక్కులను ప్రాధాన్యత ఎంపికగా గుర్తించాలనీ, హక్కులను గుర్తించలేనివారికి పునరావాసం హామీ ఇవ్వాలని అధ్యయంన సిఫారసు చేసింది. తక్కువ ధర గృహ పథకాలను, గృహ నిర్మాణానికి చట్టబద్ధమైన హక్కుల హామీలు, గృహనిర్మాణాన్ని అభివృద్ధి చేయటంలో కార్మికవర్గ సహకార సంఘాల ను విస్తరించాలని సూచించింది. సరసమైన గృహాలు, భూమి హక్కులను సంక్షేమ పథకాలుగా కాకుండా అభివృద్ధి జోక్యాలుగా చూడాలని వివరించింది.

> కార్మిక, చిన్నరైతు కుటుంబాలకు ఇబ్బందులు
> తొలగింపులు, పెనాల్టీలు వంటి వేధింపులు
> ఇది ఆర్థిక అభద్రతకు దారి తీస్తుంది
> తాజా అధ్యయనంలో వెల్లడి

నాలెడ్జ్ హబ్‌గా ఏపీ

- టెక్నాలజీ విప్లవంలాంటిది
- అధిక సంపదగలవారు పేదలను దత్తత తీసుకోవాలి
- డీప్ టెక్‌తో ఉపాధి, సంపదలను సృష్టిస్తాం
- ప్రతి మూడు నెలలకొకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్
- విశాఖలో 'డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి చంద్రబాబు



విశాఖ : నాలెడ్జ్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. విశాఖలోని నోవొటల్ హోటల్‌లో శుక్రవారం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్-2024'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'షేపింగ్ ది నెక్ట్స్ ఎరా ఆఫ్ గవర్నర్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ టెక్నాలజీ అనేది ఒక విప్లవంలాంటిదన్నారు. రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని తన హయాంలో అభివృద్ధి జరిగిందని వివరించారు. 1998లో ఐటి సెక్టార్ గురించి మాట్లాడిన తాను ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడడం సంతోషంగా ఉందన్నారు. నాడు పైసా ఖర్చు లేకుండా భూమి మాత్రమే పిపిపి విధానంలో ఇచ్చి హైటెక్ సిటీని హైదరాబాద్‌లో నిర్మించానని చెప్పుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో అమెరికా ఐటి పెద్దల వద్దకెళ్లి భారతీయ నైపుణ్యాల గురించి వివరించి ఐటిని ఇక్కడ అభివృద్ధి చేశానన్నారు. అప్పటి వరకూ 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో నేడు 250 వరకూ ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయని తెలిపారు. తాను గతంలో స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే చాలామంది విమర్శించారని, నేడు జీవితంలో టెక్నాలజీ భాగమైందని, ఐటిని ఉపయోగించకపోతే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మిగతా దేశాలతో పోటీ పడలేక చతికిలబడే వాళ్లమని అన్నారు. రాష్ట్రం లోనూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇకపై ప్రతి మూడు నెలలకు ఓసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని తెలిపారు.

ఎఐ, మెషిన్ లెర్నింగ్‌తో పలు సేవలు

రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెద్ద మొత్తంలో డేటా ఉందని, ఎఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసే సందేశాలు పంపేందుకు టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. పంటల్లో తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుల మందులను వినియోగిస్తామని తెలిపారు. డ్రోన్ సాయంతో శాంతిభద్రతలను కాపాడతామన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వైద్య సేవల ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను సిద్ధం చేస్తున్నామని, అందులో పది ప్రణాళికా సూత్రాలను తీసుకుని రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపిస్తామని అన్నారు. డీప్ టెక్‌తో ఉపాధి అవకాశాలను, సంపదలను సృష్టిస్తామని తెలిపారు. పేదలు ఉన్నత స్థాయిలోకి రావాలంటే అధిక సంపద కలిగిన వారు వారిని దత్తత తీసుకుంటే తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చన్నారు. దీనికోసం అందరూ చేతులు కలపాలని కోరారు. నాలెడ్జ్ ఎకానమీ భవిష్యత్ నగరంగా వైజాగ్ నగరం నిలుస్తుందని కితాబిచ్చారు. గత ఐదేళ్ల ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో అనేక వారసత్వ సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్ది ముందుకెళ్తున్నామని తెలిపారు.

విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి

సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌టిపిసి-ఎపిజెన్‌కో మధ్య ఒప్పందం జరిగిందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, గృహ అవసరాలకుపోను మిగిలింది గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, అదే తమ పారిశ్రామిక విధానమని పేర్కొన్నారు. సదస్సులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏడు ఎంఒయులు

డీప్ టెక్ సదస్సులో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జిఎఫ్ఎస్‌టి)కు, వివిధ కంపెనీలకు మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి. విద్య, వైద్య రంగాల్లో టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ స్టడీస్, మహిళా సాధికారత తదితర అంశాలపై జిఎఫ్ఎస్‌టితో సమగ్ర, జిఎస్ఆర్, ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్, జర్మన్ వర్సిటీ ఒప్పందాలు చేసుకోగా, గేమ్ కంపెనీ రెండు ఎంఒయులు చేసుకుంది. సిఎంఎస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలో ఎంఒయుల పత్రాలను మార్చుకున్నారు.

ఏపీలో అందరికీ స్మార్ట్ మీటర్లు

- టైమ్ ఆఫ్ దే టారిఫ్ అమలు చేస్తాం
- విధి విధానాలు చెప్పండి
- ఎపిఇఆర్‌సికి డిస్కంల ప్రతిపాదన



అమరావతి : ప్రజానీకంపై మరింతగా విద్యుత్ భారాలు మోపడానికి రంగం సిద్ధమౌతోంది. దీనిలోభాగంగా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులందరి ఇళ్లకు అమర్చడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఎపిఇఆర్‌సికి విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్)లు ప్రతిపాదనలు సమర్పించాయి. వార్షిక ఆదాయ అవసర నివేదిక (అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ -ఎఆర్ఆర్)లోనే ఈ విషయాన్ని ప్రస్తావించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కమ్‌లు గత వారం ఎఆర్ఆర్‌లను సమర్పించిన విషయం తెలిసిందే. వీటిలో వినియోగదారుల నుండి వసూలు చేయాల్సిన ఛార్జీల వివరాలను పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా సమర్పించిన ఎఆర్ఆర్‌లో ఆ వివరాలతో పాటు, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా డిస్కమ్‌లు చేశాయి. 'హయ్యర్ లోడ్ వినియోగదారులతో పాటు, ఎల్‌టి టారిఫ్‌లోని అందరు వినియోగదారులకు' స్మార్ట్ మీటర్లు బిగించనున్నట్లు ఈ ప్రతిపాదనల్లో డిస్కమ్‌లు తెలిపాయి. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని ఎపిఇఆర్‌సిని కోరాయి. దీంతో పాటు స్మార్ట్ మీటర్లు బిగించిన వెంటనే టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను అమలు చేయడానికి కూడా ఏర్పాట్లు చేసినట్లు డిస్కమ్‌లు తెలిపాయి. వ్యవసాయ పంపు సెట్లకు మినహా మిగిలిన అందరు వినియోగదారులకు టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను సమర్థవంతంగా వినియోగించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు తెలపడం గమనార్హం.

కేంద్రం ఆదేశాల మేరకే....

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ సంస్థలు చెబుతున్నాయి. ఇఆర్‌సికి సమర్పించిన ఎఆర్ఆర్‌లోనూ ఈ విషయాన్ని పేర్కొన్నాయి. 2024 జులై ఒకటిన కేంద్ర విద్యుత్‌శాఖ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఎల్‌టి వినియోగదారులకు కూడా స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎఆర్ఆర్‌లో పేర్కొన్నాయి. గతేడాది జూన్‌లో విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం టైమ్ ఆప్ డే టారిఫ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపాయి.

టిడిపి... వైసిపిలది ఒకే దారి!

ప్రజలకు భారమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేయడంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఒకేదారిన నడుస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం 10.01.2024న, 7.05.2024న స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లు డిస్కమ్‌లు తాజాగా ఇఆర్‌సికి అందజేసిన నివేదికలో పేర్కొన్నాయి. అప్పట్లో ఈ ప్రతిపాదనను టిడిపి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. తాజాగా టిడిపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను మరోమారు సమర్పించడంతో పాటు, వినియోగదారులందరికీ వర్తింపజేయడానికి, డిమాండ్‌ను బట్టి టారిఫ్‌ను మార్చడానికి ఇఆర్‌సి అనుమతి కోరింది.

ఉక్రెయిన్ సంఘర్షణకు బైడెనే కారణం

- హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్



2022లో అమెరికా జోక్యం ఉక్రెయిన్ వివాదానికి దారితీసిందని హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్ అన్నారు. వివాదానికి సంబంధించిన విధానంలో వాషింగ్టన్‌కు "కామన్‌సెన్స్ గానీ, సంయమనంగానీ లేవని" మాస్కో ఆరోపించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ కొసుత్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓర్బన్ ఈ వివాదంలో అమెరికా నిర్ణయాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. "ఈ యుద్ధంలో ప్రధాన ఆటగాళ్లలో అమెరికా ఒకటి. అమెరికా లేకుండా అసలు ఈ యుద్ధం జరిగేదే కాదు. అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్ ప్రతిఘటించేది కాదు" అని మాగ్యార్ నెమ్ జెట్ వార్తా పత్రికను ఉటంకిస్తూ ప్రధాని అన్నారు.

అధికారిక లెక్కల ప్రకారం, సెప్టెంబర్ 30 నాటికి వాషింగ్టన్ ఉక్రెయిన్ కోసం దాదాపు 183 బిలియన్ల సహాయాన్ని కేటాయించింది. ప్రస్తుత అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ సంఘర్షణ స్థాయిని పెంచాలనుకుంటున్నారని, అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ "శాంతి అనుకూలుడు" అని ఓర్బన్ అన్నారు. ఈ వారం ప్రారంభంలో, అమెరికా విదేశాంగ శాఖ కీవ్ కోసం 725 మిలియన్ల సహాయాన్ని ప్రకటించింది. ఇందులో ఎయిర్-డిఫెన్స్ సామర్థ్యాలు, రాకెట్ సిస్టమ్‌లు, ఫిరంగి దళాల కోసం ఆయుధాలు, ట్యాంక్ వ్యతిరేక ఆయుధాలు ఉన్నాయి. అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఇటీవల కీవ్‌ను సైన్యంలో చేరేందుకు కనీస నిర్బంధ వయస్సును 25 ఏండ్ల నుంచి తగ్గించాలని పిలుపునిచ్చారు. దీనిని "భయంకరమైనది, ఎందుకంటే ఇంకా ఎక్కువ మంది ఉక్రేనియన్లు చనిపోతారు" అని ఓర్బన్ అభివర్ణించారు.అమెరికన్ విధానాలు మారడానికి ఇది సమయం ఎందుకంటే అవి "స్థిరమైనవి" అని ఓర్బన్ వాదించారు. హంగేరీ "ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే డోనాల్డ్ ట్రంప్ లక్ష్యం త్వరగా వాస్తవ రూపం దాల్చేలా గట్టిగా ఒత్తిడి చేస్తోంది" అని గురువారంనాడు హంగేరీ విదేశాంగ మంత్రి పీటర్ స్జిజార్టో అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిని సాధించడంలో విఫలమైతే సమస్య నిత్యం తీవ్రతరమయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించారు.

బైడెన్ నుంచి ఆరు వారాల్లో బాధ్యతలను అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్, జనవరి 20న తన పదవీ బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోపు వివాదాన్ని ముగిం చాలని ఎన్నికల ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చారు. వివాద సంభావ్య పరిష్కారానికి సంబంధించి ట్రంప్ లేదా అతని బందం నుంచి ఇంకా వివరణాత్మక ప్రణాళికను అందుకోలేదని మాస్కో పేర్కొంది. బుధవారం సీఎన్ఎన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ తన జాతీయ భద్రతకు రాజీపడే ఎలాంటి రాయితీలకు రష్యా అంగీకరించదని పేర్కొన్నారు.

ఆర్థిక కేంద్రంగా క్షీణిస్తోన్న లండన్

- బ్లూమ్‌బెర్గ్



లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎల్ఎస్ఈ)లో నమోదైన కంపెనీల సంఖ్య గత పదేండ్లలో తగ్గుముఖం పట్టడం వేగవంతమైందని తాను సంకలనం చేసిన డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. 2024లో దాదాపు 45 సంస్థలు లండన్ స్టాక్ మార్కెట్ నుంచి తొలగించబడినట్టు తెలుస్తోంది. ఇది గత సంవత్సరం మొత్తం కంటే 10 శాతం ఎక్కువ. 2010 నుండి ఎక్స్ఛేంజ్ నుంచి నిష్క్రమించిన కంపెనీలు ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. అదే సమయంలో, బ్రిటిష్ కార్పొరేషన్లను లక్ష్యంగా చేసుకున్న ఒప్పందాల పరిమాణం ఈ సంవత్సరం 81 శాతం పెరిగింది. వీటి విలువ 160 బిలియన్లకు పైగా ఉంది.వార్తా ఏజెన్సీ ద్వారా ట్రాక్ చేయబడిన డేటా కూడా ప్రస్తుత సంవత్సరం లో లండన్‌లో కేవలం 11 కంపెనీలు మాత్రమే ఐపీఓలను పూర్తి చేశాయని చూపిస్తుంది. ఇవి సమీకరించిన మొత్తం 1 బిలియన్. ఇది 2023లో అదే కాలంలో సేకరించిన మొత్తంతో పోలిస్తే 11 శాతం తగ్గింది. "బ్రిటన్ ఈ పరిస్థితిని సరిదిద్దక పోతే, అది తన స్థానాన్ని, ప్రాసంగికతను కోల్పోతుంది" అని పెట్టుబడి సంస్థ గేట్‌మోర్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్‌లో మేనేజింగ్ భాగస్వామి లియాడ్ మీదర్ బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. "చాలా సరళంగా, కంపెనీలు సరైన మూలధన ధరను పొందలేవు. వారు కోరుకున్న విలువను పొందలేరు". విలీనాలు, కొనుగోళ్ల విషయానికి వస్తే ఓవర్సీస్ ప్రయివేట్ ఈక్విటీ సంస్థలు ప్రత్యేకంగా చురుకుగా ఉన్నాయని వార్తా సంస్థ పేర్కొంది. నవంబర్‌లో, ఫ్లోరిడాకు చెందిన స్టార్‌వుడ్ క్యాపిటల్ గ్రూప్ గత నెలలో లండన్-లిస్టెడ్ బ్యాలెన్స్‌డ్ కమర్షియల్ ప్రాపర్టీ ట్రస్ట్‌ను 852 మిలియన్లకు స్వాధీనం చేసుకుంది. స్వీడన్‌కు చెందిన ఇక్యూటి ఇటీవల వీడియో గేమ్ సేవల కంపెనీ కీవర్డ్స్ స్టూడియోస్ 2.7 బిలియన్ల కొనుగోలును ముగిసివేసింది. అయితే చికాగోకు చెందిన థామా బ్రావో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ డార్క్ ట్రేస్‌ను 5.3 బిలియన్లకు కొనుగోలు చేసింది.

సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త ఒప్పందాలు రానున్నాయని మీడియా సంస్థ పేర్కొంది. బ్రిటన్-ఆధారిత భీమా దిగ్గజం అవివా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అమండా బ్లాంక్, 4.2 బిలియన్ల టేకోవర్ బిడ్ చేసిన తర్వాత ప్రత్యర్థి డైరెక్ట్ లైన్ ఇన్సూరెన్స్ గ్రూప్ బోర్డుని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ మేజర్ జనరల్ అట్లాంటిక్ ఆన్‌లైన్ ట్రైనింగ్ బిజినెస్ లెర్నింగ్ టెక్నాలజీస్ గ్రూప్‌ను 1 బిలియన్‌కు కొనుగోలు చేయబోతున్నట్లు ప్రకటించింది.

బ్రిటన్ స్టాక్ మార్కెట్ బేరం వేటగాళ్ళతో ప్రసిద్ధి చెందింది. బ్రిటిష్ ఈక్విటీలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా తోటివారితో పోలిస్తే 40 శాతం కంటే ఎక్కువ తగ్గింపుతో వర్తకం చేస్తున్నాయని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. "లండన్ తన స్థానాన్ని యూరప్ ఆర్థిక కేంద్రంగా ఉంచుకోవాలనుకుంటే పెద్ద సంస్కరణలు అవసరం" అని బ్రిటిష్ సలహా సంస్థ పన్ముర్ లిబెరమ్‌లో వ్యూహకర్త జోచిమ్ క్లెమెంట్ అన్నారు. "బ్రిటిష్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్, రెగ్యులేటర్లు పరిస్థితి తీవ్రతను గ్రహించి చర్యలు తీసుకోవాల్సిన సమయం ఇది. దురదృష్టవశాత్తు సులభమైన పరిష్కారాలు లేవు" అని ఆయన అన్నారు.